


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 115

SUNDAY Special | ఆదివారం 16-7-2023



అశ్విన్ అదరగొట్టగా..

వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్.. ఇన్నింగ్స్, 141 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. అశ్విన్(7/71) స్పిన్ వలలో విండీస్ బ్యాటర్లు విలవిలలాడారు.

- వివరాలు 12లో



వండర్ వొండ్రుసోవా

వింబుల్డన్ మహిళల సింగిల్స్‌లో కొత్త విజేతగా చెక్ రిపబ్లిక్‌కు చెందిన మర్కెటా వొండ్రుసోవా అవతరించింది. ఫైనల్లో అన్స్ జబుర్‌పై విజయం సాధించింది.

- వివరాలు 12లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సొంత కరెన్సీలోనే చెల్లింపులు

వాణిజ్య చెల్లింపులను ఇకపై సొంత కరెన్సీలోనే చేపట్టాలని భారత్, యూఏఈ దేశాలు నిర్ణయించుకున్నాయి.

వివరాలు 6లో ▸



సుప్రీంకోర్టుకు రాహుల్

మోదీ ఇంటి పేరు వివాదానికి సంబంధించిన క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టు తలుపు తట్టారు.

వివరాలు 6లో ▸



కోలుకుంటున్న ఢిల్లీ

వర్షాలు లేకున్నా ఎగువప్రాంతాల నుంచి యమునా నది మోసుకొచ్చిన వరద నీటితో అల్లాడిపోయిన ఢిల్లీ కోలుకుంటోంది.

వివరాలు 6లో ▸



18న ఎన్డీయే భేటీ

ఈనెల 18న జరిగే ఎన్డీయే భేటీలో పాల్గొనాలని తమ మిత్రపక్ష పార్టీలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా లేఖలు రాశారు.

వివరాలు 6లో ▸

ఫ్యాక్ట్‌చెక్

రామోజీ.. జలయజ్ఞం భగ్నం పాపం మీ బాబుదే..

- 2024 ఖరీఫ్ నాటికి చింతలపూడి ప్రధాన కాలువ పూర్తిచేసే దిశగా అడుగులు
- రౌతులగూడెం వద్ద వయాడక్టుతో పాటు జల్లేరు రిజర్వాయర్‌ను పట్టించుకోని టీడీపీ సర్కారు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక డిజైన్లు ఖరారుచేసి వయాడక్టు పనులకు శ్రీకారం
- జల్లేరు రిజర్వాయర్ సామర్థ్యం 8–14 టీఎంసీలకు పెంచే పనులకూ గ్రీన్‌సిగ్నల్
- ఇప్పటికే 68.32% పనులు పూర్తి
- ఏడాదికి సగటున టీడీపీ సర్కార్ రూ.458 కోట్లు.. వైఎస్సార్‌సీపీ సర్కార్ రూ.750 కోట్ల వ్యయం
- భూసేకరణపై రైతులు హైకోర్టును ఆశ్రయించడం, అటవీ అనుమతులవల్లే పనుల్లో జాప్యం
- వాస్తవాలను దాచేసి.. అబద్ధాలను అచ్చేసి సర్కారుపై 'ఈనాడు' యథేచ్ఛగా విషం

- వివరాలు 2లో



ఐదు వరాలు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని పేదల రాత మారుస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం

ప్రధానంగా దళిత రైతుల జీవితాల్లో కొండంత వెలుగు

- అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు
- భూ పంపిణీలో వారికే పెద్దపీట
- లంక భూములకు డి పట్టాలు
- భూమి కొనుగోలు పథకం కింద రుణం మాఫీ
- ప్రతి దళితవాడకు శ్మశాన వాటిక
- 15 లక్షల అసైన్డ్ రైతుల్లో అత్యధికులు వీరే.. కమిటీ వేసి చేతులు దులుపుకున్న గత ప్రభుత్వం
- ఆచరించి చూపిన వైఎస్సార్‌సీపీ సర్కారు.. భూ పంపిణీతో భూ యజమానులైన దళితులు
- లంక భూములకు డి పట్టాలతో 15 వేల మందికి పైగా దళితులకు లబ్ధి
- అప్పు తీర్చాలన్న బెంగ లేదిక.. గౌరవంగా తుది మజిలీ


కలలో సైతం ఊహించని భూ సంస్కరణలివి. భారతదేశ సామాజిక చరిత్రలో ఇది మేలి మలుపు. బహుశా ఇప్పటిదాకా ఈ రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మేలు చేసిన దాఖలాలు ఎక్కడా ఉండకపోవచ్చు. ప్రధానంగా దళిత వర్గాల స్థితిగతుల్లో వేగవంతంగా మార్పు కనిపించడం ఖాయం. బహిరంగ సభల్లో సీఎం జగన్ 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ' అని చెప్పే మాటలు ఆయన హృదయాంతరాల్లోంచి వచ్చేవేనని రుజువైంది.

సాక్షి, అమరావతి: రాష్ట్ర చరిత్రలో ఇదివరకెన్నడూ లేని విధంగా భూములకు సంబంధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాహసోపేతంగా తీసుకున్న ఐదు నిర్ణయాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని పేదల తల రాతలు మార్చనున్నాయి. ప్రధానంగా దళితుల పాలిట ఐదు వరాలుగా భావించవచ్చు. నిరుపేద దళితులకు సమాజంలో గౌరవనీయమైన స్థానాన్ని కల్పించడమే లక్ష్యంగా ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ఐదు కీలక ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేశారు. అసైన్డ్ భూముల రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలనే చరిత్రాత్మక నిర్ణయంతో 15.21 లక్షల మంది రైతులు లబ్ధి పొందితే అందులో అత్యధికులు దళిత వర్గానికి చెందిన వారే. రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత భూమి లేని నిరుపేదలకు భూముల పంపిణీకి శ్రీకారం చుట్టడం ద్వారా ఎక్కువ లబ్ధి పొందబోతున్నదీ దళిత సోదరులే. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లంక భూములకు డి పట్టాలు ఇవ్వడం ద్వారా దళితులు, ఇతర వర్గాల వారి కష్టాలకు ప్రభుత్వం చరమగీతం పాడింది. భూమి కొనుగోలు పథకం కింద దళితులకు ఇచ్చిన భూములపై పూర్తి హక్కులు కల్పించి వారికి మేలు చేకూర్చుతోంది. శ్మశాన వాటికలు లేని దళిత వాడ ఉండకూడదనే లక్ష్యంతో ఎవరూ అడగకుండానే 1,700 గ్రామాల్లో వాటి ఏర్పాటుకు 1,050 ఎకరాలు కేటాయించింది. వీటన్నింటి వల్ల 16 లక్షల మంది దళితులు, ఇతర పేద వర్గాల

మిగతా 2వ పేజీలో ▶

ప్రభుత్వ ఉపాధ్యాయులకు

డిజిటల్ శిక్షణ



ఐఎఫ్‌పీల వినియోగం, బోధనపై 1.34 లక్షల మందికి తర్ఫీదు

- 26 జిల్లాల నుంచి 11,455 పాఠశాలల ఎంపిక
- 144 ఇంజనీరింగ్ కాలేజీల్లో డిజిటల్ పాఠాలు
- సమర్థవంతంగా బోధన అందించవచ్చంటున్న ఉపాధ్యాయులు.. ఇప్పటికే హైస్కూళ్లల్లో 30,213 ఐఎఫ్‌పీల ఏర్పాటు
- ఇన్‌స్టలేషన్ చార్జీలు కూడా చెల్లించిన ప్రభుత్వం

- వివరాలు 14లో

బోరుబావి నుంచి గ్యాస్.. ఎగసిపడిన అగ్నికీలలు

20 అడుగుల ఎత్తున మంటలు

మధ్యాహ్నానికి ఆగిపోయిన గ్యాస్.. మంటలు

బోరుబావిని పూడ్చివేసిన అగ్నిమాపక సిబ్బంది

రాజోలు మండలం శివకోటిలో ఘటన



రాజోలు: ఆక్వా చెరువుకు నీటి కోసం ఏర్పాటు చేసుకున్న 280 అడుగుల లోతు బోరుబావి నుంచి గ్యాస్ భూ ఉపరితలం పైకి వచ్చి అగ్నికీలలు ఎగసిపడ్డాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా శివకోటిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. శివకోటిలోని మట్టపర్రు రోడ్డులో ఆక్వా చెరువులకు నీటి కోసం రైతులు

మిగతా 10వ పేజీలో ▶

ఐపీఎల్‌లో 'ఏపీ'!

- త్వరలోనే కల సాకారమవుతుంది
- సీఎం సూచనలతో ఏసీఏ రోడ్‌మ్యాప్.. బిడ్డింగ్ దక్కించుకొనేలా పారిశ్రామిక వేత్తలతో కలిసి ప్రణాళిక
- ఫ్రాంచైజీకి కావాల్సిన అన్ని వనరులు రాష్ట్రంలో ఉన్నాయి
- బిడ్డింగ్ వేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని సీఎం చెప్పారు
- వారికి కావాల్సిన మెకానిజం, గ్రౌండ్స్, శిక్షణను అకాడమీ ఏసీఏ సమకూరుస్తుంది
- బీసీసీఐ మరిన్ని జట్లకు అనుమతిస్తే మనకూ రావడం ఖాయం
- ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి

- వివరాలు 13లో

ఈ–క్రాప్ నమోదుకు ప్రత్యేక యాప్

డిజైన్ చేసిన నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్

- ఇందులో తొలిసారిగా జియో ఫెన్సింగ్ ఫీచర్
- వెబ్‌ల్యాండ్, సీసీఆర్సీ డేటా ఆధారంగా రైతుల వివరాలు పక్కాగా నమోదు..
- క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత ఈకేవైసీ నమోదు
- ప్రతి రైతుకు ఫిజికల్, డిజిటల్ రశీదులు
- సెప్టెంబరు 20కల్లా పూర్తిచేయాలని లక్ష్యం



సాక్షి, అమరావతి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ఈ–పంట నమోదులో మరిన్ని సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ సీజన్‌లో 89.37 లక్షల ఎకరాలు సాగు లక్ష్యం కాగా.. తొలకరి కాస్త ఆలస్యం కావడంతో ఇప్పటివరకు 9.07 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి. సాంకేతిక సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా ఈ–పంట నమోదుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఈ–క్రాప్ నమోదుకు శ్రీకారం చుట్టగా, మిగిలిన జిల్లాల్లో వచ్చే వారం ప్రారంభించనున్నారు. సున్నా వడ్డీ పంట రుణాలతో పాటు పంట నష్టపరిహారం, పంటల బీమా, పంట కొనుగోలుకు ఈ–పంట నమోదే ప్రామాణికం కావడంతో చిన్నపాటి లోపాలకూ ఆస్కారంలేని రీతిలో ఈ–పంట నమోదు చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. నూరు శాతం ఈ–క్రాప్ నమోదు చేస్తున్నప్పటికీ ఈకేవైసీ నమోదులో సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెబ్‌ల్యాండ్ డేటా ఆధారంగా

మిగతా 10వ పేజీలో ▶

కీలక దిశగా చంద్రయాన్-3

విజయవంతంగా రోదసి చేరిన చంద్రయాన్-3 ప్రయోగం.. 41 రోజుల ముఖ్యమైన ప్రయాణంలో కీలక దశ దిశగా సాగుతోంది. దానికి జత చేసిన థ్రస్టర్లను మండించే ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తలు మొదలుపెట్టారు. తద్వారా ఉపగ్రహాన్ని భూమి నుంచి కక్ష్య దూరం పెంచే ప్రక్రియ మొదలైంది.



- వివరాలు 6లో




ఆస్ట్రేలియాకు మేడిన్ ఏపీ ఈ–స్కూటర్లు

2లో

- కాన్‌బెర్రాకు ఎగుమతి చేయనున్న అవెరా సంస్థ
- ఆ రాష్ట్ర సీఎం ఆండ్రూతో సమావేశమైన అవెరా సీఈవో రమణ
- పైలట్ ప్రాజెక్టు కింద తొలుత 100 ఈ–స్కూటర్ల ఎగుమతి

ఇదండీ సంగతి



బాత్రూమ్‌లో బీకేర్‌ఫుల్

ఇళ్లల్లో రెండో అత్యంత ప్రమాదకర ప్రదేశం

యూఎస్‌లో నిత్యం దాదాపు 370 మంది దుర్మరణం



- మన దేశంలోనూ జారిపడిపోతున్న 35–45 శాతం మంది
- ఐదేళ్ల క్రితం ప్రముఖ నటి శ్రీదేవి.. తాజాగా శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత మృతి
- అనేక మంది ప్రముఖులు బాత్రూమ్ ప్రమాదాల్లోనే మరణం.. ప్రమాదాల బారిన పడుతున్న వారిలో 60 ఏళ్లు దాటిన వారే ఎక్కువ
- బాత్రూమ్‌లో జారిపడి గాయాల పాలవడం, గుండెపోటు, పక్షవాతానికి గురయ్యే అవకాశం
- అపరిశుభ్రత, కండరాల పటుత్వం తగ్గడం ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం

- వివరాలు 10లో

'పోలవరం' జాప్యం బాబువల్లే

ఆ తప్పులను నిరూపిస్తా.. ప్రచురించే ధైర్యం మీకుందా?

ఈనాడు రామోజీరావు సహా ఎల్లో మీడియాకు జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సవాల్



- రూ.3వేల కోట్ల విలువైన పనులను మీ కుమారుడి వియ్యంకుడికి నామినేషన్‌పై కట్టబెట్టిన మాట వాస్తవం కాదా రామోజీ?
- పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి, జాతికి అంకితం చేసేది సీఎం జగనే
- రాయలసీమ ఎత్తిపోతల పనుల్లో నిబంధనల మేరకు ఆర్‌ఈసీ ద్వారా బిల్లుల చెల్లింపు
- పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య
- అందుకే తణుకు సభలో పిచ్చిగా ఊగిపోయాడు
- ఇక నుంచి ఏకపత్నీవ్రతుడు పవన్ అని పిలుస్తాం

- వివరాలు 14లో

క్లుప్తంగా...

ఆర్బీకే సేవలపై సీఏసీపీ అధ్యయనం

విజయవాడ చేరిన సీఏసీపీ చైర్మన్ విజయ్‌పాల్ శర్మ బృందం



సాక్షి, అమరావతి: దేశానికే ఆదర్శంగా నిలిచిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలపై వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ (సీఏసీపీ)బృందం అధ్యయనం చేయనుంది. కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ విజయ్‌పాల్ శర్మ నేతృత్వంలోని బృందం రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం ఢిల్లీ నుంచి విజయవాడకు చేరుకుంది. ఈ బృందం సభ్యులు ఆదివారం ఉదయం గన్నవరంలోని సమీకృత రైతు సేవా కేంద్రం (ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్)ను సందర్శిస్తారు. అనంతరం కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట ఆర్బీకేను సందర్శిస్తారు. ఆ తర్వాత కంకిపాడులోని వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను సందర్శించారు. అనంతరం రాష్ట్ర అధికారులతో సమావేశమవుతారు.

వైఎస్సార్ షాదీ తోఫాలో మార్పులు

దూదేకులు, నూర్‌బాషా, పింజరి, లద్దాఫ్ కులస్తులకూ ఇకపై రూ.లక్ష చొప్పున సాయం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని నూర్‌బాషా, దూదేకుల, పింజరి, లద్దాఫ్ కులస్తులకు కూడా ఇకపై వైఎస్సార్ షాదీ తోఫా కింద ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఇచ్చేందుకు సర్క్యులర్ జారీ చేసింది. రాష్ట్రంలోని ముస్లింలకు వైఎస్ జగన్ ప్రభుత్వం వైఎస్సార్ షాదీ తోఫా పథకం ద్వారా రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తోంది. ఇస్లాం మతాన్ని ఆచరించే నూర్‌బాషా, దూదేకుల, పింజరి, లద్దాఫ్ కులస్తులను బీసీ–బీగా పరిగణిస్తుండటంతో వారికి రూ.50వేలు మాత్రమే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమకు కూడా వైఎస్సార్ షాదీ తోఫా కింద రూ.లక్ష చొప్పున మంజూరు చేయాలని దూదేకుల ప్రతినిధులు ఇటీవల సీఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో కూడా వీరిని ముస్లింలుగానే పరిగణించి లబ్ధిని చేకూర్చేలా చూడాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నిర్ణయంపై ఆ వర్గాలు సీఎంకు కృతజ్ఞతలు తెలిపాయి.

గోదావరికి పెరుగుతున్న వరద



ధవళేశ్వరం/పోలవరంరూరల్/దేవీపట్నం (అల్లూరి సీతారామరాజు జిల్లా): పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ఈ సీజన్‌లో తొలిసారి తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద శనివారం గోదావరి పరవళ్లు తొక్కుతోంది. బ్యారేజీ వద్ద నీటి మట్టం 10.50 అడుగులకు చేరింది. బ్యారేజీ గేట్లను ఎత్తి 1,31,097 క్యూసెక్కులు సముద్రంలోకి వదిలారు. ఇక పోలవరంలో నీటిమట్టం 27.84 మీటర్లు ఉంది. శనివారం 48 స్పిల్ వే గేట్లు ఎత్తి 1.51లక్షల క్యూసెక్కులు దిగువకు వదిలారు. ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేశారు. కాగా, దేవీపట్నం మండలం పోశమ్మగండి వద్ద ఉన్న ఆలయంలోకి వరద నీరు చేరింది.

'ఉపాధి' నిధులతో రోడ్లు

సాక్షి, అమరావతి: దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికీ రోడ్డు వసతికి నోచుకోని పలు గిరిజన గ్రామాలకు ఉపాధి హామీ పథకం నిధులతో కొత్తగా రోడ్డు నిర్మాణాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 42 గిరిజన ప్రాంత మండలాలకు మండలానికి రూ. 1.20 కోట్లతో కొత్త రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని ఇతర మండలాలకు కూడా మండలానికి రూ.60 లక్షల చొప్పున ఉపాధి నిధులతో కొత్త రోడ్లతో పాటు మురుగు కాల్వల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 42 గిరిజన ప్రాంత మండలాలతో పాటు మరో 619 మైదాన మండలాలకు కలిపి మొత్తం రూ. 421.80 కోట్ల నిధులను పనుల నిమిత్తం కేటాయించారు.

ఆస్ట్రేలియాకు మేడిన్ ఏపీ ఈ–స్కూటర్లు



కాన్‌బెర్రా సీఎం ఆండ్రూతో అవెరా సీఈవో రమణ తదితరులు

సాక్షి, అమరావతి: ఆస్ట్రేలియా రోడ్లపై మేడిన్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు దూసుకుపోనున్నాయి. ఎన్టీఆర్ జిల్లా నున్న సమీపంలోని విద్యుత్ వాహనాల తయారీ సంస్థ 'అవేరా' తమ వ్యాపార విస్తరణలో భాగంగా ఆస్ట్రేలియాలో అడుగుపెడుతోంది. కాన్‌బెర్రా రాష్ట్రానికి పైలట్ ప్రాజెక్టు కింద 100 ఎలక్ట్రిక్ స్కూటర్లను అవేరా సంస్థ ఎగుమతి చేయబోతోంది. ఈ విషయాన్ని అవేరా వ్యవస్థాపక సీఈవో డాక్టర్ వెంకటరమణ 'సాక్షి' కి తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై చర్చలు జరిగాయని చెప్పారు. కాన్‌బెర్రా సీఎం ఆండ్రూ భారత్ పర్యటనలో భాగంగా వచ్చే ఏడాది ఏపీకి వస్తారని, అప్పుడీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు.

రామోజీ.. జలయజ్ఞం భగ్నం

పాపం మీ బాబుదే..

సాక్షి, అమరావతి : చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను 2024, ఖరీఫ్ నాటికి పూర్తిచేసి, ఆయకట్టు రైతులకు ప్రయోజనం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తుంటే రామోజీరావుకు కడుపుమండిపోతోంది. ఆ ఎత్తిపోతల పూర్తయి ఏలూరు, తూర్పు గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో 4.82 లక్షల ఎకరాలు సస్యశ్యామలమైతే సీఎం వైఎస్ జగన్ రాజకీయంగా మరింత బలం పుంజుకోవడం ఖాయమని.. చంద్రబాబుకు రాజకీయంగా నూకలు చెల్లడం తథ్యమనే ఆందోళనతో రామోజీరావుకు నిద్ర కరువవుతోంది. అందుకే ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు. వాస్తవాలను దాచేసి.. అబద్ధాలను పోగేసి 'ఇదో భగ్న జలయజ్ఞం' శీర్షికన శనివారం 'ఈనాడు'లో కథనాన్ని అచ్చేశారు. ఆ అసత్యాల వెనుకనున్న సత్యాలేమిటంటే..

ఈనాడు: చింతలపూడి ఎత్తిపోతల పనులు 2019 వరకూ వేగంగా సాగితే.. ఏడాది కాలంగా పనులు నిలిచిపోయాయి?

వాస్తవం: గోదావరి నుంచి 90 రోజుల్లో 15.50 టీఎంసీలను ఎత్తిపోసి.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతంలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లందించడమే లక్ష్యంగా 2009, ఫిబ్రవరి 27న దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చింతలపూడి ఎత్తిపోతలను చేపట్టారు. ఈ పథకం సామర్థ్యాన్ని మరో 38 టీఎంసీలకు పెంచి.. సాగర్ ఎడమ కాలువ కింద 2.10 లక్షలు, ఎర్రకాలువ కింద 27 వేలు, కొవ్వాడ కాలువ కింద 17 వేలు, తమ్మిలేరు కింద 28 వేలు వెరసి 2.82 లక్షల ఎకరాలను స్థిరీకరించే పనులను 2016, సెప్టెంబరు 3న చేపట్టారు. టీడీపీ సర్కార్ హయాంలో ఈ ఎత్తిపోతలకు రూ.2,289.91 కోట్లు వ్యయంచేశారు. అంటే.. ఏడాదికి సగటున రూ.458 కోట్లు వ్యయం చేశారు. ఈ ఎత్తిపోతల్లో అంతర్భాగమైన, కీలకమైన జల్లేరు రిజర్వాయర్, పంప్‌హౌస్‌లకు విద్యుత్‌ను సరఫరా చేసే 400 కేవీ సబ్‌స్టేషన్ వంటి కీలక నిర్మాణాలను టీడీపీ సర్కార్ పట్టించుకోలేదు. వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక చింతలపూడి ఎత్తిపోతలను ప్రాధాన్యతగా చేపట్టారు. కరోనావల్ల రెండేళ్లు పనులు చేపట్టలేని పరిస్థితి. మిగతా రెండేళ్లలో ప్రాజెక్టుకు రూ.1,490.32 కోట్లను వెచ్చించింది. అంటే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతలకు ఏడాదికి సగటున రూ.750 కోట్ల మేర వ్యయం చేసినట్లు స్పష్టమవుతోంది. పంప్‌హౌస్‌లకు విద్యుత్ సరఫరాకు గుడ్డిగూడెం వద్ద 400 కేవీ సబ్‌స్టేషన్‌ను పూర్తిచేశారు. ప్రధాన కాలువ, పంప్‌హౌస్‌లు సహా ప్రాజెక్టు పనులను 68.32 శాతం పూర్తిచేసింది. జల్లేరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని 8–14 టీఎంసీలకు పెంచే పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భూసేకరణపై కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించడంవల్ల ప్రధాన కాలువ పనుల్లో జాప్యం చోటుచేసుకుంటోంది. ప్రధాన కాలువను 2024, ఖరీఫ్ నాటికి పూర్తిచేసి.. రైతులకు పాక్షిక ప్రయోజనాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అటవీ అనుమతుల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న సర్కార్.. అవి వచ్చిన వెంటనే జల్లేరు రిజర్వాయర్‌ను పూర్తిచేసి, రైతులకు సంపూర్ణ ప్రయోజనాలు అందించేందుకు ప్రణాళిక రచించింది.

వాస్తవాలను దాచేసి.. అబద్ధాలను అచ్చేసి సర్కారుపై 'ఈనాడు' యథేచ్ఛగా విషం



ఈనాడు: చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రౌతులగూడెం వద్ద 1,750 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పుతో రూ.120 కోట్ల వ్యయంతో చేపట్టిన వయాడక్టు ఆగిపోయింది..

వాస్తవం: టీడీపీ సర్కార్ హయాంలో ఈ వయాడక్టు నిర్మాణాన్ని పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న ఆ వయాడక్టు డిజైన్‌ను ఆమోదించి.. పనులు ప్రారంభించి పూర్తిచేసే దిశగా అడుగులు వేస్తోంది.

ఈనాడు: కాంట్రాక్టర్లకు రూ.143 కోట్లు, రైతులకు రూ.50 కోట్ల మేర బకాయిలు ఉండటంతో పనులు ఆగిపోయాయి..

వాస్తవం: ప్రాజెక్టు పనుల్లో జాప్యంవల్ల అంచనా వ్యయం రూ.4,909 కోట్ల నుంచి రూ.9,268 కోట్లకు పెరిగింది. ఈ సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనలు ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నాయి. వాటిని ఆర్థిక శాఖ ఆమోదించాక.. నాబార్డు నుంచి మరో రూ.1,500 కోట్ల రుణం ఇస్తుంది. వాటికి ప్రభుత్వ ఖజానా నుంచి నిధులను జతచేసి గడువులోగా ప్రాజెక్టును పూర్తిచేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఇసుక తవ్వకాలపై నిషేధం లేదు

- చిత్తూరు జిల్లాలో 18 రీచ్‌ల్లో మాత్రమే ఇసుక తవ్వకాలు నిలిపివేశాం
- పర్యావరణ అనుమతులు వచ్చాక ఆ రీచ్‌లలో తవ్వకాలు
- ఈ రీచ్‌లకు ఎన్జీటీ విధించిన జరిమానాపై సుప్రీం కోర్టు స్టే ఇచ్చింది
- బి–1, బి–2 కేటగిరీ అనుమతులపై పునఃసమీక్షకు కోర్టు ఆదేశించింది
- అన్ని అనుమతులు ఉన్న రీచ్‌లలోనే ఇసుక తవ్వకాలు
- వాస్తవాలను విస్మరించిన ఈనాడు పత్రిక
- వక్రీకరణలతో కథనాలు ప్రచురించింది • మైనింగ్ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై ఎటువంటి నిషేధం లేదని గనుల శాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలోని అరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి–2 (సెమీ మెకనైజ్డ్) కేటగిరీలో 18 ఓపెన్ ఇసుక రీచ్‌లకు ఇచ్చిన అనుమతులను మాత్రమే కోర్టు ఉత్తర్వుల మేరకు రద్దు చేశామని తెలిపారు. మళ్ళీ అన్ని పర్యావరణ అనుమతులను ఆ సంస్థ తీసుకోవాల్సి ఉంటుందని, ఆ తర్వాత ఆ 18 రీచ్‌ల్లో తవ్వకాలు జరపవచ్చని తెలిపారు. పర్యావరణానికి విఘాతం కలిగించారంటూ ఈ రీచ్‌లపై ఎన్జీటీ విధించిన జరిమానాపైనా సుప్రీం కోర్టు స్టే ఇచ్చిందని వెల్లడించారు. రాష్ట్రంలో బి1, బి2 కేటగిరీల్లో ఇప్పటికే జారీ చేసిన పర్యావరణ అనుమతులను కూడా పర్యావరణ శాఖ పునఃసమీక్షించాలని కోర్టు సూచించిందని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ఇసుక విధానాన్ని అమలు చేస్తోందని, పర్యావరణానికి విఘాతం కలగకుండా అన్ని అనుమతులు ఉన్న రీచ్‌ల్లో మాత్రమే తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో ఇసుక కొరత ఏర్పడకుండా, భవన నిర్మాణ రంగానికి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుచూపుతో తీసుకున్న నిర్ణయం మేరకు అన్ని చోట్లా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఈ వాస్తవాలను విస్మరించి, ప్రభుత్వంపై తప్పుడు వార్తలను ప్రచురించడమే పనిగా పెట్టుకున్న ఈనాడు దినపత్రిక ఇష్టారాజ్యంగా వక్రీకరణలతో అర్థంలేని రాతలు రాయడం దారుణమన్నారు. అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలోనే దందా అంటూ ఇసుక ఆపరేషన్స్‌పై మళ్ళీ, మళ్ళీ తప్పుడు ఆరోపణలతో వార్తా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు. పర్యావరణ శాఖ నుంచి అన్ని అనుమతులు లభించిన రీచ్‌లలో మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నామని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే వెంటనే చర్యలు కూడా తీసుకుంటున్నామని వెంకటరెడ్డి వివరించారు.



ఐదు వరాలు

▶ మొదటి పేజీ తరువాయి

బతుకు చిత్రాలు మారనున్నాయి.

ఇన్నాళ్లూ కాగితాలపైనే విలువ

అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించడంతో అనేక సంవత్సరాలుగా భూమి ఉన్నా లేనట్లే జీవిస్తున్న లక్షలాది మంది దళిత, పేద రైతులకు మేలు జరగనుంది. ప్రభుత్వం నుంచి భూమిని పొంది 20 ఏళ్లు పూర్తయితే ఆ అసైన్‌మెంట్‌దారులు.. వారు లేకపోతే వారి వారసులకు పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయి. అసైన్డ్ భూముల చరిత్రలో ఇదొక గొప్ప నిర్ణయం. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత.. భూమి లేని నిరుపేదలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వాలు భూమిని ఇచ్చేవి. ఇలా భూమి పొందే వారిలో ఎక్కువ మంది దళితులే ఉండేవారు. వారికి ప్రభుత్వాలు అసైన్ (ఇచ్చిన) చేసిన భూములను వారు సాగు చేసుకోవడమే తప్ప వాటిపై వారికి ఎటువంటి హక్కులు ఉండవు. అసైన్డ్ చట్టాల ప్రకారం ఆ భూములను అమ్మడం, కొనడం నిషేధం. ఏదైనా అవసరం వచ్చి తనకున్న అసైన్డ్ భూమిలో కొంత భాగాన్ని అమ్ముదామంటే సాధ్యమయ్యేది కాదు. ఎందుకంటే ఆ భూముల రిజిస్ట్రేషన్ జరగదు. దీంతో ఇతర భూములకు, అసైన్డ్ భూములకు చాలా తేడా ఏర్పడింది. అవసరాల రీత్యా తప్పనిసరి పరిస్థితుల్లో సాదా బైనామాల పద్ధతిలో కాగితాల మీద రాసుకుని కొందరు తమ భూములను ఉన్న విలువ కంటే చాలా తక్కువకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూపులు

- తమ భూములపై తమకు హక్కులు ఇవ్వాలని అసైన్డ్ రైతులు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నారు. స్వాతంత్ర్యానికి ముందు.. 1954లో ఇచ్చిన భూములపై సంబంధిత రైతులకు యాజమాన్య హక్కులు కల్పించే అవకాశం ఇచ్చారు. కానీ అది కూడా అమలులోకి రాలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అలాంటి భూములపై యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను ప్రారంభించింది.
- 1954 తర్వాత అసైన్‌మెంట్ చేసిన భూములపైనా యాజమాన్య హక్కులు ఇవ్వాలనే అభ్యర్థనపై గత ప్రభుత్వాలు చర్చించడం, కమిటీలు వేసి కాలయాపన చేయడం తప్ప ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ప్రభుత్వం కూడా అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించే విషయంపై ఒక కమిటీ నియమించి చేతులు దులుపుకుంది.
- వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో 13 మంది దళిత, గిరిజన ఎమ్మెల్యేలు సభ్యులుగా 2022 ఆగస్టు 30న ప్రజాప్రతినిధుల కమిటీని నియమించి దీనిపై నివేదిక ఇవ్వాలని సూచించింది. ఈ కమిటీ కర్ణాటక, తమిళనాడులో అసైన్డ్ భూములపై హక్కులు ఇవ్వడంతో ఆయా రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి విధానాలపై అధ్యయనం చేసింది. అసైన్డ్ భూములకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఉన్న చట్టాలు, నిబంధనలను పరిశీలించింది.
- వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మన రాష్ట్రంలోని పరిస్థితులను బట్టి అసైన్ చేసిన 20 ఏళ్ల తర్వాత లబ్ధిదారులు.. వారు లేకపోతే వారి వారసులు వారికి అవసరమైనప్పుడు అమ్ముకునే అవకాశం కల్పించాలని కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఇందుకు రాష్ట్రం మంత్రివర్గ ఆమోదం తెలిపింది.
- అసైన్డ్ రైతుల్లో దాదాపు 70 శాతం మంది దళితులు ఉంటారని అంచనా. ఆ తర్వాత బీసీ, ఎస్టీ, మైనార్టీ రైతులకూ మేలు జరుగుతుంది. అదే సమయంలో ఎవరైనా 20 ఏళ్లకు ముందే పేద రైతుల నుంచి భూములు కొనుక్కుని ఉంటే వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఆ భూములపై వారికి ఎటువంటి హక్కులు రావు.

అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులతో లబ్ధి పొందేవారు



ఉమ్మడి జిల్లా	లబ్ధిదారులు	విస్తీర్ణం (ఎకరాల్లో)
శ్రీకాకుళం	71,205	66,560.20
విజయనగరం	59,632	69,252.72
విశాఖపట్నం	1,29,832	3,22,049.80
తూర్పుగోదావరి	49,894	72,219.60
పశ్చిమగోదావరి	33,343	53,229.46
కృష్ణా	1,05,057	1,01,942.58
గుంటూరు	49,442	57,977.87
ప్రకాశం	1,19,488	2,51,226.46
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు	1,92,560	2,77,781.00
అనంతపురం	1,84,082	5,31,375.33
చిత్తూరు	2,57,276	4,39,286.25
కర్నూలు	91,448	1,75,258.31
వైఎస్సార్	1,77,901	3,25,537.67
	15,21,160	27,41,697.25

54,129.45 ఎకరాల్లో దళితులకే ఎక్కువ

- సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో నిరుపేదలకు వ్యవసాయ భూములు పంపిణీ చేయడానికి వైఎస్ జగన్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం వల్ల దళితులకు ఎక్కువ ప్రయోజనం కలగనుంది. భూమి లేని నిరుపేదల్లో వారే ఎక్కువగా ఉన్నారు. 23 జిల్లాల్లో 54,129.45 ఎకరాలను అర్హులైన పేదలకు పంచనున్నారు. 46,935 మందికి భూములివ్వడానికి ఎంపిక చేయగా అందులో దళితులే ఎక్కువ.
- వ్యవసాయ కూలీలుగా, ఇతర పనులు చేసుకుంటూ జీవించే వారిని ప్రభుత్వం రైతులుగా మార్చనుంది. రాష్ట్రంలో చివరిసారిగా 2013లో భూ పంపిణీ జరిగింది. తక్కువ భూమి అయినా పేదలకివ్వడం అదే చివరిసారి. ఆ తర్వాత భూ పంపిణీ గురించి ఎవరూ పట్టించుకోలేదు. పేదలు మాత్రం తమ జీవనోపాధికి కొంత భూమి ఇవ్వాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఎవరూ అడగకుండానే దళితులు, ఇతర వర్గాల్లోని నిరుపేదలకు మేలు చేయాలనే సంకల్పంతో భూ పంపిణీకి శ్రీకారం చుట్టారు.

లంక భూముల్లో 80 శాతం వీరివే

- లంక భూములకు డీకేటీ పట్టాలివ్వాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనివల్ల 8 జిల్లాల్లో ఉన్న కృష్ణా, గోదావరి లంకల్లోని 9,062 ఎకరాలకు సంబంధించిన 19,176 మంది రైతులకు పట్టాలు దక్కనున్నాయి. వారిలో అత్యధికులు దళిత రైతులే.
- కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో మూడు కేటగిరీల్లో లంక భూములను సాగు చేసుకుంటున్న అనేక మంది రైతులకు పట్టాలు లేవు. తమకు పట్టాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలను కోరుతున్నారు. జగన్ ప్రభుత్వం దళిత రైతుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని వివాదాల్లేకుండా సాగు చేసుకుంటున్న అర్హులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది. సి కేటగిరీలోని కొన్ని భూములకు ఐదేళ్ల లీజుకు ఇవ్వనుంది.

అప్పు మాఫీతో భూమి చేతికొచ్చింది

- భూమి కొనుగోలు పథకం ద్వారా భూములు పొందిన దళిత రైతుల కష్టాలకు జగన్ ప్రభుత్వం చరమగీతం పాడింది. ఆ భూములపై రుణాలను మాఫీ చేస్తోంది. రుణాలు చెల్లించినా నిషేధిత జాబితాలో కొనసాగుతున్న భూములకు సైతం విముక్తి కల్పిస్తోంది. ఈ రెండు నిర్ణయాల వల్ల మొత్తం 22 వేల మందికిపైగా రైతులకు వారి భూములపై సంపూర్ణ హక్కులు లభించనున్నాయి.
- భూమి లేని దళిత రైతుల జీవనోపాధి కోసం గతంలో రాష్ట్ర ఎస్సీ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములను కొనుగోలు చేసి అర్హులకు ఇచ్చింది. ఆ భూములపై ఇచ్చిన రుణాలను కొందరు తిరిగి చెల్లించినా, కొందరు చెల్లించలేకపోయారు. దీంతో 16,213.51 ఎకరాలకు సంబంధించి 14,223 మంది రైతుల భూముల పత్రాలు తనఖాలో ఉన్నాయి.
- ఇప్పుడు ఆ రుణాలను ప్రభుత్వం మాఫీ చేసి భూములపై దళిత రైతులకు పూర్తి హక్కులు కల్పించింది. ఎలాంటి రుసుం తీసుకోకుండా వాటిని దళిత మహిళా రైతుల పేరుతో రిజిష్టర్ డాక్యుమెంట్లుగా ఇవ్వనున్నారు.
- రుణాలు చెల్లించి తాకట్టు నుంచి విడిపించుకున్న రైతుల భూములు కూడా నిషేధిత జాబితాలోనే కొనసాగుతున్నాయి. ఆ భూములను 22 (ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఈ ప్రక్రియ కోసం చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలను ప్రభుత్వం మినహాయించింది. దళిత రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే భూములపై హక్కులు లభిస్తాయి.

నెరవేరిన దశాబ్దాల కల

- రాష్ట్రంలో దళిత వాడలకు స్మశాన వాటికల సమస్య లేకుండా చేసేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. శ్మశాన వాటికలు లేని దళిత వాడల్లో వెంటనే ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 17,564 రెవెన్యూ గ్రామాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్లు 1,900కు పైగా గ్రామాల్లో శ్మశాన వాటికలు లేవని నివేదిక ఇచ్చారు. 1,700 గ్రామాల్లో వాటి ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆ గ్రామాల్లో జనాభాను బట్టి అర ఎకరం లేదా ఎకరం కేటాయించే బాధ్యతను ప్రభుత్వం కలెక్టర్‌కు అప్పగించింది.
- మొత్తంగా 1,700 గ్రామాల్లో 1,050.08 ఎకరాలను శ్మశాన వాటికలకు కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దళిత వాడల్లో ఎన్నో దశాబ్దాలుగా ఈ సమస్య నలుగుతోంది. తమకు శ్మశాన వాటికలు కావాలని ఎస్సీలు.. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులను ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా, ఏ ప్రభుత్వం దానిపై ఇంత వరకు చిత్తశుద్ధితో దృష్టి పెట్టలేదు. మొట్టమొదటిసారిగా సీఎం వైఎస్ జగన్ ఈ విషయంపై దృష్టి సారించి, 1050 ఎకరాలు కేటాయించారు. అతి త్వరలో ఆయా గ్రామాల్లో వారికి శ్మశాన వాటికలు ఏర్పాటు కానున్నాయి.

శ్మశాన వాటికలకు స్థలం కేటాయింపు ఇలా..

జిల్లా	గ్రామాల సంఖ్య	కేటాయించిన విస్తీర్ణం (ఎకరాల్లో)
అన్నమయ్య	241	129.86
పశ్చిమగోదావరి	229	135.985
పార్వతీపురం మన్యం	196	61.89
చిత్తూరు	194	101.63
శ్రీ సత్యసాయి	144	168.94
వైఎస్సార్	106	71.38
కర్నూలు	102	54.47
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు	70	53.47
తూర్పుగోదావరి	55	25.76
గుంటూరు	54	21.04
బాపట్ల	47	27.1
ప్రకాశం	41	34.67
అనంతపురం	38	31.36
పల్నాడు	34	33.39
ఏలూరు	32	34.6
తిరుపతి	30	17.83
అనకాపల్లి	27	12.45
నంద్యాల	19	11.3
అంబేడ్కర్ కోనసీమ	12	7.8
విజయనగరం	11	4.32
కాకినాడ	5	1.9
కృష్ణా	4	1.8
విశాఖపట్నం	4	1.7
ఎన్టీఆర్	3	4.35
శ్రీకాకుళం	2	1
	1,700	1,050.08

పెరగనున్న రైతుల స్థితిగతులు



సీఎం జగన్ నిర్ణయాలతో రైతుల చేతిలో ఉన్న భూముల విలువ పెరిగింది. తద్వారా ఆయా రైతుల స్థితిగతులు, ఆదాయ హోదాలు పెరుగుతున్నాయి. అత్యవసర కాలంలో తనకంటూ విలువైన ఆస్తి ఉందంటూ ఆ భూముల్ని చూసుకుని మురిసిపోయే పరిస్థితులొచ్చాయి. ఈ సంస్కరణల వల్ల రాష్ట్ర జీడీపీ కూడా పెరుగుతుంది. దాదాపు 22 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల వారికి ప్రయోజనం.

– కె. నారాయణ స్వామి, ఉప ముఖ్యమంత్రి (ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి)

చరిత్రాత్మక నిర్ణయం



అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం చరిత్రాత్మక నిర్ణయం. ఎంతటి కష్టమొచ్చినా ఇన్నాళ్లూ అసైన్డ్ భూములను అమ్ముకోడానికి వీలు లేని పరిస్థితి. ఇకపై ఆ బెంగ తీరనుంది. దీనివల్ల 15.21 లక్షల మంది పేదలకు చెందిన 27.41 లక్షల ఎకరాల భూమిని పేదలు అమ్ముకోడానికి అవకాశం కలుగుతోంది. వాళ్లకు హక్కులు కల్పిస్తే వారి జీవితాలు బాగు పడతాయనే ఆలోచనే గొప్ప మార్పునకు నాంది.

– మేరుగు నాగార్జున, రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి

గొప్ప ఫలితాలు ఖాయం



వైఎస్ జగన్ ప్రభుత్వం విలువ లేకుండా ఉన్న భూములపై ఆంక్షలు తొలగించి, వాటిపై అనుభవదారులకు సర్వ హక్కుల్ని కల్పించింది. తద్వారా పేద రైతుల సామాజిక హోదాను పెంచే దిశగా అడుగులు ముందుకు వేసింది. ప్రభుత్వ ఆస్తులు, ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ఆస్తుల్ని వేర్వేరుగా రికార్డుల్లో చేర్చి, వివాదాలను పరిష్కరిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి భూ హక్కుల సంస్కరణలు గొప్ప ఫలితాల్ని ఇవ్వనున్నాయి.

– తానేటి వనిత, రాష్ట్ర హోం శాఖ మంత్రి

భూ సంస్కరణలు సీఎం జగన్‌కే సాధ్యం..



అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులపై సీఎం జగన్ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది. సామాజిక న్యాయ చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయంగా చెప్పవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రైతులకు అధిక ప్రయోజనం. అంబేడ్కర్ ఆశయసాధనకర్తగా సీఎం వైఎస్ జగన్ తెలుగుజాతి ఉన్నంతవరకు మిగిలిపోతారు. ఈ కాలంలో అంటరానితనంపై అవిశ్రాంత పోరాటం చేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పక తప్పదు.

– పీడిక రాజన్న దొర, ఉప ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమ శాఖ మంత్రి)

దేశంలో గొప్ప భూ సంస్కరణ



అసైన్డ్ భూములపై దళితులకు సర్వహక్కులు కల్పించడం దేశంలోనే గొప్ప భూ సంస్కరణ. 20 ఏళ్లపాటు అనుభవంలో ఉన్న అసైన్డ్ భూమిపై ఉన్న ఆంక్షలన్నీ ఎత్తేసి ఆ భూమిపై సర్వహక్కుల్ని లబ్ధిదారులకు కల్పించడం నిజంగా గొప్ప విషయం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి భూ సంస్కరణ జరగలేదు. భూములపై హక్కు కల్పించడం అంటే వారి హోదాను పెంచడమన్న విషయాన్ని విపక్షాలు గుర్తించాలి.

– ఆదిమూలపు సురేష్, పురపాలక శాఖ మంత్రి

రైతు హోదాను పెంచే మహత్తర నిర్ణయం



20 ఏళ్లపాటు అనుభవమున్న భూమిపై సర్వహక్కులు కల్పించటం, ఆంక్షలు ఎత్తివేత సహసోపేత నిర్ణయం. ఒక మేజర్ సంస్కరణ తీసుకు రావాలని రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించారు. 20 ఏళ్లపాటు అనుభవంలో ఉన్న అసైన్డ్ భూమిపై ఆంక్షలన్నీ ఎత్తేసి ఆ భూమిపై సర్వహక్కుల్ని లబ్ధిదారులకు కల్పించారు. రైతుకు తన భూమిపై హక్కు ద్వారా తన హోదాను పెంచే నిర్ణయంగా భావించాలి.

– మేకతోటి సుచరిత, మాజీ మంత్రి

అంటరానితనంపై సవాల్



పేదలకు మేలు చేసే విషయాలపై గత పాలకులు సగం సగం నిర్ణయాలే తీసుకున్నారు. సీఎం జగన్ మాత్రం చిత్తశుద్ధితో అసైన్డ్ భూములపై నిర్ణయం తీసుకున్నారు. అంటరానితనంపై ప్రభుత్వ పరిపాలన సవాల్ విసిరినట్లు ఉంది. నాలుగేళ్ల పాలనలో విప్లవాత్మక సంస్కరణల ద్వారా సీఎం తన విశ్వరూపం చూపారు. – పినిపే విశ్వరూప్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

సీఎం జగన్‌కు సెల్యూట్



అసైన్డ్ భూములపై సంస్కరణలు పేద రైతుల హోదాను పెంచే మహత్తర నిర్ణయంగా భావించాలి. దళిత ప్రజాప్రతినిధులమంతా సీఎం జగన్‌కు సెల్యూట్ చేస్తున్నాం. ఈ భూ సంస్కరణల ద్వారా 15.21 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది. భూ రీసర్వే ద్వారా ఇప్పటికే 19 లక్షల మ్యుటేషన్లు జరిగాయి. – నందిగం సురేష్, వైఎస్సార్‌సీపీ బాపట్ల ఎంపీ

దేశ చరిత్రలో సువర్ణాధ్యాయం



సీఎం వైఎస్ జగన్ సామాజిక బాధ్యతతో తీసుకున్న ఈ నిర్ణయం భారత సామాజిక న్యాయ చరిత్రలో సువర్ణ అధ్యాయం. అసైన్డ్ భూములకూ ఇక మంచి ధర వస్తుంది. ఆయా రైతుల స్థితిగతులు, ఆదాయ హోదాలు పెరుగుతాయి. విలువైన ఆస్తి అని వారు సంబరపడుతున్నారు. – జూపూడి ప్రభాకర్‌రావు, ప్రభుత్వ సలహాదారు

క్లుప్తంగా...

సంక్షేమంపై బాబు, పవన్ కుట్ర : బహుజన నేతలు



రిలే దీక్షలో బహుజన నేతలు

తాడికొండ: వలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని పేదలకు ఇంటింటికీ చేరుతున్న సంక్షేమాన్ని గండి కొట్టాలనే లక్ష్యంతోనే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఎల్లో మీడియాతో కలిసి విషప్రచారానికి దిగారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధ్వజమెత్తారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం 1,021వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ తమ హక్కులకు అడుగడుగునా అడ్డుపడుతూ తప్పుడు ప్రచారానికి దిగుతున్న వారికి రాబోయే ఎన్నికల్లో తగిన శాస్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. నాయకులు పులి దాసు, బేతపూడి సాంబయ్య, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్, నూతక్కి జోషి పాల్గొన్నారు.

అటవీ భూముల ఆక్రమణను అరికట్టండి

కేంద్ర మంత్రికి చంద్రబాబు లేఖ

సాక్షి, అమరావతి: ఏలూరు జిల్లా టి నర్సాపురం మండలం అల్లంచెర్లరాజుపాలెంలో అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేందర్‌యాదవ్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి శనివారం ఆయనకు లేఖ రాశారు. అల్లంచెర్లరాజుపాలెం గ్రామంలోని పాత సర్వే నంబర్ 453లో పర్యావరణ పరంగా విలువైన అటవీ భూమి అన్యాక్రాంతమవుతోందన్నారు. అటవీ భూమిని సర్వే చేసి స్పష్టమైన సరిహద్దులను ఏర్పాటు చేయాలన్నారు.

గవర్నర్‌ని కలిసిన లోకేశ్

టీడీపీ నేత లోకేశ్ శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగిందని ఫిర్యాదు చేశారు. ఇందులో వైఎస్సార్‌సీపీ నేతల హస్తం ఉందని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వలంటీర్లు రాజ్యాంగేతర శక్తులుగా మారకూడదన్నారు.

వైఎస్సార్‌సీపీకి రుణపడి ఉన్నాం



ఎం.బాలిరెడ్డి, గోవిందు నాగరాజును సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కడప కార్పొరేషన్: కువైట్‌లోని ప్రవాసాంధ్రులంతా వైఎస్సార్‌సీపీకి రుణపడి ఉన్నామని ఆ పార్టీ కువైట్ కమిటీ నేతలు అన్నారు. కువైట్‌లోని హవెల్లి ప్రాంతంలో ఉన్న ఆర్‌ఆర్ హోటల్ వద్ద వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు షేక్ రహమతుల్లా, లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో రెండోసారి కువైట్ కన్వీనర్‌గా నియమితులైన బాలిరెడ్డి, గల్ఫ్ కో–కన్వీనర్ గోవిందు నాగరాజును శనివారం ఘనంగా సన్మానించారు. ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరచడం వల్లే తాము సేవలందించగలిగామని బాలిరెడ్డి, నాగరాజు తెలిపారు. కోవిడ్ సమయంలో అనేక మందిని స్వస్థలాలకు పంపడంలో సీఎం సారథ్యంలో ఏపీఎన్‌ఆర్‌టీఎస్ విశేష సేవలందించిందని గుర్తు చేశారు.

కార్యకర్తలకు అండగా ఉండే నేత దొరికాడు: పవన్

సాక్షి, అమరావతి: జనసేనలో కూడా కార్యకర్తల కోసం నిలబడే నాయకుడు ఉండాలని.. చాలా ఏళ్ల నుంచి కోరుకుంటున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. ఆ కోరిక నేడు నెరవేరిందన్నారు. శనివారం మంగళగిరిలోని కార్యాలయంలో చీరాలకు చెందిన ఆమంచి శ్రీనివాసులు(స్వాములు)కు పవన్ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'శ్రీనివాసులు చేరికతో చీరాలతోపాటు ప్రకాశం, విజయవాడ, గుంటూరులో కూడా జనసేన బలోపేతమైంది.' అని అన్నారు. కాగా, పవన్ కళ్యాణ్ సోమవారం తిరుపతిలో పర్యటిస్తారని జనసేన పార్టీ తెలిపింది. శ్రీకాళహస్తిలో తమ పార్టీ నాయకుడిపై దాడి చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి ఎస్పీకి పవన్ వినతిపత్రం ఇస్తారని పేర్కొంది.

ఎన్డీఏ సమావేశానికి పవన్

ఈ నెల 18న ఢిల్లీలో జరగనున్న ఎన్డీఏ సమావేశానికి హాజరుకావాలని పవన్‌కు ఆహ్వానం అందినట్లు జనసేన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు పవన్‌కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఈనెల 17న ఢిల్లీకి వెళ్తారని పేర్కొంది.

జన్మభూమి కమిటీల దౌర్జన్యాలను ప్రశ్నించలేదే!

సాక్షి, అమరావతి: టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చేసిన ఆగడాలపై చంద్రబాబును ఎందుకు ప్రశ్నించట్లేదని పవన్‌కళ్యాణ్‌ను కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి నిలదీశారు. తాడేపల్లిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమేనా వలంటీర్లు చేస్తున్న తప్పు? అని ప్రశ్నించారు. సీఎంను ఏకవచనంతో సంబోధించడం, హేళనగా మాట్లాడటమేనా నీ సంస్కారం అని పవన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వలంటీర్లను కించపరిస్తే చూస్తూ ఊరుకోం..

- పవన్ కళ్యాణ్‌పై మంత్రుల ధ్వజం
- పదేళ్లుగా పార్టీ నడుపుతూ ఎమ్మెల్యేగా కూడా గెలవలేకపోయావ్

ఐ.పోలవరం/తొండంగి/రామచంద్రపురం రూరల్/పగిడ్యాల(నంద్యాల): వలంటీర్లను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై రాష్ట్ర మంత్రులు మండిపడ్డారు. వారిని కించపరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో శనివారం జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న వారు పవన్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. పదేళ్లుగా పార్టీ నడుపుతూ కనీసం ఒక్కచోటయినా ఎమ్మెల్యేగా గెలవలేని పవన్.. 151 స్థానాలు గెలుచుకుని ప్రజా నాయకుడిగా నిలిచిన ముఖ్యమంత్రిని విమర్శిస్తే ప్రజలే మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు.

వలంటీర్‌ను నిలబెట్టి పవన్‌ను ఓడిస్తాం



పవన్ కళ్యాణ్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఒంటరిగా పోటీ చేయాలి. నీపై పోటీకి నేను, ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్, గ్రంధి శ్రీనివాస్ అక్కరలేదు. వలంటీరును నిలబెట్టి ఓడిస్తాం. తొడలు కొట్టి, మీసం మెలేసి మాట్లాడే పవన్ ఈ చాలెంజ్ స్వీకరించాలి. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ అంటే అంత భయమెందుకు. అన్ని పార్టీలూ కలసి పొత్తులు పెట్టుకున్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడం ఎవ్వరి తరమూ కాదు. మళ్లీ ఆయనే సీఎం. వలంటీర్లు మన పిల్లలు. వారిని అరాచక శక్తుల్లా, ఆడపిల్లలను అపహరించే వారిగా చిత్రీకరిస్తావా? అసలు వ్యవస్థలను, సమాచారాన్ని నాశనం చేసింది చంద్రబాబే.

– బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్

ఓటమి భయంతోనే అవాకులు చెవాకులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సాగిస్తున్న పాలనకు పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దీంతో వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే చంద్రబాబు అండ్ కో, ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ గ్రామ వలంటీర్లపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఆదర్శవంతంగా సేవలందిస్తున్న వలంటీర్లను చిన్నచూపు చూస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేస్తారా? సర్వేల్లో వ్యతిరేక ఫలితాలు వస్తుంటే మతి భ్రమించి, జగన్ పాలనపై, వలంటీర్లపైన బురద జల్లుతున్నారు. దీనికి ఎల్లో మీడియా వత్తాసు పలుకుతోంది. వచ్చే ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

– కాకినాడ జిల్లా తొండంగి మండలం పెరుమాళ్లపురంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా

పవన్‌వి దిగజారుడు మాటలు



ముఖ్యమంత్రిని ఒరే అనే స్థాయికి పవన్ దిగజారిపోయి తన సామాజికవర్గానికి చెందిన వారంతా సిగ్గు పడేలా చేస్తున్నారు. గతంలో తన తండ్రి పూజా గదిలోని దీపంతో సిగరెట్ కాల్చేవారని చెప్పిన నీకు హిందూ ధర్మంపై అసలు నమ్మకం ఉందా. హిందూ ధర్మం గురించి మాట్లాడే నైతికత పవన్‌కు లేదు. అన్నవరంలో వివాహాలు చేసుకునేవారు దళారుల చేతుల్లో మోసపోకుండా చర్యలు చేపట్టాం. దీంతో బ్రోకర్లకు అడ్డుకట్ట పడింది. వారు నిన్ను సంప్రదిస్తే.. నువ్వు నీచంగా మాట్లాడుతున్నావు. చంద్రబాబు దేవాలయాలను కూల్చినపుడు కళ్లు మూసుకున్నావా?. చంద్రబాబు స్క్రిప్టును, ఈనాడు అబద్ధపు రాతలను ప్రజలపై రుద్దాలని చూడటం మానుకో.

– బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

నువ్వు ఒకటంటే మేం వంద అంటాం..



వార్డు మెంబర్‌గా కూడా గెలువని పవన్ కళ్యాణ్‌కు ఏపీలో కనీసం ఇల్లు కూడా లేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్ల ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన నువ్వు అసలు ఎవ్వడివి. జిల్లాల్లో నీ పార్టీకి అధ్యక్షులు కూడా లేరు. 175 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు నాయకులు కూడా లేరు. అలాంటి నీవు వైఎస్సార్‌సీపీ వర్గీయులపై దాడులు చేయమని చెప్పడం సిగ్గనిపించడం లేదా. రాబోయే ఎన్నికలలో నీ దత్తతండ్రికి, నీకు ఏపీలో ప్రవేశం లేకుండా ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. నీవు ఒకటి మాట్లాడితే మేము వంద మాట్లాడగలం. నాయకుడికి ఉండాల్సిన లక్షణాల్లో నీకు ఒక్కటి కూడా లేదు.

– నంద్యాల జిల్లా పాత ముచ్చుమర్రి గ్రామంలో పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా

వలంటీర్లకు పవన్ క్షమాపణ చెప్పాలి

జనసేన నాయకుల ప్రెస్‌మీట్ వద్ద వలంటీర్ల నిరసన



పెడన ఫంక్షన్ హాలు వద్ద నిరసన తెలియజేస్తున్న వలంటీర్లు

పెడన: తమను కించపరిచేలా మాట్లాడిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని పలువురు వలంటీర్లు డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ జనసేన నాయకుడు రామ్‌సుధీర్ శనివారం గూడూరు రోడ్డులోని ఫంక్షన్ హాలులో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలిసి స్థానిక వలంటీర్లు వెళ్లి ప్రెస్‌మీట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్‌తో క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు కొందరు వలంటీర్లను రెచ్చగొట్టేలా మాట్లాడటంతో వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడ కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అయితే సకాలంలో పోలీసులు జోక్యం చేసుకుని గొడవను సర్దుబాటు చేశారు.

కృష్ణా జిల్లా టీడీపీ నేత విశాఖలో దౌర్జన్యం

- స్థలం వ్యవహారంలో ఓ వ్యక్తిని చంపేస్తామంటూ బెదిరింపు
- పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

ఆరిలోవ(విశాఖ తూర్పు): ఓ స్థలం వ్యవహారంలో కృష్ణా జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు విశాఖపట్నం వచ్చి ఓ వ్యక్తిని చంపేస్తానంటూ బెదిరించాడు. దీంతో ఆ వ్యక్తి ప్రాణ భయంతో నగర పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాయపతి రాంజీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి. ఆయన ప్రస్తుతం విశాఖపట్నంలోని విశాలాక్షినగర్‌లో నివసిస్తూ భూమాత రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పని చేస్తున్నారు. గతంలో ఆయన విజయవాడలో ఉద్యోగం చేసిన సమయంలో తన భార్య షారోన్ పేరుపై కృష్ణా జిల్లా ఉయ్యూరు సమీపంలోని గురజాడలో 192 చదరపు గజాల స్థలాన్ని (నాలుగు సెంట్లు) యలమంచిలి శ్రీధర్ వద్ద రూ. 10 లక్షలకు కొనుగోలు చేసి 2016లో రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రస్తుతం శ్రీధర్ ఉయ్యూరులో టీడీపీ వార్డు సభ్యుడిగా ఉన్నారు. ఇటీవల ఆ స్థలం ధర బాగా పెరిగింది. దీంతో విక్రయించిన ఆ స్థలాన్ని తిరిగి ఎలాగైనా సొంతం చేసుకోవాలని శ్రీధర్ ప్రయత్నిస్తున్నాడు. ఇందులో భాగంగా ఆ స్థలం మళ్లీ తనకు ఇచ్చేయాలని రెండేళ్లుగా రాంజీపై ఒత్తిడి చేస్తున్నాడు. అంతటితో ఆగకుండా ఈ ఏడాది జూన్ 5న శ్రీధర్ ఇద్దరు యువకులను తీసుకొని విశాఖలోని రాంజీ ఆఫీసు వద్దకు వచ్చి.. వీళ్లిద్దరూ కడప గూండాలని, తన స్థలం తనకు ఇవ్వకపోతే ఇబ్బంది పడతావంటూ హెచ్చరించాడు. దానికి రాంజీ అంగీకరించకపోవడంతో ఆ కుర్రాళ్లు ఇద్దరు రాంజీపై దాడి చేసి చంపేస్తామంటూ బెదిరించారు. వారి నుంచి తప్పించుకున్న రాంజీ.. విశాఖ సీపీ త్రివిక్రమ్‌వర్మను కలసి శ్రీధర్‌పై ఫిర్యాదు చేశాడు. ఆయన అన్నీ పరిశీలించి ఆరిలోవ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ మేరకు అక్కడ 13న రాంజీ ఫిర్యాదు అందజేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అవయవదానంపై నూతన విధానం రావాలి

- స్వస్థ్య చింతన్ శిబిర్ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- ఏపీకి కేంద్రం ఎన్‌హెచ్‌ఎం నిధులను అదనంగా ఇవ్వాలి



సాక్షి, అమరావతి: దేశంలో అవయవదానం, అవయవమార్పిడికి నూతన విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సమాఖ్యతో కలిసి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వస్థ్య చింతన్ శిబిర్ కార్యక్రమంలో శనివారం రెండో రోజు మంత్రి పలు అంశాలపై మాట్లాడారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయకు పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. అసంక్రమిత వ్యాధుల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం గొప్ప విరుగుడుగా పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో 2021 అక్టోబర్‌లో అసంక్రమిత వ్యాధులపై స్క్రీనింగ్ ప్రారంభించామని చెప్పారు. భవిష్యత్తులో క్యాన్సర్, గుండె వ్యాధులకు ముందస్తు నిర్ధారణ పరీక్షలను గ్రామాల్లోనే చేపడతామన్నారు. ఇప్పటికే 600కుపైగా క్యాన్సర్ చికిత్సలను ఆరోగ్య శ్రీ పరిధిలోకి చేర్చి ఏటా రూ.600 కోట్లకు పైగా ఖర్చు చేస్తూ ఉచితంగా వైద్యం అందిస్తున్నామని వివరించారు. రూ.350 కోట్లతో బోధన ఆస్పత్రుల్లో వైద్య పరికరాలు, వసతులు, స్టేట్ క్యాన్సర్ సెంటర్లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్‌హెచ్‌ఎం నిధులను మరింత అదనంగా కేటాయించి సహకరించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్‌హెచ్‌ఎం మిషన్ డైరెక్టర్, ఏపీ కుటుంబ సంక్షేమ కమిషనర్ జె.నివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు మోస్తరు వానలు

సాక్షి, విశాఖపట్నం: వాయవ్య బంగాళాఖాతం, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి 5.8 కి.మీ.ల ఎత్తులో విస్తరించింది. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తాలో అనేకచోట్ల, దక్షిణ కోస్తాలో కొన్నిచోట్ల, రాయలసీమలో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖశనివారం వెల్లడించింది. సోమవారం ఉత్తర, దక్షిణ కోస్తాల్లో కొన్నిచోట్ల,రాయలసీమలో అక్కడక్కడా వర్షాలకు ఆస్కారం ఉందని పేర్కొంది. మరోవైపు ఈ నెల 18 నాటికి వాయవ్య బంగాళాఖాతంలోనే మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని, అదేరోజు నుంచి రాష్ట్రంలో వర్షాలు ఊపందుకునేందుకు అవకాశం ఉంది.

మహిళా ద్రోహి చంద్రబాబు

- టీడీపీ మహాశక్తి కాదు.. మాయాశక్తి
- ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



సాక్షి, విశాఖపట్నం: మహిళా ద్రోహి చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఎద్దేవా చేశారు. శనివారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ టీడీపీ ఆధ్వర్యంలో జరిగింది మహాశక్తి కాదని.. మాయాశక్తి కార్యక్రమమని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా ద్రోహుల పార్టీ అని, మహిళా విభాగం తెలుగు మహిళల పాలిట దగా విభాగమని మహిళలందరూ భావిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నన్నాళ్లూ మహిళలను అగౌరవపర్చిన చంద్రబాబు ఇప్పుడు మహిళా శక్తి పేరిట మహిళోద్ధారకుడిలా బిల్డప్‌లు ఇస్తూ ఉంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో మహిళా ఎమ్మార్వో వనజాక్షిపై టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దాడి, ఏఎన్‌యూలో రిషితేశ్వరి ఆత్మహత్య.. కాల్ మనీ సెక్స్ రాకెట్‌లో మహిళలు ఆత్మహత్యలు చేసుకున్న విషయం ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చే ముందు రూ.14,500 కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు, సున్నావడ్డీ పథకాన్ని ఎత్తివేసిన మహిళా ద్రోహి అని విమర్శించారు. మహిళలు, ప్రజల్లో సీఎం వైఎస్ జగన్ ఇమేజ్‌ను చూసి ఓర్వలేక చంద్రబాబు, పవన్ ఫ్రస్ట్రేషన్‌కి లోనై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ సైకోలకు గౌరవ అధ్యక్షుడు చంద్రబాబు అని ఎవర్ని అడిగినా చెబుతారన్నారు. 'కోవిడ్ సమయంలో మీరు, మీ కొడుకు లోకేశ్ గొడవలు పడ్డారని, మీ భార్య భువనేశ్వరి, మీ కోడలు బ్రాహ్మణి గొడవలు పడటంతో అలిగి మీరు, మీ భార్య ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారని ప్రజలందరూ అనుకున్నారు. ఈ గొడవలన్నీ ఏ వలంటీర్ పెట్టారు చంద్రబాబు' అని ప్రశ్నించారు. వలంటీర్లను అవమానించి మాట్లాడిన చంద్రబాబు, పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వెన్నుపోటుదారులకు బుద్ధి చెబుదాం

వెంకటగిరి వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

సాక్షి, తిరుపతి: సీఎం వైఎస్ జగన్ బొమ్మతో గెలిచి.. ఆ తర్వాత పార్టీ మారి వెన్నుపోటు పొడిచిన వారికి కలసికట్టుగా బుద్ధి చెబుదామని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్ ఈనెల 21న వెంకటగిరిలో పర్యటించనున్న నేపథ్యంలో.. బహిరంగ సభాస్థలి, హెలీప్యాడ్ ప్రాంతాలను ఎంపీ గురుమూర్తి, వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, ఆదిమూలం, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులతో కలిసి మంత్రులు పరిశీలించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ వెన్నుపోటుదారులంతా పెద్ద వెన్నుపోటుదారుడితో కలిసిపోయారని విమర్శించారు. చంద్రబాబువి అవకాశవాద రాజకీయాలని.. ఆయనకు అవసరమైతే మోదీని పొగుడుతారని.. అవసరం తీరిపోతే విమర్శిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత సోనియాను ఇటలీ రాక్షసి అని విమర్శించిన చంద్రబాబు.. ఆ తర్వాత దేవతగా అభివర్ణించారని గుర్తుచేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచిన వారిలో 23 మంది టీడీపీలోకి వెళ్లారని.. ఆ తర్వాత వారి గతి ఏమైందో అందరికీ తెలిసిందేనన్నారు. అలాగే 2019లో వెంకటగిరి నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున ఒక వ్యక్తిని భారీ మెజారిటీతో గెలిపిస్తే.. నేడు పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని విమర్శించారు. 2024లో మన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి.. వెన్నుపోటుదారులకు గుణపాఠం చెబుదామని మంత్రి పిలుపునిచ్చారు.



ఎన్నిసారులు గద్దించినను లోబడనివాడు
మరి తిరుగులేకుండ హఠాత్తుగా నాశనమగును.
– క్రైస్తవ ధర్మం

శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** బ.చతుర్దశి రా.9.23 వరకు, తదుపరి అమావాస్య **నక్షత్రం:** ఆరుద్ర రా.2.42 వరకు తదుపరి పునర్వసు, **వర్జ్యం:** ఉ.10.03 నుండి 11.46 వరకు, **దుర్ముహూర్తం:** సా. 4.51 నుండి 5.43 వరకు, **అమృతఘడియలు:** సా.4.02 నుండి 5.43 వరకు.

సూర్యోదయం : 5.37
సూర్యాస్తమయం : 6.34
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సోనియా గాంధీ (కాంగ్రెస్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

"వస్తున్నారు కదా?!" అని నేనే స్వయంగా పవార్‌కి, కేజ్రీవాల్‌కి ఫోన్ చేసి మరీ అడిగాను.

"బెంగళూరు కదా.." అన్నారు పవార్. "బెంగళూరే కదా?" అన్నారు కేజ్రీవాల్.

పవార్ 'బెంగళూరు కదా..' అనడంలో 'గుర్తుంది సోనియాజీ..' అని చెప్పడం ఉంది. కేజ్రీవాల్ 'బెంగళూరే కదా?' అని అడగడంలో.. 'మీటింగ్‌ని సిమ్లా నుంచి బెంగళూరు మార్చినట్లే బెంగళూరు నుంచి మళ్లీ ఏ బెంగాలీకో మార్చలేదు కదా?..' అన్న విరుపు ఉంది.

కేజ్రీవాల్ కాంగ్రెస్ మీద బాగా కోపంగా ఉన్నారు. ఐయ్యేఎస్‌ల పోస్టింగ్‌లు, ట్రాన్స్‌ఫర్‌లు కేజ్రీవాల్ చేతిలోంచి లాగేసుకుంటూ కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా రాజ్యసభలో ఓటు వేస్తామని పట్నా మీటింగులో కాంగ్రెస్ ఆయనకు మాట ఇవ్వలేదు. అదీ కోపం.

సమయం వచ్చేవరకు వేచి ఉండే ఓపిక లేని వారికి సమయానికి ముందే కోపం వచ్చేస్తుంది.

కేజ్రీవాల్‌కు ఆర్డినెన్స్ తలనొప్పి అయితే, పవార్‌కు అజిత్ తలనొప్పి, మమతా బెనర్జీకి లెఫ్ట్ తలనొప్పి, కాంగ్రెస్‌కు ఆప్ తలనొప్పి.



నితీశ్ కుమార్‌కు సొంత పార్టీలోనే 45లో 44 తలనొప్పులు. మిగిలిన ఒక్కటీ ఆ నొప్పులన్నిటినీ భరించే ఆయన సొంత తల. అంతా కలిసి మోదీ అనే తలనొప్పిని వదిలించుకోవాలని అనుకున్నప్పుడు ఎవరి తలనొప్పులతో వారు యూనిటీగా ఉండకపోతే ఎలా?!

బెంగళూరులో రేపు అన్ని పార్టీలవాళ్లం సమావేశం అవుతున్నాం. రేపు చిట్ చాట్. ఎల్లుండి సీరియస్ మేటర్స్.

"మామ్! అలా కాకుండా మొదట సీరియస్ మేటర్స్ ఫినిష్ చేసేసుకుంటే, తర్వాత రిలాక్స్‌డ్‌గా చిట్ చాట్‌లో కూర్చోవచ్చు కదా?" అంటున్నాడు రాహుల్.

మీటింగ్ మొదటి రోజే ఒక ఉమ్మడి ప్రధాని అభ్యర్థిని, మీటింగ్ మొదటి రోజే ఒక ఉమ్మడి కో–ఆర్డినేటర్‌ని ఎంపిక చేసుకుంటే రెండో రోజు చిట్‌చాట్‌కి అలిగేవాళ్లు అలిగి మిగిలేవాళ్లు మిగిలితే ఎలా?!

రాహుల్‌తో ఆ మాటే అన్నాను.

"కానీ మామ్.. ఆ ప్రధాని అభ్యర్థి తను కాదని, ఆ కోఆర్డినేటర్ కూడా తను కానే కాదని ముందురోజే తేలిపోయి, ఆ భారాన్ని తప్పించుకున్నామన్న నిశ్చింత వల్ల రెండో రోజు చిట్‌చాట్‌కి ఉత్సాహంగా ఎదురు చూసేవారు కూడా ఉండొచ్చు కదా.." అన్నాడు రాహుల్!

సీరియస్ మేటర్స్‌కి రాహుల్ ఎందుకనో అలవాటు పడటం లేదు.

పవార్‌కి, కేజ్రీవాల్‌కి ఫోన్ చేశాక.. "మిగతావాళ్లకు మీరు చేసి చెప్పండి ఖర్గేజీ.." అని ఖర్గేకి ఫోన్ చేసి చెప్పాను.

"సోనియాజీ! ఈసారి కొత్తగా 8 పార్టీలు మీటింగ్‌కు వస్తున్నాయి. మొత్తం కలిపి 24 పార్టీలు. అందరికీ ఇన్విటేషన్ పంపాను. లాలూజీకి ఒంట్లో బాగోలేదు. అయినా వస్తానన్నారు. ఫరూఖ్, ఒమర్‌లలో ఒకరే మీటింగ్‌కి రావచ్చు. ఫరూఖ్ అయితే స్టాలిన్‌ని పీఎం అభ్యర్థిగా ముందుకు తెస్తే బాగుంటుందని అంటున్నారు. మిగతా వాళ్ల మనసులో ఏముందో తెలియడం లేదు.." అన్నారు ఖర్గే.

"మరి రాహుల్ మనసులో ఏముందో తెలుసుకున్నారా ఖర్గేజీ.." అని అడిగాను.

"తెలుసుకున్నాను సోనియాజీ.. ముందు చిట్ చాట్ కానిద్దాం. తర్వాతే సీరియస్ మేటర్ అంటున్నారు.." అని చెప్పారు ఖర్గే!

"రాహుల్‌తో నేనన్నమాటే రాహుల్ మీతో అన్నాడా?" అని నవ్వాను.

"రాహుల్ బాబు నాతో అన్నది.. మీరు రాహుల్ బాబుతో అన్నది కాదు సోనియాజీ. ముందు మోదీని ఓడిద్దాం. ఆ తర్వాత పీఎంగా మనలోంచి ఒకర్ని పిక్ చేసుకుందాం, అన్నారు" అని చెప్పారు ఖర్గే.

ఆ మాట నాకెంతో సంతృప్తినిచ్చింది.

మోదీని ఓడించడం చిట్ చాట్ వ్యవహారం అనీ, ప్రతిపక్షాల్లోంచి పీఎం అభ్యర్థిగా ఒకరిని ఎంపిక చేసుకోవడమే సీరియస్ మ్యాటర్ అనీ రాహుల్ అనుకుంటున్నాడంటే.. రాహుల్ సీరియస్ విషయాలకు మెల్లిగా అలవాటు పడుతున్నాడనే కదా!

ఇంటిదొంగ – ఈశ్వరన్!

జనతంత్రం



వర్ధెల్లి మురళి

సింగపూర్ మంత్రి ఈశ్వరన్ తొలగింపు, అరెస్ట్ వార్తలు మన దగ్గర కూడా చాలా ఆసక్తిని రేకెత్తించాయి. ఇందుకు మూడు కారణాలున్నాయి. ప్రభుత్వ వ్యవహారాల్లో అవినీతి అత్యల్పంగా కనిపించే సింగపూర్‌లో అవినీతి ఆరోపణలపై ఒక మంత్రి అరెస్ట్ కావడం మొదటి కారణం. రెండవది ఈశ్వరన్ భారతీయ సంతతికి చెందినవాడు కావడం. మూడో కారణం మరీ ముఖ్యమైనది. ఆయన మన చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడు కావడం. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన గ్లోబల్ రియల్ ఎస్టేట్ వెంచర్ అమరావతిలో ఈశ్వరన్ కూడా భాగస్వామి.

అమరావతి కోర్ ఏరియాలో 1691 ఎకరాల భూమిని రాజధాని స్టార్టప్ ఏరియాగా డెవలప్ చేసే కాంట్రాక్టును సింగపూర్ కన్సార్టియానికి చంద్రబాబు అప్పగించారు. ఈ ఒప్పందం కోసం ఈశ్వరన్, ఆయన సింగపూర్ టీమ్ పలుమార్లు విజయవాడకు వచ్చారు. చంద్రబాబు, లోకేశ్‌లు కూడా సింగపూర్‌లో పర్యటించారు. చివరికి 2017లో ఒప్పందం కుదిరింది. ఇది సింగపూర్ ప్రభుత్వ సంస్థలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుదుర్చుకుంటున్న ఒప్పందంగా బిల్డప్ ఇచ్చారు. సింగపూర్ మంత్రిగా ఉన్న ఈశ్వరన్ స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో నాటకం రక్తికట్టింది. ఆయనతోపాటు పాల్గొన్న సింగపూర్ 'అధికారులు' కూడా ఆ తర్వాత తమ అవతారాలను మార్చడం వింతగొలిపే విషయం.

అసెండస్ – సింగ్ బ్రిడ్జ్, సెంబ్ కార్ప్ అనే ప్రైవేట్ కంపెనీల కన్సార్టియంతో ఒప్పందం కుదిరింది. ఇవి ప్రభుత్వ కంపెనీ లేనని బాబు సర్కార్ బుకాయించింది. సింగపూర్‌లో చాలా కంపెనీల్లో ప్రభుత్వ సంస్థల వాటా అంతో ఇంతో ఉంటుంది. సెంబ్ కార్ప్‌లో కూడా టుమాసెక్ హోల్డింగ్స్ లిమిటెడ్ అనే ప్రభుత్వ సంస్థ పెట్టుబడి ఉన్నది. కానీ మెజారిటీ వాటా ప్రైవేట్‌దే! ఈ టుమాసెక్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు ఒక మూడేళ్లపాటు ఈశ్వరన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. సెంబ్‌కార్ప్‌లో టుమాసెక్ పెట్టుబడి వెనుక ఆయన పలుకుబడి ఉపయోగపడి ఉండవచ్చు. సెంబ్‌కార్ప్‌పై ఆయనకు ప్రత్యేక ఆసక్తి కూడా ఉండవచ్చు.

సింగపూర్ కన్సార్టియంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని చూసి ఆరోజుల్లోనే పలువురు ముక్కున వేలేసుకున్నారు. సింగపూర్ కన్సార్టియం, కేపిటల్ సిటీ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ కలిసి అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ (ఏడీపీ) ఏర్పాటయింది. ఈ సంస్థకు ప్రభుత్వం 1691 ఎకరాల భూమిని అప్పగించింది. కనీస ధర ఎకరాకు రూ.4 కోట్లుగా నిర్ణయించింది. అంటే ఈ మొత్తం భూమి కనీస విలువ 6,764 కోట్లు. ఇంత విలువ చేసే భూమిని ఏడీపీకి ప్రభుత్వం ఉచితంగానే ఇచ్చింది. ఇందులో 250 ఎకరాల భూమిని సింగపూర్ కంపెనీలకు ఉచితంగా కేటాయించింది. ఆ భూమిని అభివృద్ధి చేసుకుని వారే అమ్మేసుకోవచ్చు. ఈ మొత్తం భూమిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం 5500 కోట్ల రూపాయలను ఖర్చు చేయడానికి బాబు సర్కార్ అంగీకరించింది.

అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ (ఏడీపీ)తో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉండే సిటీ డెవలప్‌మెంట్ మేనేజింగ్ కమిటీ (సీసీడీఎంసీ) తన వాటా కింద 221 కోట్లు పెట్టుబడిగా పెడుతుంది. భూమి విలువతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చు 12,485 కోట్లు. ఇందులో సింగపూర్ కన్సార్టియం పెట్టే ఖర్చు ఒక్క రూపాయి కూడా లేదు. భూమిని అభివృద్ధి చేసి ప్లాట్లుగా వేసి విక్రయించడానికి ఇంకో 3,137 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇందులో 306 కోట్ల ఖర్చును సింగపూర్ కన్సార్టియం భరిస్తుంది. మొత్తం పెట్టుబడిలో కన్సార్టియం ఖర్చుపెట్టేది సుమారు రెండు శాతం! కానీ వ్యాపారంలో దాని వాటా 58 శాతం. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సీసీడీఎంసీ వాటా 42 శాతం మాత్రమే. సొమ్మొకడిది సోకొకడిది అనే సామెతకు ఈ



చంద్రబాబు – ఈశ్వరన్‌ల మధ్య పెనవేసుకున్న బంధం ఈనాటిది కాదు. సుమారు రెండు దశాబ్దాల చరిత్ర ఉందని చెబుతారు. సింగపూర్‌లో చంద్రబాబుకు స్టార్ హోటళ్లు ఉన్నాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉన్నది. ఈశ్వరన్ పదవీచ్యుతి, అరెస్ట్ వెనుక కూడా ఓ హోటల్ కనెక్షన్ ఉన్నది. ఆంగ్ బెంగ్ సెంగ్ అనే వ్యక్తి హోటల్ ప్రాపర్టీస్ లిమిటెడ్ అనే సంస్థ వ్యవస్థాపకుడు. మేనేజింగ్ డైరెక్టర్. అవినీతి, అక్రమ వ్యవహారాల ఆరోపణపై ఆంగ్‌ను సీపీఐబీ (కరప్ట్ ప్రాక్టీసెస్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) అరెస్ట్ చేసింది. అతడిని విచారిస్తున్న నేపథ్యంలోనే ఈశ్వరన్ తీగ దర్యాప్తు సంస్థకు దొరికింది. ఆంగ్ బెంగ్ సెంగ్ కంపెనీ ఆధ్వర్యంలో యాభైకి పైగా నక్షత్ర హోటళ్లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నాయట. ఇవన్నీ ఆంగ్ సొంతం కావు. వివిధ దేశాల రాజకీయ ప్రముఖులు, సంపన్నుల సొమ్ముతో భారీ హోటళ్లు నిర్మించి వాటిని తాను లీజుకు తీసుకుని నడుపుతుంటాడు. మన దగ్గర ప్రచారంలో ఉన్నట్టు చంద్రబాబుకు స్టార్ హోటళ్లు ఉన్నాయా? ఉంటే అవి సింగపూర్‌లోనే ఉన్నాయా? లేక సింగపూర్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంకెక్కడైనా ఉన్నాయా అనే అంశంపై కచ్చితమైన సమాచారం లేదు. కానీ చంద్రబాబుకు ఈశ్వరన్‌తో ఉన్న బంధం, ఈశ్వరన్‌కు హోటల్ ప్రాపర్టీస్ అధిపతి ఆంగ్‌తో అనుమానాస్పద కనెక్షన్‌ను బట్టి చూస్తే చంద్రబాబు హోటళ్ల ప్రచారానికి బలం చేకూరుతున్నది.

ఒప్పందం సరైన ఉదాహరణ. ఇది కాకుండా మరో 250 ఎకరాల భూమి కన్సార్టియంకు ఉచితంగా దక్కుతుంది. అభివృద్ధి చేసిన ప్లాట్లను అమ్మి వ్యాపారం చేసే బాధ్యత అమరావతి డెవలప్‌మెంట్ పార్ట్‌నర్ (ఏడీపీ)ది కాదు. ఇందుకోసం మరో మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అమరావతి మేనేజ్‌మెంట్ సర్వీసెస్ పేరుతో విజయవాడ అడ్రస్‌తో ఆర్‌వోసీలో రిజిస్టరయింది. దీని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బెంజిమిన్ యాప్ నియుక్తులయ్యారు. స్టార్టప్ ఏరియా ఒప్పందం కోసం జరిగిన చర్చల్లో యాప్ సింగపూర్ ప్రభుత్వ అధికారి హోదాలో పాల్గొన్నారు. చివరికి విజయవాడలో రిజిస్టరయిన కంపెనీకి ఈవోగా అవతారం మారింది. అమరావతి కుంభకోణంలో ఇటువంటి వింతలు ఇంకెన్నో బయటపడాల్సి ఉన్నది.

చంద్రబాబు – ఈశ్వరన్‌ల మధ్య పెనవేసుకున్న బంధం ఈనాటిది కాదు. సుమారు రెండు దశాబ్దాల చరిత్ర ఉందని చెబుతారు. సింగపూర్‌లో చంద్రబాబుకు స్టార్ హోటళ్లు ఉన్నాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉన్నది. ఈశ్వరన్ పదవీచ్యుతి, అరెస్ట్ వెనుక కూడా ఓ హోటల్ కనెక్షన్ ఉన్నది. ఆంగ్ బెంగ్ సెంగ్ అనే వ్యక్తి హోటల్ ప్రాపర్టీస్ లిమిటెడ్ అనే సంస్థ వ్యవస్థాపకుడు. మేనేజింగ్ డైరెక్టర్. అవినీతి, అక్రమ వ్యవహారాల ఆరోపణపై ఆంగ్‌ను సీపీఐబీ (కరప్ట్ ప్రాక్టీసెస్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో) అరెస్ట్ చేసింది. అతడిని విచారిస్తున్న నేపథ్యంలోనే ఈశ్వరన్ తీగ దర్యాప్తు సంస్థకు దొరికింది. ఆంగ్ బెంగ్ సెంగ్ కంపెనీ ఆధ్వర్యంలో యాభైకి పైగా నక్షత్ర హోటళ్లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నాయట. ఇవన్నీ ఆంగ్ సొంతం కావు. వివిధ దేశాల రాజకీయ ప్రముఖులు, సంపన్నుల సొమ్ముతో భారీ హోటళ్లు నిర్మించి వాటిని తాను లీజుకు తీసుకుని నడుపుతుంటాడు. మన దగ్గర ప్రచారంలో ఉన్నట్టు చంద్రబాబుకు స్టార్ హోటళ్లు ఉన్నాయా? ఉంటే అవి సింగపూర్‌లోనే ఉన్నాయా? లేక సింగపూర్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంకెక్కడైనా ఉన్నాయా అనే అంశంపై కచ్చితమైన సమాచారం లేదు. కానీ చంద్రబాబుకు ఈశ్వరన్‌తో ఉన్న బంధం, ఈశ్వరన్‌కు హోటల్ ప్రాపర్టీస్ అధిపతి ఆంగ్‌తో అనుమానాస్పద కనెక్షన్‌ను బట్టి చూస్తే చంద్రబాబు హోటళ్ల ప్రచారానికి బలం చేకూరుతున్నది.

ఆంగ్ బెంగ్ సెంగ్‌పై వచ్చిన ఆరోపణలేమిటి? వాటితో ఈశ్వరన్‌కు ఉన్న సంబంధమేమిటి? అసలు ఈశ్వరన్‌ను పట్టడానికే ఆంగ్‌ను ఎరగా వేశారా? ఈశ్వరన్‌పై జరగనున్న దర్యాప్తు ఎక్కడికి వెళ్తుంది? ఆ దర్యాప్తుకు అమరావతి తీగ తగులుతుందా లేదా? తగిలితే చంద్రబాబు భవిష్యత్తేమిటి? వగైరా ప్రశ్నలకు త్వరలోనే సమాధానం దొరకవచ్చు. సింగపూర్ దర్యాప్తులో అమరావతి కోణం తగిలినా తగలకపోయినా, ఈ ప్రాజెక్టులో లక్షల కోట్లు ఆర్జించాలనుకున్న చంద్రబాబు కల మాత్రం కరిగిపోయినట్టే భావించాలి. అంతేకాదు, వచ్చే ఎన్నికల్లో జగన్ సర్కార్‌ను ఎదుర్కోవడానికి చంద్రబాబు దగ్గర పనికొచ్చే అస్త్రాలేమీ లేవు. అమరావతినీ, రాజధానినీ ఒక మిడిల్‌క్లాస్ సెంటిమెంట్‌గా మార్చి రంగంలో నిలబడేందుకు బాబు దళం ఆపసోపాలు పడుతున్నది. సింగపూర్ దర్యాప్తులో అమరావతి తీగ తగిలితే, అంతర్జాతీయ స్థాయిలో వివాదాస్పదమైతే సెంటిమెంట్ పప్పులుడకవు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షం పరిస్థితి దయనీయంగా తయారైంది. ఎదురుదెబ్బలు వరసగా తగులుతున్నాయి. అధికార వైసీపీ కులమతాలకు అతీతంగా పేద, మధ్యతరగతి వర్గాల్లో గణనీయంగా బలపడింది. ఇటీవల జరిగిన రెండు మూడు సర్వేలు ఈ విషయాన్ని నిర్ధారించాయి. వైసీపీ ఓటింగ్ బలం 51 నుంచి 55 శాతం వరకు ఉంటుందని ఆ సర్వేలు ప్రకటించాయి. నిజానికి సర్వేలు కూడా అవసరం లేదు. పేదలు – పెత్తందార్ల ప్రయోజనాల నడుమ విభజన రేఖ ఏర్పడింది. ప్రతిపక్షం పేదల వ్యతిరేక వైఖరిని బహిరంగంగానే తీసుకుంటున్నది. ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా మారిన వలంటీర్ వ్యవస్థను, గ్రామ సచివాలయాలను రద్దు చేయాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్నది. పేద పిల్లలకు ఇంగ్లిష మీడియంలో పాఠాలు చెప్పొద్దని అభాసుపాలైంది. ప్రాణాంతకమైన మద్యం ధరలు తగ్గించాలని కోరుతున్నది. పేదలకు ఇళ్లు కట్టించడంపై కోర్టులకెక్కుతున్నది. దశాబ్దాల తర్వాత వ్యవసాయ కూలీలకు భూపంపిణీ చేయతలపెడితే హర్షించలేకపోతున్నది. ఆరోగ్య విప్లవంపై అవాకులు పేలుతున్నది. ఈ తరహా ఆత్మహత్యాసదృశ వైఖరితో ప్రతిపక్షం తనను తాను హననం చేసుకుంటున్నది. ముప్పాతిక శాతం ప్రజల హృదయాల నుంచి వెలివేతకు గురవుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షం పరిస్థితి దయనీయంగా తయారైంది. ఎదురుదెబ్బలు వరసగా తగులుతున్నాయి. అధికార వైసీపీ కులమతాలకు అతీతంగా పేద, మధ్యతరగతి వర్గాల్లో గణనీయంగా బలపడింది. ఇటీవల జరిగిన రెండు మూడు సర్వేలు ఈ విషయాన్ని నిర్ధారించాయి. వైసీపీ ఓటింగ్ బలం 51 నుంచి 55 శాతం వరకు ఉంటుందని ఆ సర్వేలు ప్రకటించాయి. నిజానికి సర్వేలు కూడా అవసరం లేదు. పేదలు – పెత్తందార్ల ప్రయోజనాల నడుమ విభజన రేఖ ఏర్పడింది. ప్రతిపక్షం పేదల వ్యతిరేక వైఖరిని బహిరంగంగానే తీసుకుంటున్నది. ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా మారిన వలంటీర్ వ్యవస్థను, గ్రామ సచివాలయాలను రద్దు చేయాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్నది. పేద పిల్లలకు ఇంగ్లిషు మీడియంలో పాఠాలు చెప్పొద్దని అభాసుపాలైంది. ప్రాణాంతకమైన మద్యం ధరలు తగ్గించాలని కోరుతున్నది. పేదలకు ఇళ్లు కట్టించడంపై కోర్టులకెక్కుతున్నది. దశాబ్దాల తర్వాత వ్యవసాయ కూలీలకు భూపంపిణీ చేయతలపెడితే హర్షించలేకపోతున్నది. ఆరోగ్య విప్లవంపై అవాకులు పేలుతున్నది. ఈ తరహా ఆత్మహత్యాసదృశ వైఖరితో ప్రతిపక్షం తనను తాను హననం చేసుకుంటున్నది. ముప్పాతిక శాతం ప్రజల హృదయాల నుంచి వెలివేతకు గురవుతున్నది.

మరోపక్క తెలుగుదేశం పార్టీకీ, చంద్రబాబుకూ గురుతుల్యునిగా, రక్షకునిగా నిలబడుతున్న రామోజీ పాపభాండం బద్దలైంది. 'మార్గదర్శి' పేరుతో చేసిన చట్టవిరుద్ధ నిర్వాకం మెడకు చుట్టుకుంటున్నది. ముదివయసు విచక్షణను కోల్పోయింది. అడ్డగోలు రాతలతో యెల్లో మీడియా విశ్వసనీయతను జారవిడుచుకున్నది. రెండు వారాలకే వారాహి యాత్ర రోత పుట్టించింది. నటుడి మనోధృతిపై జనంలో శంక మొదలైంది. ఒక ప్రయోగం నిష్ఫలమైంది. ఇప్పుడు బాబు కూటమికి ఎటుచూస్తే అటు చీకటి. పటు నిరాశ. అన్నీ దుశ్శకునములే! కొసరుగా ఇప్పుడీ సింగపూర్ పీడకల!!

vardhelli1959@gmail.com

ఆది నుంచి ఫిరాయింపులే!

సందర్భం



జిల్లా గోవర్ధన్

1958 నాటి సంగతి; పూనా(ఇప్పుడు పుణె) సిటీ, 'బృహన్ మహారాష్ట్ర కాలేజీ ఆఫ్ కామర్స్'లో స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇరు ప్యానల్ అభ్యర్థులు చివరి రోజు రాత్రి తమ తమ విజయావకాశాలను బేరీజు వేసుకున్నారు. ఓటమిని శంకించిన ఓ గ్రూప్ లీడర్ ఒక పథకం వేశాడు. ఆ రోజు మధ్య రాత్రి, ఆయన ఓ నలుగురు మిత్రులతో హాస్టల్ గదుల్లో నిద్రిస్తున్న కొందరు రైవల్ గ్రూప్ విద్యార్థులను నిద్ర లేపి తమ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా బతిమాలాడు. బదులుగా, తన టీం గెలిచిన వెంటనే కాలేజీ యాజమాన్యంతో సంప్రదించి వారి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చాడు. తెల్లవారే వరకు ఈ ప్రచారం నడిచింది. మరుసటి రోజు జరిగిన ఎన్నికల్లో ఆయన టీం గెలిచింది. ఆ టీమ్ లీడర్ మరెవరో కాదు– శరద్ చంద్ర గోవిందరావ్ పవార్.



కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన శరద్ రావ్ నేరుగా యూత్ కాంగ్రెస్ కార్యకర్త అయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎదిగి, తన 27వ ఏట (1967లో) ఎమ్మెల్యేగా ఎన్నికై వైబీ చవాన్ ఆశీస్సులతో మొదటిసారి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి (1972) కూడా అయ్యారు. 1977 లోక్ సభ ఎన్నికలలో జనతా పార్టీ ప్రభంజనంతో కేంద్రంలో కాంగ్రెస్ అధికారం కోల్పోవటమే కాక, నిలువునా చీలి రెడ్డి కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్ (1978)గా ఏర్పడ్డాయి. ఆ తర్వాత 1978లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మెజారిటీ సాధించక పోవటంతో, రెండు కాంగ్రెస్ పార్టీలూ కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. వసంత్ దాదా పాటిల్ (రెడ్డి కాంగ్రెస్) ముఖ్య మంత్రి అయ్యారు. శరద్ పవార్ రెవెన్యూ మంత్రిగా ఆయన క్యాబినెట్‌లో చేరారు. కొన్ని రోజులకే, జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర శేఖర్ (మాజీ కాంగ్రెస్ యంగ్ టర్క్ లీడర్) స్నేహాన్ని ఆసరా చేసుకుని, యంగ్ పవార్ కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీని వీడి, ప్రతిపక్ష జనతా పార్టీ మద్దతుతో తన 38వ ఏట (జూలై, 1978) ముఖ్య మంత్రి పీఠాన్ని కైవసం చేసుకున్నారు. తెల్లబోవటం కాకలు తీరిన రాష్ట్ర కాంగ్రెస్ నేతల వంతైంది. ఇందిరా గాంధీ 1980లో కేంద్రంలో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో శరద్ పవార్ సీఎం పదవి కోల్పోయారు. ఆ తర్వాత 'కాంగ్రెస్ (సెక్యులర్)' పేరుతో కొంత కాలం ప్రాంతీయ పార్టీ నడిపించారు పవార్ సాబ్. ఇందిరాజీ హత్య తరువాత రాజీవ్ గాంధీ పవార్‌ను, తన పార్టీ బలగంతో తిరిగి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. 1988 జూన్‌లో శరద్ పవార్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు.

1991లో నాగపూర్ అసెంబ్లీ సమావేశాల్లో, శివసేన పార్టీ అంతర్గత కుమ్ములాటను గమనించి, ఆ పార్టీ ఓబీసీ నేత ఛగన్ భుజబల్, మరో 16 మంది శివ సేన ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ తీర్థం ఇప్పించారు సీఎం పవార్. ఆయన పర్యవేక్షణలో అలా శివసేన నుండి మొదటిసారిగా 'వలసలు' ప్రారంభమయ్యాయి. ఇక పదేళ్ల అనంతరం (2001) కొంతమంది పార్టీ నాయకులను తీసుకొని కాంగ్రెస్‌కు మరోసారి తిలోదకాలు ఇచ్చి, 'నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ' (ఎన్సీపీ)ని స్థాపించారు.

1989 నుండి మూడు దశాబ్దాల వరకు హిందూత్వ భావజాలం పులుముకున్న శివసేన – భారతీయ జనతాపార్టీలు ప్రతీ ఎన్నికలోనూ కలిసే పోటీ చేశాయి. 1995–2000 ఈ కూటమి ప్రభుత్వాన్నీ ఏర్పాటు చేసింది. ఇక 2019 ఎన్నికల్లో ఈ కూటమి 161 సీట్లు గెలవటంతో సునాయాసంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సింది, కాని అది కుదర్లేదు. కారణం, ముఖ్యమంత్రి పదవి తమకే చెందాలని 56 సీట్లు గెలుచుకున్న శివసేన మారాం చేయడమే. ఇంతలో ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్, తన బాబాయి సీనియర్ పవార్‌ను కాదని భాజపాతో చేతులు కలిపారు. ఫలితంగా భాజపా నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం, అజిత్ డిప్యూటీ సీఎంగా ప్రభుత్వం ఏర్పడింది. తనను విడిచి వెళ్లిపోయిన ఎమ్మెల్యేలను పవార్ సాహెబ్ చాకచక్యంగా తిరిగి తన గూటిలోకి చేర్చుకోవటంతో అజిత్ పవార్ పాచిక పారలేదు. ఇక సంఖ్యా బలం కోల్పోయిన ఈ కొత్త ప్రభుత్వం, 60 గంటల్లోనే (26.11.2019న) పడిపోవటం విశేషం.

ఆ తర్వాత శరద్ పవార్ రంగంలోకి దిగి, తనదైన శైలిలో చకచకా పావులు కదిలించారు. 'మహా వికాస్ అఘాడి' పేరుతో శివసేన (56), ఎన్సీపీ (54), కాంగ్రెస్ (44) కూటమిని ఏర్పాటు చేసి, శివసేన కోరిక మేరకే ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రిగా (28.11.2019) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీంతో 105 స్థానాలు గెలిచిన భాజపా ప్రతిపక్షానికి పరిమితం అయ్యింది. దిగ్భ్రాంతికి గురైన భాజాపా తనతో శివసేనకు ఉన్న మూడు పదుల దోస్తీని తుంచిన శరద్ పవార్‌తో పాటు, శివసేన అధినాయకుడు ఉద్ధవ్‌కూ గుణపాఠం నేర్పాలని పకడ్బందీగా ప్లాన్ చేసింది.

45 ఏళ్ల క్రితం పవార్ రచించిన రాజకీయ స్క్రిప్ట్‌నే ఆదర్శంగా తీసుకొని 2022 జూన్‌లో ఏక్‌నాథ్ శిందేని ఉపయోగించి శివసేననూ, 2023 జూలైలో అజిత్ పవార్‌ను ఉపయోగించి ఎన్సీపీని... చీల్చి కొత్త ప్రభుత్వాల ఏర్పాటును దిగ్విజయంగా పూర్తి చేసి 'టిట్ ఫర్ టాట్' అంది భారతీయ జనతా పార్టీ. ఔను మరి, మహారాష్ట్రలో ప్రస్తుతం ఈ రెండు ప్రాంతీయ పార్టీలు (శివసేన, ఎన్సీపీ) సంస్థాపరంగా చెదిరి, కోలుకోలేని స్థితిలో, తెరచాప తెగిన నావలా మారాయి.

చివరిగా, క్యాన్సర్ జబ్బుకు 'షికార్' అయినప్పటికీ, 83 ఏళ్ల సీనియర్ నేత శరద్ చంద్ర పవార్, 'నా టైర్డ్ హు, నా రిటైర్డ్ హు' అంటూ, ధీమాగా సానుభూతి కోసం (ఓటు బ్యాంకు), రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఇప్పుడు సుడిగాలి ప్రచారం మొదలు పెట్టారు. తన ఫార్ములా తనకే బెడిసి కొట్టడంతో ఏర్పడ్డ (రాజకీయ) గాయం, మరో వైపు పార్టీ అనుయాయులు తననే పార్టీ అధ్యక్ష పదవి నుండి వెలివేయటంతో ఒంటరి పక్షి అయ్యారు. ఈ సంక్షోభం నుంచి ఆయన ఎలా బయటపడతారో చూడాలి మరి!

(శరద్ పవార్ స్వీయచరిత్ర 'ఆన్ మై టర్మ్స్', వైభవ్ పురంధరే రాసిన 'ది రైజ్ ఆఫ్ ది శివసేన' ఆధారంగా)

వ్యాసకర్త విశ్రాంత పి.ఎఫ్. కమిషనర్ । 9819096949

రాజకీయోద్యమంతోనే...

కారంచేడు మాదిగలపై ఆధిపత్య కుల దురహంకారుల ఊచకోతకు ఈ నెల 17కు ముప్పై ఎనిమిది ఏళ్లు నిండుతాయి. మాదిగలపై, ఇతర దళిత కులాలపై రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం, గ్రామ బహిష్కారాలు, కులవివక్ష, అత్యాచారాలు, ఇప్పటికీ, ఇంకా పెద్దయెత్తున కొనసాగుతూనే ఉన్నాయి. ఉద్యోగాలకు పనికొచ్చే క్వాలిటీ, పోటీ చదువులకు మాదిగలు దూరం చేయబడుతూనే ఉన్నారు.

చరిత్ర పొడవునా రిజర్వేషన్ల అమలులో ఆధిపత్య కులాల ప్రభుత్వాలు తమ బాధ్యతగా, అమలు చేయాల్సిన రిజర్వేషన్లను ఒక 'హక్కు'గా గుర్తించడం లేదు. రిజర్వేషన్లను 'భిక్ష' స్థాయికి దిగజార్చాయి. అపహాస్యం పాలు చేశాయి. సమాజంలో ఎనభై ఐదు శాతంగా ఉన్న బలహీన వర్గాలతో కొత్త రూపాల్లో వెట్టిచాకిరీని ఆధిపత్య కులాల సమాజమూ, దాని ప్రభుత్వాలూ అనేక రూపాల్లో కొనసాగిస్తున్నాయి. అణగారిన కులాల, జాతుల, తెగల వారు తమ రాజకీయ చైతన్యంతోనే తమపై జరుగుతున్న అన్ని రకాల దోపిడీలను నిరోధించుకోగలరు. కోల్పోయిన అన్ని హక్కులను తిరిగి సాధించుకోగలరు. రాజకీయాల్లో చురుకైన పాత్ర, భాగస్వామ్యం ఉంటేనే సాధికారత సిద్ధిస్తుంది.



అందుకు పొలిటికల్ విజన్, పొలిటికల్ ప్రోగ్రామ్, త్యాగపూరితమైన నూతన నాయకత్వం, రాజకీయ సంస్థగా సంఘటితం కావడం జరగాలి. అప్పుడు మాత్రమే సామాజిక వనరుల్లో, అధికారంలో భాగస్వామ్యం సాధించుకోవడం మాదిగలకు సాధ్యం అవుతుంది. నాయకత్వాన్ని గుడ్డిగా నమ్మినందు వల్ల, రాజకీయ కార్యక్రమం లేనందు వల్ల, మాదిగ విద్యావంతులు చురుకుగా, సామాజిక బాధ్యతల్లో లేనందు వల్ల మాదిగ 'దండోరా' ఉద్యమం విఫలమైంది లేదా సాగతీతకు లోనైంది అనే సంగతిని మాదిగలు ఇకనైనా గ్రహించాలి.

దక్షిణ భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో, ముఖ్యంగా ఒక్కొక్క తెలుగు రాష్ట్రంలో, రాష్ట్రానికి సుమారు యాభై లక్షల మందికి పైచిలుకు జనాభాగా ఉన్న 'మాదిగలు', 'చిందు', 'బైండ్ల', 'మోచి', 'మాష్టి', 'సమగర', 'గోసంగి', 'గొడగలి', 'గొడారి' వంటి చర్మకార కులాల జనాభా ఉన్నది. వీరంతా రాష్ట్రం లేదా భాష, సామాజిక స్థితి పునాదిగా ప్రతి రాష్ట్రంలో స్థానిక, స్వీయ రాజకీయ పార్టీని, వ్యవస్థల్ని స్థాపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'నా ఓటే నా సార్వభౌమాధికారం', 'మా ఓట్లే మా అధికారం' అనే రాజకీయ చైతన్యంతో సాగాలి. ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలకు తమ ఓట్లను అప్పగించడానికి బదులుగా, సొంత రాజకీయ దృక్పథంతో, సొంత పార్టీ నిర్మాణం, సొంత రాజకీయ కార్యక్రమం, సొంత నాయకత్వాన్ని నిర్మించుకొని తమపై జరుగుతున్న దోపిడీ, పీడనల్ని మాదిగ చర్మకార కులాల వారు రద్దు చేసుకోవలసిన అవసరం ఉంది.

మాదిగల్లో వేల సంఖ్యలో ఉద్యోగులు, వృత్తి నిపుణులు, రచయితలు, కవులు, గాయకులు, తత్వవేత్తలు, వక్తలు, వనరులు కలిగినవారు, నాయకులు ఉన్నారు. వీరందరి మధ్య రాజకీయ సయోధ్య, సమన్వయం జరగాలి. వీరంతా రాజకీయ ఉద్యమానికి సిద్ధమవ్వాలి. రాజకీయ ప్రతిఘటన ద్వారానే తమపై కొనసాగుతున్న 'కారంచేడు' వంటి దమనకాండలనూ, సామాజిక అన్యాయాలనూ, అత్యాచారాలనూ ఆపుకోగలరు. ఈ రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించడమే కారంచేడు అమరులకు మనమిచ్చే నివాళి!

– కృపాకర్ మాదిగ, రాజకీయ విశ్లేషకుడు – సాంఘిక ఉద్యమ నాయకుడు

(రేపు కారంచేడు మృతవీరుల దినం)

క్లుప్తంగా...

శాస్త్రోక్తంగా సచ్చిదానందేంద్ర ఆరాధనోత్సవం



సచ్చిదానందేంద్ర చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర

సింహాచలం: గురువులు సచ్చిదానందేంద్ర సరస్వతి స్వామి ఆరాధన మహోత్సవాలను విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి రుషికేష్‌లోని శారదా పీఠం ఆశ్రమంలో శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సచ్చిదానందేంద్ర సరస్వతికి చాతుర్మాస్య దీక్షలో ఉన్న పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి పూజలు నిర్వహించారు. విశేషంగా హారతులు ఇచ్చారు. విశాఖ శ్రీశారదా పీఠం గురుపరంపరలో అత్యంత ముఖ్యులు సచ్చిదానందేంద్ర స్వామి అని ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతి తెలిపారు. ఆయన తమకు పరమ గురువులని, ఆయన సమాధి పొందిన రోజును ఆరాధన మహోత్సవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు.

జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ప్లాట్లకు అనూహ్య స్పందన



జగనన్న టౌన్‌షిప్ వివరాలు తెలుసుకుంటున్న ఓ కొనుగోలుదారుడు

పటమట(విజయవాడ తూర్పు): నూజివీడులో నెలకొల్పిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ప్లాట్లకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. విజయవాడ బందర్ రోడ్డులోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో నెరెడ్కో ఆధ్వర్యంలో జరుగుతున్న 10వ ప్రాపర్టీ షోలో ఏపీ సీఆర్‌డీఏ స్టాల్‌కు సందర్శకుల తాకిడి ఎక్కువైంది. ప్రభుత్వ మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్లాట్లు అమ్మకాలు జరపటంతో కొనుగోలుదారులు లే అవుట్ ప్రాముఖ్యతలు తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏపీ సీఆర్‌డీఏ సిబ్బంది ప్లాట్ల సైజు, అక్కడ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై కొనుగోలుదారులకు వివరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీతో ప్లాట్లను ఏపీ సీఆర్‌డీఏ అందిస్తుంది. చదరపు గజం ధర రూ.8,500లకే అందిస్తుండటంతో మధ్య తరగతి ప్రజలు నూజివీడు ఎంఐజీలో ప్లాట్ల కొనుగోలు వైపు మొగ్గు చూపుతున్నారు.

'శ్రీచైతన్య' బీఎస్ రావుకు కన్నీటి వీడ్కోలు



పెనమలూరు: శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బీఎస్ రావుకు శనివారం కన్నీటి వీడ్కోలు పలికారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడప శ్రీచైతన్య క్యాంపస్ నుంచి ప్రత్యేక వాహనంలో ఆయన భౌతికకాయాన్ని బందరు రోడ్డు మీదుగా గోశాల క్యాంపస్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అంతిమ మజిలీలో కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు, శ్రీచైతన్య విద్యాసంస్థల సిబ్బంది, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీఎస్ రావుకు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి నివాళులర్పించారు. గోశాల వ్యవసాయ క్షేత్రంలో బీఎస్‌రావు భౌతిక కాయానికి అంత్యక్రియలు పూర్తి చేశారు.

అమర్‌నాథ్ యాత్రలో తాడేపల్లిగూడెం వాసి మృతి



రఘునాథరావు (ఫైల్)

తాడేపల్లిగూడెం: అమర్‌నాథ్ యాత్రకు వెళ్లిన పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం 17వ వార్డుకు చెందిన తూనుగొంట్ల రఘునాథరావు (40) తీవ్ర అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందినట్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 4న స్నేహితులతో కలిసి వెళ్లారు. 9న దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో అస్వస్థతకు గురయ్యారు. జమ్మూ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అక్కడి నుంచి రఘునాథరావు మృతదేహాన్ని ఇంటికి చేర్చేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ప్రశాంతి చర్యలు చేపట్టారు.

విజయవాడ రైల్వే డీఆర్‌ఎంగా నరేంద్ర ఆనందరావు పాటిల్

రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ నూతన డీఆర్‌ఎంగా నరేంద్ర ఆనందరావు పాటిల్ రానున్నారు. ఈ మేరకు శనివారం రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వెస్టర్న్ రైల్వేలో విధులు నిర్వర్తిస్తున్న ఆయన్ను విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ డీఆర్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న షివేంద్రమోహన్‌ను వెయిటింగ్‌లో జాబితాలో పెట్టింది.

'అరటిపండ్లలో ఎర్ర చక్కెరకేళి అరటి వేరయా..' అంటారు పండించే రైతులు, వైద్యనిపుణులు. సాధారణ అరటి కన్నా మిన్నగా అరుదైన పోషకాలు ఉండే ఈ పండును ఆరోగ్యదాయినిగా భావిస్తారు. పండించే రైతుకు నిలకడైన ఆదాయాన్ని అందించే ఈ రకం అరటికి చెన్నై మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. గోదావరి లంకల్లో పండే ఈ రకం అరటి తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ఈ ఎగుమతుల విలువ ఏటా కోట్లలో ఉంటోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం పరిధిలో ఎర్ర చక్కెరకేళి సాగు అధికం. కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం, అలమూరుతో పాటు అయినవిల్లి, అంబాజీపేట మండలాల్లో ఈ రకం పంటను సాగుచేస్తారు. తూర్పు గోదావరి జిల్లా పెరవలి, పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ, తణుకు ప్రాంతాల్లో కూడా ఈ రకం అరటి సాగు ఎక్కువే. ఈ మూడు జిల్లాల్లో సుమారు రెండువేల ఎకరాల్లో ఈ పంట సాగవుతోందని అంచనా. ఎకరాకు 700 నుంచి 800 చెట్ల వరకు పెంచుతారు. అధికంగా గోదావరి లంక భూముల్లో ఈ పంటను సాగుచేస్తారు. ఇక మైదాన ప్రాంతంలోని కొబ్బరి తోటల్లో అంతరపంటగా కూడా వేస్తారు.

- సాక్షి, అమలాపురం



కోనసీమ నుంచి తమిళ సీమకు..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి చెన్నైకి ఎర్ర చక్కెరకేళి ఎగుమతులు

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 2 వేల ఎకరాల్లో సాగు

రావులపాలెం నుంచి ఏటా రూ.52 కోట్ల ఎగుమతులు

ధర ఘనం

ఎర్ర చక్కెరకేళి అరటిపండుకు మంచి డిమాండ్ ఉంది. దీని గెల ధర ఏడాదిలో సగటున రూ.350 వరకు ఉంటోంది. డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు రూ.400 నుంచి రూ.500 వరకు పలుకుతోంది. ప్రస్తుతం రావులపాలెం మార్కెట్‌లో గెల సైజును బట్టి రూ.200 నుంచి రూ.500 వరకు ధర ఉంది. అప్పుడప్పుడు ధరలు నేల చూపులు చూసినా సీజన్‌లో ఢోకా ఉండదని చెబుతున్నారు. కర్పూరం, చక్కెరకేళి, అమృతపాణి వంటి రకాలతో పోలిస్తే ఎర్ర చక్కెరకేళీకి నిలకడైన ధర ఉంటోంది.

రావులపాలెం కేంద్రంగా..

ఈ మూడు జిల్లాల్లో పండే అరటిపంటను రావులపాలెం మార్కెట్ యార్డు నుంచి ఎగుమతి చేస్తుంటారు. ఇక్కడి నుంచే ఎర్ర చక్కెరకేళి అధికంగా తమిళనాడు, తక్కువ మొత్తంలో కేరళకు ఎగుమతి అవుతోంది. సాధారణంగా ఫిబ్రవరిలో మొదలయ్యే సీజన్ ఆగస్టు వరకు ఉంటుంది. ప్రస్తుతం రోజుకు 6 నుంచి 10 వ్యాన్ల గెలలు ఎగుమతి అవుతున్నాయి. ఒక్కో వ్యాన్‌లో 350 వరకు గెలలుంటాయి. వీటివిలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని అంచనా. ఏటా రూ.52 కోట్ల మేర ఎర్ర చక్కెరకేళి ఎగుమతులు జరుగుతాయి. సీజన్‌లో యార్డు వద్దకు రాకుండా నేరుగా రైతు తోటల వద్ద నుంచే రవాణా చేస్తుంటారు.

పోషకాలు అధికం

ఎర్ర చక్కెరకేళి అరటిలో ఎక్కువగా ఉన్న పొటాషియం ఎంతో మేలు చేస్తుంది. ఈ అరటి శరీరంలో క్యాల్షియం పెంచుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. సాధారణ అరటిపండ్లలో కన్నా దీన్లో పోషకాలు అధికం. ఖనిజాలు, విటమిన్లు, పీచు పదార్థాలు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇతర అరటిపండ్ల కన్నా బీటా కెరోటిన్ అధికం. ఇది గుండె ధమనుల్లో రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. తక్కువ కేలరీలు ఉన్నందున బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారం. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. హిమోగ్లోబిన్ శాతాన్ని గణనీయంగా పెంచుతుంది.

సాగులో ప్రతికూలతలు

ఎర్ర చక్కెరకేళి సాగుకు కొన్ని ప్రతికూలతలున్నాయి. సాధారణ అరటి దిగుబడి ఎనిమిది నెలలకే మొదలవుతుంది. ఇది ఏడాదిన్నర సమయం పడుతుంది. కార్శి తోటగా సాగుచేయడం పెద్ద ప్రయోజనకరం కాదు. బలమైన పోషకాలున్న నేలలు అవసరం. ఇతర అరటి రకాల కన్నా ఎరువులు, పురుగుమందులు అధికంగా వినియోగించాలి. పెట్టుబడి సైతం ఎకరాకు రూ.లక్ష అవుతుంది. చెట్టు ఎత్తు పెరుగుతున్నందున తుపాన్లు, భారీ వర్షాలు, వరదల సమయంలో పడిపోయే ప్రమాదం ఎక్కువ.

తమిళనాడు ఎగుమతులపైనే వ్యాపారం



రావులపాలెం మార్కెట్ యార్డ్‌కు వచ్చే అరటిగెలల్లో 10 శాతం ఎరుపు చక్కెరకేళి అరటి గెలలు ఉంటాయి. ఇవి ఎక్కువగా తమిళనాడుకు, తక్కువగా కేరళకు ఎగుమతి అవుతాయి. స్థానికంగా కొనుగోలు చేయడం చాలా తక్కువ. తమిళనాడు మార్కెట్‌పైనే ఇక్కడ వ్యాపారం ఆధారపడి ఉంటోంది. కానీ దీనికి నిలకడైన ధర మాత్రం దక్కుతోంది.

– కోనాల చంద్రశేఖరరెడ్డి, అరటి వ్యాపారి, రావులపాలెం

పెట్టుబడి అధికం



ఎర్ర చక్కెరకేళి సాగులో పెట్టుబడి అధికం. ఇతర అరటి రకాల సాగు కన్నా ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు అధికం. పంట కాలం కూడా ఎక్కువ. ఒకసారి మాత్రమే మంచి దిగుబడి వస్తుంది. కార్శి పంట దిగుబడి పెద్దగా రానందున గిట్టుబాటు కాదు. కానీ ధర మాత్రం లాభసాటిగా ఉంటోంది. మంచి దిగుబడి వచ్చి, రికార్డుస్థాయి ధర ఉన్నప్పుడు మాత్రం ఎకరాకు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు లాభం వస్తోంది.

– పెదపూడి బాపిరాజు, రైతు, వాడపాలెం, కొత్తపేట మండలం

ఆరోగ్యానికి ఎంతో మేలు

ఎరుపు రకం అరటిపండ్లలో చక్కెరకేళి రకంలో ఇతర రకాల అరటిపండ్ల కన్నా వైవిధ్యకరమైన పోషకాలున్నాయని గుర్తించారు. బీటా కెరోటిన్ అనే పిగ్మెంట్ మిగిలిన పండ్ల కన్నా ఎక్కువగా ఉంటుంది. అధికంగా పొటాషియం, విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. రక్తపోటు, ఒబెసిటీ బాధితులకు ఇది మంచిది.

– వద్దాది సురేశ్, ఎండీ జనరల్, వద్దాది ఆస్పత్రి, రాజమహేంద్రవరం

'చాట్ బాట్'తో సెల్‌ఫోన్‌ల రికవరీ

విజయవాడ స్పోర్ట్స్: వివిధ కారణాలతో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు చాట్‌బాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్(డీసీపీ) వి.అజిత సూచించారు. పలు ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుని చాట్ బాట్‌లో ఫిర్యాదు చేసిన పలువురు వ్యక్తుల ఫోన్లను రికవరీ చేసి వారికి శనివారం డీసీపీ అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న వ్యక్తుల కోసం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా గత నెల ఆరో తేదీన కమిషనరేట్‌లో చాట్‌బాట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఇప్పటి వరకు 1,424 ఫిర్యాదులు అందాయని చెప్పారు. సుమారు నెల రోజుల వ్యవధిలోనే రూ.50 లక్షల విలువైన 300 ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ఫిర్యాదుదారులకు అందజేశామన్నారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు 9440627057 నంబర్‌కు వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ చేస్తే వెంటనే గూగుల్ లింక్ పేజీ ఓపెన్ అవుతుందని తెలిపారు. ఆ లింక్‌ను క్లిక్ చేసి దానిలో పోయిన ఫోన్ వివరాలను నమోదు చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫిర్యాదుదారులకు అందిస్తామని వివరించారు. సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సీఐ సత్యానందం పాల్గొన్నారు.

ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించుకుందాం

ఐరాస వేదిక నుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపు



సాక్షి, న్యూఢిల్లీ: ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో.. ముందుకెళ్లినపుడే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి చేరుకోవచ్చని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ (డబ్ల్యూటీవో) ఆధ్వర్యంలో హైలెవల్ పొలిటికల్ ఫోరం (హెచ్‌ఎల్‌పీఎఫ్) వేదికగా జరిగిన సదస్సులో మంత్రి కిషన్ రెడ్డి కీలకోపన్యాసం చేశారు. ఈ సమావేశంలో భారత్ తరపున పాల్గొనడం గర్వంగా ఉందన్నారు.

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ త్వరగా పూర్తి చేయాలి

విజయవాడ ఎయిర్‌పోర్ట్ సలహా కమిటీ చైర్మన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి



మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి. చిత్రంలో ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే వంశీ

విమానాశ్రయం (గన్నవరం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)లో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మచిలీపట్నం ఎంపీ, విమానాశ్రయ సలహా కమిటీ చైర్మన్ వల్లభనేని బాలశౌరి అధికారులకు సూచించారు. బాలశౌరి అధ్యక్షతన శనివారం విమానాశ్రయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ కో–చైర్మన్, విజయవాడ ఎంపీ కేశినేని నాని, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ పి.జాషువా, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనులు, విమాన సర్వీస్‌లు, ప్రయాణికుల సదుపాయాలపై చర్చించారు. రూ.427 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతుండడంపై బాలశౌరి అసంతృప్తి వ్యక్తంచేశారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి షార్జాకు వారానికి రెండు విమాన సర్వీస్‌లు నడుపుతున్నారని, ప్రయాణికుల ఆదరణ పెరిగిన దృష్ట్యా రోజువారీ సర్వీస్‌లు నడపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పారు. ముంబయి, వారణాసి, శ్రీలంకకు విమాన సర్వీస్‌లు నడపాలని, ఢిల్లీకి సర్వీస్‌లు పెంచాలని కోరనున్నట్లు తెలిపారు. ఆక్వా, వాణిజ్య పంటలు, వ్యాపార ఉత్పత్తుల రవాణా కోసం కార్గో సర్వీస్‌లను పునరుద్ధరించాలన్నారు. చివరి నిమిషంలో ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునే ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా విమానంలో ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని కో–చైర్మన్ కేశినేని నాని సూచించారు. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ప్రాజెక్ట్ జీఎం తాజుద్దీన్ తదితరులు మాట్లాడారు.

గంజాయి సాగును ప్రోత్సహించింది టీడీపీయే

- బాబు వృద్ధ సైకో.. లోకేశ్ పిల్ల సైకో.. పవన్ అసలైన సైకో
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గంజాయి సాగును పెంచి పోషించింది టీడీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గంజాయి సాగును ఇండస్ట్రీగా నడిపింది చంద్రబాబు, లోకేశ్‌లేనని గుర్తు చేశారు. దొంగే దొంగా దొంగా అన్నట్టు ఇప్పుడు లోకేశ్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని లోకేశ్ గంజాయిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయటమేమిటని నిలదీశారు. టీడీపీ హయాంలో గంజాయి సాగులో ఏపీ నెంబర్ వన్‌గా ఉందనే విషయాన్ని అప్పటి కేబినెట్ మంత్రులే చెప్పారన్నారు. దేశానికే ఏపీ నుంచి గంజాయి సప్లై చేస్తున్నామని గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు చెప్పిన మాటలే ఇందుకు సాక్ష్యమన్నారు. వారిద్దరూ మాట్లాడిన వీడియో క్లిప్పింగ్‌లను మంత్రి రమేశ్ ఈ సందర్భంగా చూపించారు. ఈ విషయాల్ని దాచి లోకేశ్ గంజాయిపై గవర్నర్‌ని కలుస్తారా, సిగ్గుమాలిన రాజకీయ కుట్రల బతుకులు ఇంకెంత కాలం, ఎప్పుడూ ఇలాగే బతికేస్తారా అని నిలదీశారు. గంజాయి పేరుతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తారా? పక్క రాష్ట్రంలో ఉంటూ ఏపీ ప్రజలపై కుట్రలా? ఇలా ఎంత కాలం చేస్తారని ప్రశ్నించారు. గంజాయి మత్తులో బాబు, పవన్, లోకేశ్ అనే ఆ ముగ్గురు సైకోలు రోజూ ఊగుతున్నారని, బాబు వృద్ధ సైకో అని, లోకేశ్ పిల్ల సైకో అని.. పవన్ అసలైన సైకో అని మండిపడ్డారు. అందుకే తాగి ఊగుతూ ఊరూరా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు.

సైతాన్ బాబు.. పిల్ల పిశాచి లోకేశ్.. భూతం పవన్ కళ్యాణ్

ఏపీకి పట్టిన ముగ్గురు దరిద్రులే ఈ సైకోలని మంత్రి రమేశ్ ఎద్దేవా చేశారు. వీరిలో సైతాన్‌గా చంద్రబాబు.. పిల్ల పిశాచి లోకేశ్.. భూతంలా మారిన పవన్‌కళ్యాణ్ అని పిల్లోడిని అడిగినా చెబుతారన్నారు.

బుట్టాయిగూడెంలో తమ్ముళ్ల పరువు పాయే

- బుట్టాయిగూడెంలో టీడీపీ అత్యుత్సాహం
- పాత విద్యుత్ బిల్లుతో రోడ్డుపై బైఠాయింపు
- ప్రభుత్వంపై బురద జల్లబోయి బోర్లాపడ్డ వైనం



గురువారం రాత్రి రాంబాబు ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న మద్దిపాటి వెంకట్రాజు, టీడీపీ శ్రేణులు

ద్వారకా తిరుమల: రాష్ట్ర ప్రభుత్వంపై బురద చిమ్మాలన్న దురుద్దేశంతో లేనిది ఉన్నట్టు చూపించేందుకు ప్రయత్నాలు చేసిన టీడీపీ నాయకుడు చివరికి భంగపడ్డారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం బుట్టాయిగూడెంలో జరిగిన ఈ ఘటన వివరాలున్నాయి.. బుట్టాయిగూడేనికి చెందిన నోముల రాంబాబు పూరి గుడిసెకు 2021 అక్టోబర్ నుంచి 2022 నవంబర్ వరకు (13 నెలలకు) రూ.26,660 విద్యుత్ బిల్లు వచ్చింది. అతను అధికారులను సంప్రదించగా, అంత బిల్లు రావడానికి మీటరు జంప్ అవడమే కారణమని తెలుసుకున్నారు. 2022 నవంబర్ 30న రూ.16,840 బిల్లును మినహాయించి, మిగిలిన రూ.9,820 చెల్లించాలని సూచించారు. పైగా, రాంబాబుకు ఎస్సీ కోటాలో ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ ఇస్తోంది. అప్పటి నుంచి అతడికి నెలకు రూ.28 మాత్రమే బిల్లు వస్తోంది. అయితే రాంబాబు పాత బకాయితో పాటు ఆ తర్వాతి నెలల బిల్లులు కూడా చెల్లించలేదు. అతని బకాయి రూ.10,150కు చేరింది. దీంతో అధికారులు నెల క్రితం అతని ఇంటి విద్యుత్ కనెక్షన్ తొలగించారు. రాంబాబు ఈ నెల 7న రూ.2 వేలు మాత్రమే చెల్లించాడు. అయితే అధికారులు మొత్తం బిల్లు చెల్లించాలని సూచించారు. గోపాలపురం టీడీపీ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకట్రాజు పార్టీ కార్యక్రమంలో భాగంగా గురువారం అక్కడికి వచ్చారు. ఆయనకు రాంబాబు పాత బిల్లు చూపాడు. వెంటనే ఆయన పాత బిల్లు పట్టుకొని పూరి గుడిసెకు వేలల్లో బిల్లు వచ్చిందంటూ రోడ్డుపై బైఠాయించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నోటికొచ్చిన ఆరోపణలు చేశారు. చివరకు అది పాత బిల్లని తేలడంతో నాలుక్కరుచుకున్నారు.



టీడీపీ నేత మద్దిపాటి వెంకట్రాజు చూపిన పాత బిల్లు ఇదే

ప్రతి నెలా ఎస్సీ సబ్సిడీ వస్తోంది

ప్రభుత్వం గతేడాది డిసెంబర్ రెండో తేదీ నుంచి రాంబాబుకు ఎస్సీ కోటాలో ప్రతి నెలా విద్యుత్ సబ్సిడీ ఇస్తోందని, అతనికి నెలకు రూ.28 మాత్రమే బిల్లు వస్తోందని భీమడోలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాలకృష్ణ తెలిపారు. పాత బిల్లు బకాయికి సంబంధించి రాంబాబు శనివారం మరో రూ.500 చెల్లించాడని, దాంతో అతడి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని వివరించారు. బిల్లు నెలకు రూ.26,660 వచ్చిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు.

ఆర్సీహెచ్‌తో గర్భిణుల అభా ఐడీ మ్యాపింగ్



ఆరోగ్య రికార్డులు డిజిటలైజేషన్‌లో భాగంగా వైద్యశాఖ చర్యలు

- ఇప్పటివరకు 5.09 లక్షల మంది గర్భిణుల ఐడీలకు మ్యాపింగ్
- గర్భిణికి ప్రసవం ముందు, ఆ తర్వాత వైద్య సేవలన్నీ డిజిటలైజేషన్
- వైద్య పరీక్షలు, టీకాల వివరాలన్నీ ఆర్సీహెచ్ పోర్టల్‌లో నమోదు
- చిన్నారుల టీకా వివరాలూ ఆన్‌లైన్

గర్భిణులు, బాలింతలు, పుట్టిన బిడ్డలకు అందించేవైద్య సేవలన్నింటినీ డిజిటలైజేషన్ చేయడానికి వైద్య శాఖ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గర్భిణుల ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ అకౌంట్ (అభా)ను రీప్రొడక్టివ్, చైల్డ్ హెల్త్ (ఆర్సీహెచ్) పోర్టల్‌తో మ్యాపింగ్ చేస్తోంది. – సాక్షి, అమరావతి

రాష్ట్రంలో 2022–23లో 8.71 లక్షలు, 2023–24లో ఇప్పటి వరకు 2.34 లక్షల మంది గర్భిణులు ఆర్సీహెచ్ పోర్టల్‌లో రిజిస్టర్ అయ్యారు. ప్రతి గర్భిణికి ప్రత్యేక రిజిస్ట్రేషన్ ఐడీ ఉంటుంది. అభా నంబర్‌ను ఈ ఐడీతో అనుసంధానిస్తున్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా 5.09 లక్షల మంది గర్భిణుల అభా ఐడీలను ఆర్సీహెచ్‌తో అనుసంధానించారు. మరో 5.95 లక్షల మంది ఐడీల అనుసంధానం కొనసాగుతోంది. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 70 శాతం గర్భిణుల మ్యాపింగ్ పూర్తయింది. తూర్పు గోదావరిలో 68.71 శాతం, అనకాపల్లిలో 59.25 శాతం మ్యాపింగ్ చేశారు. ఆర్సీహెచ్ పోర్టల్‌తో అభాను మ్యాపింగ్ చేస్తే గర్భం దాల్చిన నాటి నుంచి ఆ మహిళకు అందుతున్న వైద్య సేవలు, పరీక్షలు, టీకాల వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆర్సీహెచ్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. అవన్నీ అభాలో నిక్షిప్తం అవుతాయి. ప్రసవానంతరం బాలింత వైద్య పరీక్షల వివరాలు కూడా ఇందులో నమోదవుతాయి. మరోవైపు చిన్నపిల్లలకు సార్వత్రిక టీకాల నమోదు కోసం కోవిన్ తరహాలో యూవిన్ పోర్టల్‌ను కేంద్ర వైద్య శాఖ ప్రారంభించింది. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రకాశం, ఎన్టీఆర్ జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా నడుస్తోంది. ఈ యూవిన్ పోర్టల్‌కు తల్లి అభా ఐడీని మ్యాప్ చేయడం ద్వారా చిన్నారుల టీకా వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నారు. దీనిద్వారా ఎప్పుడైనా సార్వత్రిక వ్యాక్సినేషన్ సర్టిఫికెట్‌ను పొందవచ్చు.

79.95 శాతం మందికి అభా ఐడీ

ప్రజలకు డిజిటల్ వైద్య సేవలపై వైద్య శాఖ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఏబీడీఎం) అమలులో తొలి నుంచి రాష్ట్ర వైద్య శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే ఉత్తమ పనితీరు కనబరుస్తోంది. రాష్ట్రంలో 4.81 కోట్ల మందికి అభా ఐడీ సృష్టించాల్సి ఉంది. ఇప్పటివరకు 3.84 కోట్ల మందికి అంటే.. 79.95 శాతం మందికి వైద్య శాఖ ఐడీలు సృష్టించింది. ఎన్‌సీడీ–సీడీ నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలు ప్రతి ఒక్కరికీ అభా ఐడీ సృష్టిస్తున్నారు. దీంతో పాటు బీపీ, సుగర్, ఇతర వ్యాధులపై స్క్రీనింగ్ నిర్వహిస్తూ ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. టీబీ, డయాలసిస్, సికిల్ సెల్ అనీమియా రోగులకు కేటాయించిన ప్రత్యేక ఐడీలను అభాతో అనుసంధానిస్తున్నారు.

క్లుప్తంగా...

కీలక దిశగా చంద్రయాన్-3



చంద్రయాన్ కక్ష్య దూరాన్ని ఇలా పెంచుతారు

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా)/తిరువనంతపురం/శ్రీహరికోట: విజయవంతంగా రోదసి చేరిన చంద్రయాన్–3 ప్రయోగం 41 రోజుల ముఖ్యమైన ప్రయాణంలో కీలక దశ దిశగా సాగుతోంది. దానికి జత చేసిన థ్రస్టర్లను మండించే ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తలు శనివారం నుంచే మొదలు పెట్టారు. తద్వారా ఉపగ్రహాన్ని భూమి నుంచి కక్ష్య దూరం పెంచే ప్రక్రియ మొదలైంది. అంతిమంగా చంద్రయాన్–3ని ఆగస్టు 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై వీలైనంత సున్నితంగా దించాలన్నది లక్ష్యం. చంద్రయాన్–3ని శుక్రవారం మధ్యాహ్నం ఏపీలోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలో సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) వేదికగా విజయవంతంగా ప్రయోగించడం తెలిసిందే. రోదసిలో దాని ప్రయాణం అద్భుతంగా సాగుతోందని తిరువనంతపురంలోని విక్రం సారాబాయి స్పేస్ సెంటర్ డైరెక్టర్ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్ శనివారం మీడియాకు తెలిపారు. తొలి దశ ప్రయోగం నూటికి నూరు శాతం విజయవంతమైందన్నారు.

ఆజం ఖాన్‌కు మరో కేసులో రెండేళ్ల జైలు



రాంపూర్: 2019 నాటి రెచ్చగొట్టే ప్రసంగం కేసులో సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజం ఖాన్(74)కు రెండేళ్ల జైలు శిక్ష పడింది. ఎంపీ/ఎమ్మెల్యేల కేసులను విచారించే ప్రత్యేక కోర్టు జడ్జి శోభిత్ బన్సల్ శనివారం ఈ మేరకు తీర్పు వెలువరించారు. 2019 లోక్‌సభ ఎన్నికల వేళ మిలక్ కొత్వాలీ ప్రాంతం ఖటనగరియా గ్రామంలో బహిరంగ సభలో చేసిన విద్వేష ప్రసంగం కేసులో ఆజంఖాన్‌కు కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. దాంతో, ఆయన శాసనసభ్యత్వంపై అనర్హత వేటుపడింది. ఆ తీర్పును సెషన్స్ కోర్టు కొట్టివేసింది. పలు కేసుల్లో దోషిగా ఉన్న ఆజంఖాన్ 27 నెలల పాటు జైలులో ఉన్నారు. 2022 మేలో సుప్రీం కోర్టు ఆజం ఖాన్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

నాటో నాటో.. ఎప్పుడో ఎప్పుడో!



ఎస్.రాజమహేంద్రారెడ్డి

నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సభ్య దేశాల సమావేశం ఉక్రెయిన్ ఆశలపై నీళ్లు చల్లింది. నాటో.. నాటో అంటూ కలవరించిన ఉక్రెయిన్ ఇప్పుడు నాటు.. నాటు అనక తప్పడం లేదు. గతేడాది మాడ్రిడ్‌లో జరిగిన సమావేశం అనంతరం స్వీడన్, ఫిన్లండ్‌లను కూటమిలో చేర్చుకుంటున్నట్టు నాటో ప్రకటించింది. ఆ రెండు దేశాలు జూలై 11, 12 తేదీల్లో లిథువేనియాలో జరిగిన సమావేశాలకు కూడా హాజరయ్యాయి. ఇదే బాటలో నాటో కూటమి తమను కూడా అక్కున చేర్చుకుంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆశించారు. కానీ ఆయన అనుకున్నదొకటైతే జరిగింది మరొకటి! ఉక్రెయిన్ భవిష్యత్తు తమతోనే ముడిపడి ఉంటుందని సమావేశం చివరి రోజు నాటో పేరుకు ఒక ప్రకటన చేసినా, ఆ భవిష్యత్తు ఎప్పుడు ఆరంభమవుతుందో మాత్రం స్పష్టం చేయలేదు. దాదాపు 500 రోజులకు పైగా రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు ఆయుధ సామగ్రితో పాటు యుద్ధ ట్యాంకులు, ఫైటర్ జెట్‌లను సమకూరుస్తూ అండగా ఉన్నప్పటికీ, ఆ సాయం వెనక ఆయా దేశాల ఊగిసలాట ధోరణి జెలెన్‌స్కీని కలవరపరుస్తూనే వస్తోంది. ప్రతిదానికీ చేతులు జోడించి ఎదురు చూడాల్సి రావడం ఆయనకు మింగుడు పడటం లేదు. నాటో కూటమిలోకి ప్రవేశం దక్కితే ఈ అవస్థ ఉండదన్నది జెలెన్‌స్కీ ఆలోచన. నిజానికి నాటోలో చేరితే ఉక్రెయిన్ రక్షణ బాధ్యతను కూటమి దేశాలన్నీ సంయుక్తంగా మోయాల్సి ఉంటుంది. ఉక్రెయిన్ భవితవ్యాన్ని, రష్యాతో జరుగుతున్న యుద్ధ గమనాన్ని శాసించే నాటో సభ్యత్వ వ్యవహారంలో నిజానికి ఏం జరిగింది? ఉక్రెయిన్‌కు సభ్యత్వమిచ్చేందుకు ఎందుకు నాటో పచ్చజెండా ఊపలేదు? అసలు జెలెన్‌స్కీ ఆశించిందేమిటి? వివరాల్లోకి వెళ్దాం...

సభ్యత్వంపై ఉక్రెయిన్‌ను ఊరిస్తున్న నాటో

రష్యాతో యుద్ధం ముగిసేదాకా ఇంతే!

తెలిసీ తెలివిగా తన్లాడుతున్న జెలెన్‌స్కీ

జెలెన్‌స్కీ ఏం ఆశిస్తున్నదీ సుస్పష్టం. గత సెప్టెంబరుకు ముందు ఇదే విషయంపై ఆయన మాట్లాడుతూ, నాటోలో ఉక్రెయిన్‌కు సభ్యత్వం కావాలన్న తన అభ్యర్థనను 2023 జూలైలో లిథువేనియాలో జరిగే కూటమి సమావేశంలో వ్యక్తం చేస్తానని అన్నారు. కానీ ఈ వ్యాఖ్యల్లో మొక్కుబడితనమే తప్ప గాఢమైన కోరికేమీ ధ్వనించలేదు. ఉక్రెయిన్ ప్రాంతాలైన లుహాన్స్క్, డొనెట్స్క్, ఖెర్సన్, జపోరిజియాలను తమ భూభాగాలుగా గుర్తిస్తున్నట్టు రష్యా

అనుకున్నదొక్కటి...

అధ్యక్షుడు పుతిన్ గత సెప్టెంబరులో ప్రకటించగానే జెలెన్‌స్కీ స్వరం మారిపోయింది. నాటోలో తమకు పూర్తి సభ్యత్వమిచ్చే అంశాన్ని ఆగమేఘాల మీద పరిశీలించాల్సిందిగా జెలెన్‌స్కీ అభ్యర్థించడం మొదలెట్టారు. అంటే నాటో సభ్యత్వాన్ని ఉక్రెయిన్ సీరియస్‌గా ఆశిస్తున్నది కేవలం ఏడాది క్రితం నుంచేనని సుస్పష్టం. నాటో మార్గదర్శకాల ప్రకారం యూరప్‌లోని ఏ దేశమైనా సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. పన్నెండు దేశాల కూటమిగా మొదలైన నాటో సభ్య దేశాల సంఖ్య ఇప్పుడు 32కు పెరిగింది. లిథువేనియాలోని విల్నియస్‌లో జరిగిన నాటో భేటీకి హాజరైన జెలెన్‌స్కీ పనిలో పనిగా లుకిస్కస్ స్క్వేర్‌లో జరిగిన ఓ సభలో తమ అభీష్టాన్ని అక్కడి జనాలతో పంచుకున్నారు. సభా వేదికపై 'ఉక్రెయిన్–నాటో 33' నినాదాన్ని కూడా ప్రదర్శించడం విశేషం.

లుకిస్కస్ స్క్వేర్ సభా వేదికపై ప్రదర్శితమైన 'ఉక్రెయిన్–నాటో 33' బ్యానర్ అక్కడివారి మది దోచినా, ఉక్రెయిన్ మెడలో ఇప్పటికిప్పుడే 'నాటో–33' గుర్తింపు కార్డు పడటం మాత్రం నాటో నేతల్లోనే చాలామందికి అసలు ఇష్టం లేదు. అందుకే 'అప్పుడే కాదం'టూ ఉక్రెయిన్ అభ్యర్థనను సున్నితంగా తిరస్కరించారు. ఒకవైపు



నాటో నేతలకే ఇష్టం లేదు...!


యుద్ధం కొనసాగుతుండగా మరోవైపు ఉక్రెయిన్‌కు సభ్యత్వాన్ని మంజూరు చేస్తే నాటో దేశాలన్నీ రష్యాపై ప్రత్యక్షంగా యుద్ధ బరిలోకి దిగాల్సి వస్తుంది. నాటో నిబంధనల ప్రకారం ఏ సభ్య దేశంపై దాడి జరిగినా కూటమిలోని దేశాలన్నీ సంయుక్తంగా ఎదురు దాడి చేయాల్సి ఉంటుంది. నాటో నిబంధనల్లోని ఆర్టికల్–5 ఈ విషయాన్ని స్పష్టంగా నిర్దేశించింది. నాటో చరిత్రలో ఇప్పటిదాకా ఒకే ఒక్కసారి, అమెరికాపై 9/11 ఉగ్ర దాడులు జరిగినప్పుడు ఈ నిబంధన అమలైంది. ఒకవేళ ఇప్పుడు గనక ఉక్రెయిన్‌కు సభ్యత్వమిస్తే కూటమిలోని మిగతా 32 దేశాలూ రష్యాపై యుద్ధానికి దిగాల్సి వస్తుంది. 'నాటో దేశాల భూభాగంలో ఒక్క అంగుళం కూడా వదులుకోవడానికి మేం సిద్ధంగా లేం. ఇప్పుడు యుద్ధం నడిమధ్యలో ఉంటే తలపడటానికి సిద్ధంగా ఉన్నాం. అసలు ఆ మాటకొస్తే ఇప్పుడు మేమంతా రష్యాతో యుద్ధం చేస్తున్నట్టే లెక్క' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించడం గమనార్హం. నాటో కూటమి తమ సభ్య దేశాల పట్ల ఎంతటి అంకితభావంతో ఉంటుందో బైడెన్ ఈ వ్యాఖ్యలతో ప్రపంచానికి చాటారు. అయితే బైడెన్ వ్యాఖ్య వెనక అసలు ఉద్దేశాన్ని బ్రిటన్ రక్షణ మంత్రి బెన్ వాలెస్ కుండబద్దలు కొట్టారు. 'ప్రస్తుతం యుద్ధం మధ్యలో ఉన్న దేశాన్ని ఇప్పటికిప్పుడు కూటమిలోకి ఆహ్వానించలేం. అలా చేయడం మొత్తం కూటమినీ యుద్ధభూమిలోకి లాగడమే అవుతుంది'' అంటూ అసలు విషయం చెప్పకనే చెప్పారు. యుద్ధం ముగిశాక గెలుపోటములతో నిమిత్తం లేకుండా వీలైనంత త్వరగా ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ సభ్యత్వానికి నాటో ఇలా సూత్రప్రాయంగా అంగీకరించినా అధికార ముద్ర ఎప్పుడు పడుతుందో చెప్పలేం. యుద్ధం ముగిసేదాకా ఉక్రెయిన్‌కు నాటో మోక్షం లేదని స్పష్టంగా తెలిసిపోతున్నా, యుద్ధం ఎప్పుడు ముగుస్తుందనేది మాత్రం అస్పష్టం!

జెలెన్‌స్కీకీ ముందే తెలుసు...!

యుద్ధం జరుగుతుండగా నాటో సభ్యత్వం రావడం కల్లేనని జెలెన్‌స్కీకీ తెలుసు. అయితే రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ఆయన పదేపదే నాటో సభ్యత్వం కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. 'యుద్ధం జరుగుతుండగా నాటో సభ్యత్వం మాటే ఉండదు. మాకది ఇష్టం లేక కాదు, కానీ అసాధ్యం' అని జెలెన్‌స్కీ ఐదారు నెలల క్రితం కీవ్‌లో తన మనసులో మాటను సుస్పష్టంగా చెప్పారు. అయితే యుద్ధం ముగిసిన వెంటనే నాటో సభ్యత్వం లభించేలా ఓ రోడ్‌మ్యాప్‌ను ఖరారు చేసుకోవడానికే పదేపదే ఇలా సభ్యత్వం కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నారు. సభ్యత్వంపై ఎటూ తేల్చని నాటో కనీసం ఆ దిశగా ఎలాంటి కార్యాచరణనూ ప్రకటించకపోవడం ఉక్రెయిన్ అధ్యక్షుడిని నిరాశకు గురి చేసింది. ఇది ఒకరకంగా ఉక్రెయిన్‌ను అగమ్యగోచరమైన పరిస్థితిలోకి నెట్టిందనే భావించాలి. ఉక్రెయిన్ ఉక్రెయిన్‌గా నిలవాలంటే యుద్ధాన్ని గెలవాలి, లేదా రష్యాతో సంధి కుదుర్చుకోవాలి. ఈ రెండు పరిస్థితుల్లోనే ఉక్రెయిన్ నాటోలో చేరగలుగుతుంది. ఓడిపోతే ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగంగా మారిపోతుంది. అప్పుడిక దానికి నాటో ప్రస్తావన అవసరమే లేకుండా పోతుంది. గెలుపోటములను కాలమే నిర్ణయిస్తుంది. కానీ ఇప్పటిదాకా 'అయితే గియితే'లో ఉన్న నాటో సభ్యత్వ అంశం 'ఆ సుదినం ఎప్పుడు' అనేదాకా అయితే వచ్చింది. ప్రస్తుతానికి ఉక్రెయిన్‌కు ఊరటనిచ్చే విషయం ఇదొక్కటే. యుద్ధం త్వరలో ఓ కొలిక్కి వచ్చి ఉక్రెయిన్‌కు నాటో తలుపులు తెరుకోవాలని కోరుకుందాం! తెరుచుకుంటాయనే ఆశిద్దాం!!

ఉక్రెయిన్‌లో దక్షిణ కొరియా అధ్యక్షుడు

కీవ్: రష్యా దురాక్రమణకు లోనైన తమ భూభాగాలను తిరిగి దక్కించుకునేందుకు సర్వం ఒడ్డుతున్న ఉక్రెయిన్‌కు మద్దతు పలుకుతున్న దేశాల సంఖ్య పెరుగుతుంది. శనివారం దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ ఇయోల్ ఉక్రెయిన్‌లో పర్యటించారు. నాటో భేటీ కోసం లిథువేనియాకు వచ్చిన యూన్ సతీసమేతంగా ఉక్రెయిన్ వెళ్లారు. ఉక్రెయిన్ సేనల తీవ్ర ప్రతిఘటనలతో వెనుతిరుగుతూ రష్యా మూకలు సృష్టించిన నరమేధానికి సాక్షిగా నిలిచిన బుచా, ఇర్పిన్ నగరాల్లోని ఘటనాస్థలాలను యూన్ సందర్శించి మృతులకు నివాళులర్పించారు. యుద్ధంలో తలమునకలైన ఉక్రెయిన్‌కు మానవీయ, ఆర్థికసాయం అందిస్తూ ద.కొరియా తనవంతు చేయూతనందిస్తోంది. కానీ ఆయుధసాయం మాత్రం చేయట్లేదు. యుద్ధంలో మునిగిన దేశాలకు ఆయుధాలు అందించకూడదనే తన దీర్ఘకాలిక విధానాన్ని ద.కొరియా ఇంకా కొనసాగిస్తోంది. అయితే మందుపాతరలను గుర్తించి నిర్వీర్యంచేసే ఉపకరణాలు, అంబులెన్సులు, సైనికయేతర వస్తువులను మాత్రం అందించేందుకు తమ సమ్మతి తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ యూన్ భేటీ అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. యుద్ధ తీవ్రంకాకుండా ఆపగలిగే పరిష్కార మార్గాలను అన్వేషించాలని నిర్ణయించారు.



యూన్, జెలెన్‌స్కీ భేటీ దృశ్యం


ఎమ్మెల్యేల్లో 44% మంది నేరచరితులు

ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా వెల్లడైందన్న ఏడీఆర్

న్యూఢిల్లీ: దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన శాసనసభ్యుల్లో సుమారు 44 శాతం మంది నేరచరితులున్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) తేల్చింది. రాష్ట్రాల అసెంబ్లీలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికైన ప్రస్తుత శాసనసభ్యులు ఎన్నికల సంఘానికి స్వయంగా అందజేసిన అఫిడవిట్లను పరిశీలించిన ఏడీఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్(ఎన్ఈడబ్ల్యూ)లు ఈ విషయాన్ని తేల్చాయి. దేశంలోని 28 రాష్ట్రాల అసెంబ్లీలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 4,033 ఎమ్మెల్యేలకు గాను 4,001 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్‌లను పరిశీలించాయి. వీరిలో 1,136 మంది అంటే 28% మందిపై హత్య, హత్యాయత్నం, కిడ్నాప్ తదితర తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయని పేర్కొంది.

'ఫ్రెంచి పరేడ్'కు 'రాఫెల్ పాసు'!

మోదీపై రాహుల్ వాగ్బాణాలు



న్యూఢిల్లీ: రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు ఒప్పందం కోసం ఫ్రాన్స్‌లో పర్యటించడం ద్వారా బాస్టిల్ డే కవాతులో పాల్గొనే అవకాశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సంపాదించారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ''మణిపూర్‌లో ఓ వైపు విద్వేషాగ్ని వ్యాపిస్తోంది. ఈ అంశాన్ని యూరప్ పార్లమెంట్ కూడా పట్టించుకుని చర్చకు పెట్టింది! కానీ మన ప్రధాని మాత్రం అసలేం పట్టనట్లు కూర్చున్నారు. మణిపూర్‌పై ఇంతవరకు ఒక్కమాటా మాట్లాడలేదు. పైగా రాఫెల్ ఒప్పందంతో పారిస్‌లో బాస్టిల్ డే కవాతులో పాల్గొనే పాస్ సంపాదించారు'' అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ కూడా, ''1997లో రిచర్డ్ నెల్సన్ 'ది మూన్ అండ్ ది గెట్టో' అని ఒక వ్యాసం రాశారు. అందులో ఏముందంటే.. అద్భుత సాంకేతికత సాధించిన అమెరికా చంద్రుడిపై కాలుమోపింది. కానీ స్వదేశంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం కనుగొనలేకపోయింది. ఇప్పుడు ఆ వ్యాసాన్ని భారత్‌లో మాత్రం 'ది మూన్ అండ్ మణిపూర్'గా చదువుకోవాలి'' అని విమర్శించారు.

విసుగెత్తిన యువరాజు: బీజేపీ కౌంటర్

రాహుల్ విమర్శలపై బీజేపీ నేత స్మృతి ఇరానీ స్పందించారు. 'ఫ్రాన్స్‌లో నిరసనలు, అల్లర్ల విషయాన్ని ప్రస్తావించని ఈయూ పార్లమెంట్.. భారత్‌లో మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమవుతాయి. ఇదే రాహుల్ ఆశించేది. భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని ఆయన కోరుకుంటున్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారంతో మోదీని సత్కరించడంతో విసుగు చెందిన యువరాజు 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలను తుంగలో తొక్కుతున్నారు. ప్రజలు తిరస్కరించిన రాహుల్ రక్షణ ఒప్పందాలు తమ హయాంలో జరగలేదే అని తెగ బాధపడిపోతున్నారు' అని స్మృతి ఇరానీ ఆరోపించారు. ఇన్నేళ్లూ మణిపూర్ సమస్యను అపరిష్కృతంగా తయారుచేసిన ఘనత కాంగ్రెస్‌దే అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తంచేశారు. ''లైంగిక వేధింపులపై ఉద్యమిస్తున్న మహిళా అథ్లెట్లకు ఈ మహిళా నేత కనీస మద్దతు ఇవ్వరు. కానీ రాహుల్‌పై విమర్శలకు రెడీ అవుతారు'' అంటూ స్మృతిపై కాంగ్రెస్ మహిళా నేత సుప్రియా శ్రీనాథే విమర్శలు గుప్పించారు.

సొంత కరెన్సీలోనే చెల్లింపులు




అబుధాబిలో గౌరవవందనం స్వీకరిస్తున్న మోదీ. మోదీకి స్వాగతం పలుకుతున్న యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ అల్‌నహ్యాన్


- ఫాస్ట్ పేమెంట్ల అనుసంధానం
- భారత్, యూఏఈ కీలక ఒప్పందాలు
- మోదీ, యూఏఈ అధ్యక్షుడు చర్చలు

అబుధాబి: భారత్–యూఏఈ సంబంధాలు మరో కీలక మైలురాయికి చేరుకున్నాయి. వాణిజ్య చెల్లింపులను ఇకపై సొంత కరెన్సీలోనే చేపట్టాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి. ఫ్రాన్సులో పర్యటన ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తిరుగు ప్రయాణంలో శనివారం యూఏఈ రాజధాని అబుదాబిలో ఆగారు. అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో సమావేశమయ్యారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సెపా) కుదిరిన ఏడాదిలోనే రెండు దేశాల మధ్య వాణిజ్యం 20 శాతం మేరకు పెరగడంపై నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం 85 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగే జీ20 భేటీ సమయానికి 100 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వాణిజ్య చెల్లింపులను సొంత కరెన్సీలోనే చేపట్టాలని, ఇండియన్ యూనిఫైడ్ పేమెంట్స్ వ్యవస్థ(యూపీఐ)ను యూఏఈకి చెందిన ఇన్‌స్టంట్ పేమెంట్ ప్లాట్‌ఫాం(ఐపీపీ)తో అనుసంధానం చేయాలని అంగీకారానికి వచ్చారు. రెండు దేశాల పేమెంట్స్ మెసేజింగ్ సిస్టమ్స్‌ను లింక్ చేసే విషయం పరిశీలించాలని కూడా నిర్ణయించారు. ఢిల్లీ ఐఐటీ క్యాంపస్‌ను యూఏఈలో ఏర్పాటు చేసే విషయమై రెండు దేశాల విద్యాశాఖాధికారులు ఎంవోయూపై సంతకాలు చేశారు. పరస్పర వాణిజ్య చెల్లింపులను భారత్ కరెన్సీ రూపాయి, యూఏఈ కరెన్సీ దిర్హంలో చేసేందుకు ఉద్దేశించిన ఎంవోయూపై రెండు దేశాల సెంట్రల్ బ్యాంకుల ప్రతినిధులు సంతకాలు చేశారని మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య బలపడుతున్న ఆర్థిక సహకారం, పరస్పర విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సు కాప్28 అధ్యక్ష బాధ్యతల్లో ఉన్న యూఏఈకి భారత్ మద్దతుగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. మరింత సుస్థిర అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కాప్28 అధ్యక్షుడిగా నియమితులైన సుల్తాన్ అల్ సబేర్‌తో చర్చించానన్నారు. కాప్28 వార్షిక సమావేశాలు దుబాయ్‌లో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12వరకు జరగనున్నాయి. ఈ సమావేశాలకు మోదీని సబేర్ ఆహ్వానించారు. పర్యావరణ మార్పులకు గురైన దేశాలకు వాగ్దానం ప్రకారం 100 బిలియన్ డాలర్ల సాయం అందించాలని సంపన్న మోదీ, అల్ నహ్యాన్ సంయుక్త ప్రకటనలో కోరారు. ''యూఏఈ అధ్యక్షునితో భేటీ సంతోషం కలిగించింది. అభివృద్ధిపై ఆయన దార్శనికత ప్రశంసనీయం. భారత్–యూఏఈ సంబంధాలపై సమగ్రంగా చర్చించాం'' అని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు అబుధాబి అధ్యక్ష భవనం వద్ద నహ్యాన్ మోదీకి ఎదురేగి ఆత్మీయ ఆలింగనంతో స్వాగతం పలికారు. మోదీ సైనిక వందనం స్వీకరించారు. అనంతరం మోదీకి నహ్యాన్ విందు ఇచ్చారు. రాత్రికి ప్రధాని భారత్ చేరుకున్నారు. యూఏఈ సెంట్రల్ బ్యాంకుతో ఒప్పందం అన్ని లావాదేవీలకూ వర్తిస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. ''పెట్టుబడులు, రెమిటెన్స్‌లకు దీనితో ఊతం లభిస్తుంది. యూఏఈలోని భారతీయులకు లావాదేవీల చార్జీలు తగ్గడమే గాక సమయం కూడా కలిసొస్తుంది'' అని తెలిపింది.

అనర్హతపై సుప్రీంకు రాహుల్

న్యూఢిల్లీ: మోదీ ఇంటి పేరు వివాదానికి సంబంధించిన క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. తనను దోషిగా ఖరారు చేస్తూ సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టేకు గుజరాత్ హైకోర్టు నిరాకరించడాన్ని సవాలు చేశారు. రాహుల్ తరఫు న్యాయవాది శనివారం ఈ మేరకు సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేశారు. రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ గత మార్చి 23న సూరత్ కోర్టు తీర్పు వెలువరించడం, 24 గంటల్లోపే ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. దీనిపై స్టే కోరుతూ రాహుల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే రాజకీయాల్లో స్వచ్ఛత అవసరమని పేర్కొంటూ కింది కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు గుజరాత్ హైకోర్టు జూలై 7న నిరాకరించింది. రాహుల్‌కు రెండేళ్ల శిక్ష సరైనదేనని న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ ప్రచక్ ఆ సందర్భంగా పేర్కొన్నారు. ''రాహుల్‌పై నమోదైన కేసు వ్యక్తిగత పరువు నష్టానికి సంబంధించినది కాదు. సమాజంలో ఒక పెద్ద వర్గాన్ని ప్రభావితం చేసిన వ్యాఖ్యలకు సంబంధించినది. పైగా రాహుల్ లోక్‌సభ సభ్యుడు. దేశాన్ని 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన రెండో అతి పెద్ద పార్టీకి అధ్యక్షునిగా ఉన్నారు. వేలాది మందిని ఉద్దేశించి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ మోదీ ఇంటి పేరుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పైగా దీన్ని వీలైనంత సంచలనాత్మకంగా మార్చి, తద్వారా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఉద్దేశంతో ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ పేరును ఉద్దేశపూర్వకంగా ప్రస్తావించారు. అంతేగాక హిందూత్వ సిద్ధాంతవాది వి.డి. సావర్కర్ తదితరులపై పరువు నష్టం వ్యాఖ్యలకు సంబంధించి రాహుల్ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఇప్పటికే 10 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు'' అని తీర్పులో న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ కేసులో స్టే లభిస్తే రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ జరిగేది.

ఆస్పత్రిలో చేరిన నెతన్యాహు



జెరుసలేం: ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు(73) శనివారం అకస్మాత్తుగా ఆస్పత్రిలో చేరారు. టెల్అవీవ్‌లోని షెబా ఆస్పత్రిలో నెతన్యాహుకు చికిత్స అందిస్తున్నారని ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, వైద్య పరీక్షలు జరుగుతున్నాయని తెలిపింది. ఇంతకు మించి వివరాలు వెల్లడించలేదు. ఇంటి దగ్గర ఉండగా సొమ్మసిల్లి పడిపోవడంతో నెతన్యాహును ఆస్పత్రికి తీసుకెళ్లారంటూ ఇజ్రాయెల్ వార్తా వెబ్‌సైట్ ఒకటి పేర్కొంది. ఆయన బాగానే ఉన్నారని, ఆస్పత్రిలో నడుస్తున్నారని కూడా తెలిపింది. అయితే, ఈ వార్తలు అధికారికంగా ధ్రువీకరణ కాలేదు. ఇజ్రాయెల్‌లో సుదీర్ఘకాలం దాదాపు 15 ఏళ్లుగా నెతన్యాహు అధికారంలో కొనసాగుతున్నారు.

18న ఎన్డీఏ భేటీకి రండి

ఎల్జేపీ సహా పలు పార్టీలకు నడ్డా లేఖ

న్యూఢిల్లీ: ఎన్డీయే పక్షాలతో ఈనెల 18న జరగబోయే కీలక భేటీకి పలు పార్టీల అగ్రనేతలను బీజేపీ ఆహ్వానిస్తోంది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వారికి ఈ మేరకు లేఖ రాశారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) నేత చిరాగ్ పాశ్వాన్‌కూ లేఖ అందింది. ఆయనతో కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్ ఇప్పటికే భేటీ కావడం తెలిసిందే. బిహార్ మాజీ సీఎం, హిందుస్తానీ ఆవామ్ మోర్చా చీఫ్ జితన్ రామ్ మాంఝీ కూడా హాజరవుతారని సమాచారం. మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఇంతటి విస్తృతస్థాయిలో ఎన్డీయే భేటీ జరగనుండటం ఇదే తొలిసారి.

వాగ్నర్ అనుభవంతో బెలారస్ బలోపేతం!

మిన్స్క్ (బెలారస్): ఉక్రెయిన్‌లో రష్యా తరఫున యుద్ధంలో పాల్గొన్న ప్రైవేట్ సైన్యం వాగ్నర్ గ్రూప్ అనుభవాన్ని వాడుకోవాలని బెలారస్ భావిస్తోంది. వాగ్నర్ సేన శనివారం ఆ దేశంలో బెలారస్‌లో అడుగుపెట్టింది. ఇరు సైన్యాల మధ్య సమన్వయం కోసం సంయుక్త సైనిక విన్యాసాలు తదితరాలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మెరుపువేగంతో షూటింగ్, ప్రథమ చికిత్సలో బెలారస్ సైనికులకు వాగ్నర్ గ్రూప్ బలగాలు తర్ఫీదునిస్తున్న వీడియో వైరల్‌గా మారింది.

కోలుకుంటున్న ఢిల్లీ

కాస్తంత తగ్గిన యమున నీటి మట్టం ● చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలోనే



ఆగ్రాలో తాజ్‌మహల్ వెంట ఉధృతంగా ప్రవహిస్తున్న యమునా నది

న్యూఢిల్లీ: ఢిల్లీలో కుంభవృష్టి వర్షాలు లేకున్నా ఎగువప్రాంతాల నుంచి యమునా నది మోసుకొచ్చిన వరదనీటితో అల్లాడిపోయిన దేశ రాజధాని నెమ్మదిగా తెరిపినపడుతోంది. గురువారం రాత్రి అత్యంత ప్రమాదకరంగా 208.66 మీటర్లుగా ఉన్న నది నీటిమట్టం శనివారం ఉదయం పదిగంటలకు 207.43 మీటర్లకు తగ్గడమే ఇందుకు కారణం. వరదముంపు ప్రాంతాల్లో పరిస్థితులు నెమ్మదిగా కుదుటపడుతున్నాయని డివిజనల్ కమిషనర్ అశ్వనీ కుమార్ చెప్పారు. 'అవిశ్రాంతంగా శ్రమిస్తున్న అధికారులపై ఎన్నికైన 'ప్రభుత్వం' విమర్శలు చేయడం తగదు. ఇది అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది' అని ఆప్ సర్కార్‌నుద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. హరియాణాలోని హత్నీకుండ్ బ్యారేజీ నుంచి వరదనీటి ఔట్‌ఫ్లో తగ్గడంతో ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో వరదప్రభావం గంట గంటకు తగ్గుతోంది. అయితే భారతవాతావరణ శాఖ మాత్రం ఢిల్లీలో వచ్చే రెండ్రోజులు వర్షాలు పడతాయని సూచించింది. భీకరవర్షాల బారిన పడిన ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో మరో ఐదు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలుపడే అవకాశం ఉందని అంచనావేసింది. దీంతో యమునా నీటిమట్టం మళ్లీ పెరుగుతుందనే భయాలు ఢిల్లీవాసుల్లో వ్యక్తమయ్యాయి.

ఆక్రమణలే ముంచాయి

ఢిల్లీలో వరదకు కారణం నదీ పరివాహక ప్రాంతాల ఆక్రమణ అని కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) సీనియర్ అధికారి ఒకరు విశ్లేషించారు. 'గతంలో వరదనీరు విస్తారమైన ప్రాంతం గుండా ప్రవహించేది. ఇప్పుడు ఆ ప్రాంతమంతా ఆక్రమణలతో ఇరుకై పోయింది. దీంతో ఇరుకుదారుల్లో ఎత్తుగా ప్రవహించి సుదూర ప్రాంతాలను వరదముంచెత్తింది. గతంతో పోలిస్తే ఈఏడాది హత్నీకుండ్ బ్యారేజీ నుంచి నీరు ఢిల్లీకి చాలా తక్కువ సమయంలో, ఎక్కువ పరిమాణంలో చేరుకుంది' అని అధికారి విశ్లేషించారు. 'యమున ఎగువ ప్రాంతం మొత్తంలో ఒకేసారి భారీవర్షాలు పడటం ఈసారి పెద్ద వరదకు మరో కారణం' అని ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయూసీఎన్) భారత ప్రతినిధి యశ్‌వీర్ భట్నాగర్ చెప్పారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 16 । జూలై । 2023



తిరుపతమ్మ ఆలయానికి విరాళం

పెనుగంచిప్రోలు: స్థానిక తిరుపతమ్మ ఆలయానికి శనివారం తెనాలికి చెందిన సూర్యదేవర బాలకృష్ణ, స్వరూపారాణి దంపతులు రూ.1,01,116 విరాళం అందజేశారు.



వేగవంతం చేయాలి

గన్నవరం: ఎయిర్‌పోర్టులో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీ బాలశౌరి అన్నారు. సలహా కమిటీ సమావేశం శనివారం జరిగింది.

సద్వినియోగం చేసుకోండి



విజయవాడ స్పోర్ట్స్: మొబైల్ పోగొట్టుకున్న వారు చాట్‌బాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీపీ అజిత సూచించారు. చాట్ బాట్‌లో ఫిర్యాదు చేసిన వారికి శనివారం రూ. 50 లక్షల విలువైన 300 ఫోన్లను అందజేశారు.

న్యూస్‌రీల్

దాసాంజనేయుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



మధురానగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ నగరంలోని మాచవరం దాసాంజనేయ స్వామి వారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి వెంకట రమణ దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి నాగినేని భవాని, ధర్మకర్తల మండలి చైర్మన్ కనపర్తి కొండ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు సుబ్బయ్య ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ముస్తాబాద పీహెచ్‌సీ సందర్శన



గన్నవరంరూరల్: ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నట్లు ఏపీ స్టేట్ హెల్త్ డైరెక్టర్ వి.రామిరెడ్డి చెప్పారు. మండలంలోని ముస్తాబాద పీహెచ్‌సీని శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీలో ఉద్యోగుల రిజిష్టర్‌లు పరిశీలించి, ప్రతి రోజు ఓపీ, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సేవలను సమీక్ష చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ కె.ఆనందబాబు పీహెచ్‌సీలో అమలు చేస్తున్న ప్రజారోగ్య రక్షణ చర్యలు వివరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. డాక్టర్ శివ ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి స్థానికంగా అందిస్తున్న సేవలు వివరించారు. పీహెచ్‌సీకి వచ్చిన పలువురు రోగుల బీపీ, సుగర్‌లను రామిరెడ్డి పరీక్షించారు. వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఏ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నకిలీలలపై విజి'లెన్స్'

- తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రైల్వే కొలువు
- రైల్వే కార్మిక సంఘాల నాయకుల అంతర్గత పోరుతో వెలుగులోకి వ్యవహారం
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇరు సంఘాల ప్రతినిధులు
- చురుగ్గా సాగుతున్న విజిలెన్స్ విచారణ
- విజయవాడ రైల్వే డివిజన్‌లో గందరగోళం



విజయవాడ రైల్వే స్టేషన్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ రైల్వే డివిజన్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న విజిలెన్స్ విచారణ అక్రమార్కుల గుండెల్లో గుబులు రేపుతోంది. నకిలీ జనన ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలతో వక్రమార్గంలో కొలువుదీరిన వ్యక్తులకు విజి'లెన్స్' కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి 20 ఏళ్లకు పైబడి శాఖలో సర్వీసు కొనసాగించిన వ్యక్తుల బండారం బహిర్గతం చేసేందుకు విజిలెన్స్ అధికారులు వేగంగా అడుగులేస్తున్నారు. 2000 సంవత్సరానికి పూర్వం ఎంతో మంది వ్యక్తులు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి విజయవాడ రైల్వే డివిజన్‌లో ఉద్యోగం పొందినట్లు రైల్వే అధికారులకు ఫిర్యాదులందాయి. ఉద్యోగంలో చేరేందుకు అప్పట్లో శాఖాపరమైన విచారణ లేదు. దీన్ని ఆసరాగా చేసుకొన్న కొందరు వ్యక్తులు నకిలీ జనన ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలు సమర్పించి ఉద్యోగంలో చేరారు.

అంతర్గత పోరుతో వెలుగులోకి..

రైల్వే సంఘ్, మజ్దూర్ యూనియన్ నాయకుల అంతర్గత పోరుతో నకిలీ విషయం వెలుగు చూసింది. శాఖలో ఆధిపత్యం కోసం ఇరు సంఘాల నాయకులు ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలు కొందరు ఉద్యోగుల వద్దకు చేరాయి. ఈ విషయం కాస్త రైల్వే ఉన్నతాధికారులకు చేరడం, ఇద్దరి వ్యవహారంపై కొందరు బయట వ్యక్తులు రాసిన ఆకాశ రామన్న ఉత్తరాలు డివిజన్ ఉన్నతాధికారుల వద్దకు చేరాయి. వీటిపై డివిజన్ అధికారులు తొలుత శాఖాపరమైన విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఈ విచారణలో ఎలాంటి అక్రమాలు బయటపడక పోవడంతో విజిలెన్స్ అధికారులను రంగంలోకి దింపారు.

అన్ని కోణాల్లోనూ విచారణ..

రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్‌లో ముఖ్యనేతగా సుదీర్ఘకాలం పని చేసిన ఓ వ్యక్తి ఈ ఆరోపణలు ఎదుర్కొన్నారు. విజయవాడ డివిజన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సర్వీసు రికార్డులు మాయం చేసి వాటి స్థానంలో నకిలీ జనన ధ్రువీకరణ పత్రం చేర్చారని కొందరు ఫిర్యాదులు చేశారు. 1990లో ఉద్యోగంలో చేరినపుడు తాను 1963 ఏప్రిల్ 12వ తేదీన జన్మించినట్లు ధ్రువీకరణపత్రం రైల్వే శాఖకు సమర్పించారు. రికార్డుల మాయమైన అనంతరం తాను 1971 ఏప్రిల్ 12వ తేదీన జన్మించినట్లు రైల్వే శాఖకు ధ్రువీకరణపత్రం సమర్పించారు. ముందుగా ఉన్న పుట్టిన తేదీ ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. రెండో పుట్టిన తేదీ ప్రకారం మరో ఎనిమిదేళ్లు ఆయనకు సర్వీసు ఉంటుంది. ఉద్యోగ విరమణ చేయాల్సిన నాటికి కొద్ది నెలల ముందే సర్వీసులు రికార్డులు మాయం కావడంతో అనుమానం వచ్చిన అధికారులు ఆరా తీశారు. దీనిపైనా విజిలెన్స్ విచారణ నిర్వహించింది. విజిలెన్స్ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఆ వ్యక్తి రైల్వే అధికారులు రిటైర్మెంట్ ఇచ్చేశారు. దీనిపై ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

ఇదే తరహాలోనే సంఘ్ యూనియన్‌కి చెందిన ఓ కీలకనేత కూడా నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2021లోనే ఈయనపై రైల్వే అధికారులకు ఫిర్యాదులందాయి. అప్పట్లో రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. అనంతరం విచారణను విజిలెన్స్‌కు అప్పగించారు. ఆయన ఉద్యోగంలో చేరినపుడు తాను 1979లో జన్మించినట్లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఆ శాఖ అధికారులకు అందజేశారు. అప్పట్లో తాను ఢిల్లీ ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి పూర్తి చేసిన సర్టిఫికెట్‌లను సమర్పించారు. అయితే ఆయన రైల్వే స్కూల్‌లో పదో తరగతి చదివారని, స్కూల్ రికార్డ్స్‌లో 1972లో జన్మించినట్లు ఉందని అధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపైనా క్షేత్ర స్థాయిలో విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహిస్తున్నారు. ఇటీవలే రైల్వే స్కూల్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. అక్కడ లభించిన ఆధారాలపై డీఈవో రేణుక నుంచి జెన్యూనిటీ సర్టిఫికెట్‌ను విజిలెన్స్ అధికారులు తీసుకున్నారు. అదేవిధంగా ఆయన చదివిన ఇతర విద్యా సంస్థల్లోనూ అధికారుల విచారణ కొనసాగుతోంది. విజిలెన్స్ తుది నివేదిక ఆధారంగా ఆయనపై చర్యలు తీసుకునేందుకు రైల్వే అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఆస్పత్రిలోనూ అక్రమాలే..!

కొందరు అక్రమార్కులు నకిలీ మరకలను రైల్వే ఆస్పత్రికీ అంటించారు. రైల్వే సాంకేతిక విభాగాలకు చెందిన కొందరు ఉద్యోగులు లైట్ జాబ్ కోసం ఆస్పత్రిలో ఫిట్‌నెస్ చేయించుకున్నారు. వైకల్యం లేక పోయినా.. ఉన్నట్లు సర్టిఫికెట్‌లు తీసుకుని నాన్ టెక్నికల్ పోస్టుల్లో లైట్ జాబ్‌కు మారినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై అందిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ విచారణ జరుగుతోంది. సర్టిఫికెట్‌ల మంజూరులో కొందరు బయట వ్యక్తులు దళారులుగా వ్యవహరించినట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ సర్టిఫికెట్‌లు పొందిన వ్యక్తులు దళారులకు రూ. లక్షల్లో ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. దీనిపైనా విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ నకిలీ వ్యవహారాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న మాట వాస్తవమేనని రైల్వే అధికారులు సైతం ధ్రువీకరించారు.

● అలంకరణ అదరహో



నందిగామ మండలంలోని ఐతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సంప్రదాయ వస్త్రాలంకరణపై పోటీలు నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పెళ్లికూతురుల అలంకరణ అనే అంశంపై పోటీలు జరిగాయి. పాఠశాలలోని విద్యార్థినులు ఎంతో ఆసక్తిగా పాల్గొని వివిధ రాష్ట్రాలలో పెళ్లి సమయంలో ధరించే వస్త్రాలతో ర్యాంప్ వాక్ చేశారు.

– నందిగామ

● ఇబ్రహీంపట్నం: గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో రెండు రోజులుగా నిర్వహించిన జాతీయ సీఆర్ఎస్ఈ(ఫ్లైట్స్)ల సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కేఎస్ జైన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వివిధ రకాల వ్యాగన్‌ల మరమ్మతులు, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్‌లో అందుబాటులోకి రానున్న టెక్నాలజీపై కూలంకషంగా చర్చించారు.

ముతవల్లీల సమస్యలు పరిష్కరించాలి

ముతవల్లీల మేనేజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షకీల్ షఫీ



భవానీపురం(విజయవాడపశ్చిమ): వక్ఫ్ చట్టాల ప్రకారం ముతవల్లీల సమస్యలను పరిష్కరించాలని ముతవల్లీల మేనేజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎం షకీల్ షఫీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ భవానీపురంలోని హరిత బరంపార్క్‌లోగల కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం రాష్ట్రంలోని ముతవల్లి మేనేజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డ్‌లో రాజకీయ ప్రమేయం పెరిగి కొందరు వ్యక్తులు అధికారులను తప్పుదారి పట్టిస్తుండటంతో ముతవల్లీలు పలు సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ముతవల్లీలను కూడా ఖాజీల తరహాలోనే పదేళ్లకు నియమించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 280 మంది ముతవల్లీలు దర్గాలు, ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయంలో 7 శాతం రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌కు చెల్లిస్తారని, అయినా సరైన గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్‌బోర్డ్‌ను వ్యాపార దృక్పథంతో కాకుండా ముస్లిం మైనార్టీలకు మేలు చేసే సేవా సంస్థగా నడపాలని అన్నారు. సమావేశంలో తాజ్ బాబా, హరున్ బాషా, ఉబ్బేదుల్లా, మీర్జా జబ్బార్ ఆలీ బేగ్, షాహి బాబా, జియాఉద్దీన్, షఫీ, యూసుఫ్ తదితర ముతవల్లీలు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ నాగకుమారి బాధ్యతల స్వీకారం

పెడన: పెడన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కటకం నాగకుమారి శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బళ్ల జ్యోత్స్నరాణి, బళ్ల గంగయ్య దంపతులు, వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, మున్సిపల్ కమిషనర్ బి. మహేంద్ర, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నాగకుమారి తదితరులు కటకం ప్రసాద్ దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ శాతం పెరగాలి

- సంపూర్ణ ఓటర్ల జాబితాతో ఇది సాధ్యం
- 21 నుంచి ఆగస్టు 21 వరకు డోర్ టు డోర్ వెరిఫికేషన్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి ఢిల్లీరావు, చిత్రంలో జేసీ సంపత్‌కుమార్ తదితరులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): బూత్ స్థాయి అధికారులు నిబద్ధత, చిత్తశుద్ధితో పని చేస్తే, ఎటువంటి తప్పులు లేకుండా పరిపూర్ణమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు ఆస్కారం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక సంక్షిప్త సవరణ–2024లో భాగంగా తూర్పు, సెంట్రల్, పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనపై ఆయన బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి బీఎల్ఓలకు శిక్షణ పూర్తవుతుందని, 21 నుంచి ఆగస్టు 21 వరకు నెల రోజులపాటు నగరంలోని మూడు నియోజకవర్గాలలో బీఎల్ఓలు ఓటర్ల జాబితాపై డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కు సిద్ధం కావాలన్నారు. రోజువారీ షెడ్యూల్‌కు సంబంధించిన కాపీని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏలు)కు అందజేసి సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

టర్నవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌తో..

బీఎల్ఓలు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో రోజుకి 8 నుంచి 10 కుటుంబాలను పరిశీలించి ప్రతి గురువారం నివేదిక సమర్పించాలని ఎన్నికల అధికారి ఢిల్లీరావు అన్నారు. భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా టర్నవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ (టీఐపీ)తో నూరు శాతం పోలింగ్‌కు చర్యలు తీసుకుంటుందన్నారు.

100 ఏళ్లు దాటిన ఓటర్లపై..

అర్బన్ ప్రాంతాల్లో ఒకే డోర్ నంబర్‌తో ఉండే అపార్ట్‌మెంట్స్‌లోని ఓటర్లపై ప్రత్యేక దృష్టిపెట్టి డోర్, ఫ్లోర్, ఫ్లాట్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జాబితాలో నమోదయిన 100 ఏళ్లు దాటిన ఓటర్లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైతే ఫారం 8 ద్వారా వయసుకు సంబంధించిన సమస్యలు సరిచేసుకోవాలన్నారు.

బీఎల్ఓలకు అవగాహన..

బూత్ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, ఓటు చేర్పు, తొలగింపు, సవరణ తదితర ప్రక్రియలకు వినియోగించాల్సిన ఫారాలపై డీఆర్ఓ మోహన్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జేసీ పి. సంపత్ కుమార్, నగరంలోని మూడు నియోజకవర్గాల ఈఆర్ఓలు సబ్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ జె. ఉదయభాస్కరరావు బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు.

రైతు బజార్లలో సబ్సిడీపై బియ్యం

ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన కలెక్టర్ ఢిల్లీరావు



బియ్యం అమ్మకాల కౌంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక(విజయవాడతూర్పు): నిత్యావసర వస్తువుల ధరలను సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా రైతుబజార్‌లో ప్రత్యేక బియ్యం అమ్మకాల కౌంటర్లను ఏర్పాటు చేశామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శనివారం కృష్ణలంక రైతుబజార్‌లో బియ్యం అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను జేసీ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలలుగా బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలపై అధిక ధరల భారం తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నగరంలోని 7 రైతు బజార్లలో సాధారణ, బీపీటీ, సూపర్ ఫైన్, సోనామసూరి, స్వర్ణ రకాల బియ్యం అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ద్వారా బియ్యాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయిస్తున్నామన్నారు. కుటుంబానికి 10 కేజీల చొప్పున విక్రయాలు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శానిటేషన్‌ను పరిశీలన..

రైతుబజార్‌లో అమ్మకందారులు, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పురుషులకు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉండాలని, విభిన్న ప్రతిభావంతులకు ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో మోహన్‌బాబు, మార్కెటింగ్ ఏడీ మంగమ్మ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి నాయుడు, సివిల్ సప్లయీస్ డీఎం వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

త్వరలో కందిపప్పు, నూనె కూడా..

బహిరంగ మార్కెట్లలో రూ.100 ఉన్న టమాటాలను సబ్సిడీపై రైతు బజార్లలో రూ.50లకే విక్రయిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. కందిపప్పు, ఆయిల్ వంటి నిత్యావసర వస్తువులను కూడా తక్కువ ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జేసీ సంపత్‌కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సహకారంతో బియ్యం అమ్మకాలను ప్రారంభించామన్నారు. వ్యాపారస్తులు తమ వద్ద ఉన్న సరుకు నిల్వలను ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు.

పూజల పేరుతో బంగారు గొలుసు చోరీ


అనుమానిత వ్యక్తి

నందిగామ: పూజల పేరుతో వృద్ధురాలికి మాయమాటలు చెప్పి బంగారు గొలుసు చోరీకి పాల్పడ్డ ఘటన శనివారం నందిగామ పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ పండు దొర తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారు అనాసాగరం గ్రామంలో 65 వ నంబర్ జాతీయ రహదారి పక్కనే ఓ చిల్లర దుకాణం ఉంది. ఉదయం 10 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి దుకాణానికి వచ్చి సిగరెట్ అడిగాడు. ఆ సమయంలో దుకాణంలో ఉన్న వృద్ధురాలు సిగరెట్ ఇచ్చింది. ఆ తర్వాత షాపు బాగా సాగుతోందా.. మాది కూడా చిల్లర దుకాణమే...అంటూ మాటలు కలిపాడు. కొంతసేపు మాట్లాడిన తర్వాత మా షాపు సాగకపోతే మేము పూజలు చేయించాము, ఆ తరువాత బాగా సాగుతుందంటూ నమ్మబలికాడు. ఆ పూజ నాకు కూడా తెలుసంటూ వృద్ధురాలిని మాటల్లో పెట్టి ఆమె మెడలోని గొలుసును అప్పటికే ఒక పేపర్‌లో వేసుకున్న కుంకుమలో వేయించాడు. ఆ గొలుసును కౌంటర్‌లో పెట్టాడు. ఆ తరువాత పక్కనే ఉన్న చాక్లెట్ బాక్స్ తీసి చాక్లెట్లను కౌంటర్‌లో కుంకుమలో ఉన్న గొలుసుపై పోశాడు. ఆ తరువాత వృద్ధురాలిని కాళ్లు కడుక్కు రమ్మని పంపాడు. ఆమె వెళ్లగానే గొలుసుతో ఉడాయించాడు. ఆ తర్వాత గమనించిన వృద్ధురాలు గొలుసు చోరీకి గురైందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన గొలుసు 30 గ్రాములు ఉంటుందని ఎస్‌ఐ తెలిపారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నామ

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, సింగిల్ విండో విధానంలో వారికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ గూగుల్ కాన్ఫరెన్స్ శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఆర్థిక ప్రగతి మెరుగుపడుతుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పరిశ్రమల స్థాపనకు సంబంధిత శాఖలు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాలు, రాయితీలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్టాండప్ ఇండియా పథకంలో విరివిగా రుణాలను మంజూరు చేయాలన్నారు. కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో సెంటినీ బయో స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మున్నేరు నది నుంచి పైపు లైన్ ఏర్పాటుకు, జి.కొండూరు మండలంలో మినీ లెదర్ పార్క్ కోసం భూ కేటాయింపులపై కాన్ఫరెన్స్‌లో చర్చించి అనమతులు మంజూరు చేశారు.


కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

వైఎస్సార్ జగనన్న బడుగు వికాస పథకంలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కేటగిరిలో 19 యూనిట్లకు రూ.1.32 కోట్లు, జనరల్ కేటగిరిలో ఒక యూనిట్ స్థాపనకు రూ.20 లక్షల పెట్టుబడి రాయితీ అందించామన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2010–15, 2015–20 ఆర్థిక సంవత్సరాల్లో పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ రీయింబర్స్‌మెంట్, పవర్ టారిఫ్, సేల్స్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ ఎస్సీ, ఎస్టీ కేటగిరిలో 25 యూనిట్లకు రూ.1.43 కోట్లు, జనరల్ కేటగిరిలో రూ.72 లక్షల ప్రోత్సాహకాలు మంజూరు చేశారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎల్డీఎం కె.ప్రియాంక, శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ స్పోర్ట్స్: ప్రత్యేక ప్రణాళికతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బొడ్డపాటి సాయిలక్ష్మి మెమోరియల్ కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు విజయవాడలోని డీఆర్ఆర్ ఇండోర్ స్టేడియంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఏపీడీడీసీటీ ఎండీ అహ్మద్ బాబుతో కలిసి ఎమ్మెల్యే విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడాకారులకు సూచించారు. విజయవాడ క్రీడా రాజధాగా కీర్తికెక్కిందని, నగరానికి చెందిన ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ క్రీడల్లో రాణించారన్నారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే ఇటీవలే సీఎం కప్ పోటీలను నిర్వహించామని చెప్పారు. అదేవిధంగా అక్టోబర్ నెలలో జరిగే ఆడుదాం.. ఆంధ్రా పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పోటీలు గ్రామీణ, వార్డు స్థాయి నుంచే ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకమ్మ, కార్యదర్శి పరసా శ్రీనివాస్ పాల్గొన్నారు.


బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, ఏపీడీడీసీటీ ఎండీ అహ్మద్ బాబు

మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

పోలీస్ కమిషనర్ టి.కె.రాణా

విజయవాడ స్పోర్ట్స్: గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా హెచ్చరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్–1985పై పోలీసు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో శనివారం నిర్వహించారు. కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువాతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ రాణా మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు రవాణా చేసే వారిని అరెస్ట్ చేసి వారికి త్వరితగతిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైన మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి వారిలో మార్పు తీసుకురావాలన్నారు. ప్రధానంగా ఎన్‌డీపీఎస్ యాక్ట్‌పై ప్రతి పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టాలపై అవగాహన ఉంటేనే నేరస్తులకు సరైన శిక్ష పడుతుందన్నారు. అనంతరం డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ డాక్టర్ జి.కల్యాణి ఎన్‌డీపీఎస్ చట్టంపై అవగాహన కల్పించారు. సెర్చింగ్, నేరస్తులను అదుపులోకి తీసుకోవడం, రిమాండ్‌కు తరలించడం, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, జైలు శిక్షలు, పట్టుబడిన వాహనాల వేలంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసు అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో అడ్మిన్ డీసీపీ మోకా సత్తిబాబు, వి.అజిత, ఏడీసీపీ వెంకటరత్నం పాల్గొన్నారు.


డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కల్యాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ రాణా, కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా

అమ్రిత సాయి ఇంజినీరింగ్ కాలేజీలో క్యాంపస్ సెలక్షన్స్


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

కంచికచర్ల: బెంగళూరుకు చెందిన వీబీఎస్ ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ శనివారం తమ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పరిటాల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ అండ్ కార్యదర్శి కె.రామ్మోహనరావు తెలిపారు. బీటెక్, ఎంసీఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూలను ఆ కంపెనీ ప్రతినిధులు నిర్వహించారన్నారు. ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఏడుగురిని సైబర్ సెక్యూరిటీ ట్రైనీ ఇంజినీర్లుగా ఎంపిక చేశారని చెప్పారు. వారికి వార్షిక ఆదాయం రూ.12 లక్షలు ఇస్తారన్నారు. అనంతరం ఏడుగురికి నియామక పత్రాలు అందజేశారు. విద్యార్థులను కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, ప్లేస్‌మెంట్ కో ఆర్డినేటర్ బి.రామారావు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

పాడి రైతుల అభివృద్ధికి తానా సహకరించాలి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని గ్రామాల్లో పాడి రైతుల అభివృద్ధికి తానా తన వంతు సహాయ సహకారాలు అందించాలని చైర్మన్ చలసాని ఆంజనేయులు కోరారు. 23వ ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహించిన తానా సభలకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పలువురు పాలక వర్గ సభ్యులు హాజరయ్యారు. తానా సభల అనంతరం అమెరికాలోని వర్జీనియా, రాలీ, హూస్టన్, డల్లాస్, అట్లాంటా, ఆస్టిన్, డెన్వర్‌లలో పర్యటించిన సందర్భంగా ఆంజనేయులుతో పలువురు ప్రవాసాంధ్రులు సమావేశమయ్యారు. గ్రామాల్లో పాడి రంగం అభివృద్ధికి, నూతన డెయిరీల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టాలని కోరారు. పలువురు ప్రవాసాంధ్రులు తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ పెట్టుబడులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాడి రంగంలో అభివృద్ధికి ప్రవాసాంధ్రుల పెట్టుబడుల వ్యవహారాలను తానా నూతన ట్రెజరర్‌గా ఎన్నికైన రాజా కసుకుర్తి సమన్వయం చేస్తున్నారని ఆంజనేయులు పేర్కొన్నారు. తానా నూతన కార్యవర్గానికి ఎన్నికైన కృష్ణా జిల్లా వాసి నిరంజన్ శృంగవరపు, ట్రెజరర్ రాజా కసుకుర్తి, ప్రస్తుత కార్యనిర్వాహక కార్యవర్గ ఉపాధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా కార్యవర్గ సభ్యుడు వెంకట్ అవిరినేనికి కృష్ణా మిల్క్ యూనియన్ తరుపున అభినందనలు తెలిపారు. అమెరికా పర్యటనలో యూనియన్ పాలక వర్గ సభ్యులు చలసాని చక్రపాణి పాల్గొనగా, ప్రవాసాంధ్రులు బొట్టు వంశీ, సతీష్ వెల్లంకి పర్యవేక్షించారు.


ప్రవాసాంధ్రులు, తానా ప్రతినిధులతో చైర్మన్ చలసాని ఆంజనేయులు

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): మద్యం మత్తులో భార్యతో గొడవపడి ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ఎస్ఎన్‌పురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యలవర్తి బిచ్చాలు(27) చెక్క పనులు, ఫంక్షన్‌లకు డెకరేషన్‌లు చేస్తూ భార్య ఎస్తేరు, ఇద్దరు పిల్లలతో కలిసి పూర్ణానందంపేట మెయిన్‌రోడ్డులో నివాసముంటున్నారు. శుక్రవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో పాయకాపురంలోని వారి బంధువులు చనిపోయినట్లు తెలియడంతో భార్య ఎస్తేరు, పిల్లలను తీసుకుని వెళ్తుండగా భర్త తాను కూడా వస్తాననడంతో మద్యం తాగి ఉన్నావని, వద్దు అని చెప్పడంతో గొడవపడ్డాడు. అనంతరం భార్య పిల్లలను తీసుకుని వెళ్లిపోయింది. రాత్రి 11.30 గంటల సమయంలో బిచ్చాలు తమ ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ ఉండగా అతని తల్లి చూసి చుట్టుపక్కల వారి సాయంతో కిందికి దించి ఆటోలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీనిపై ఎస్తేరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో కూడా చనిపోతానంటూ పలుమార్లు బ్లేడుతో చేతులు కోసుకున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుత్ షాక్ ఘటనపై కేసు

కంకిపాడు: విద్యార్థినులకు విద్యుత్ షాక్ ఇచ్చిన ఘటనపై కాంట్రాక్టర్, సంబంధిత హెల్పర్‌లపై కంకిపాడు పోలీసుస్టేషన్‌లో శుక్రవారం అర్ధరాత్రి కేసు నమోదైంది. అదనపు ఎస్‌ఐ జె.లక్ష్మి తెలిపిన కథనం మేరకు.. మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో విద్యుద్దీకరణ పనులు చేస్తున్న హెల్పర్ ఎం.సూరిబాబు ఈనెల 13న ముగ్గురు పదో తరగతి విద్యార్థినులకు విద్యుత్ షాక్ ఇచ్చాడు. ఈ ఘటనలో ఓ బాలిక అస్వస్థతకు గురికావటంతో హెచ్ఎం, ఉపాధ్యాయులు వైద్యం అందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ విజయశేఖర్, హెల్పర్ ఎం.సూరిబాబుపై హెచ్ఎం బాణావత్ పద్మావతిబాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాంట్రాక్టరు, హెల్పర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్‌ఐ లక్ష్మి తెలిపారు.

క్లుప్తంగా

నిబంధనలకనుగుణంగా విధుల నిర్వహణ



పటమట(విజయవాడతూర్పు): వైద్య, ఆరోగ్య సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని అన్నారు. ఆమె శనివారం వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిడమానూరు – 2 హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె నిడమానూరు–1లో నిర్వహిస్తున్న చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లపూడి 5 హెల్త్ క్లినిక్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రాల నిర్వహణ భేష్

పటమట(విజయవాడతూర్పు): అత్యాధునిక పరికరాల ద్వారా విజయవాడ పెద్దాసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ పేర్కొన్నారు. విజయవాడ పెద్దాసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని శనివారం సురేష్ బాబు సందర్శించి రోగులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ హాస్పటల్స్ కంటే దీటుగా వివిధ రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రశంసనీయమన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో రాష్ట్రంలో చిరస్మరణీయ సేవలు అందించి లక్షల మందికి ప్రాణందానం చేసిన ఘనత విజయవాడ పెద్దాసుపత్రి సిబ్బంది దక్కుతుందన్నారు. మరిన్ని వైద్యసేవలు అందించడానికి రాష్ట్రంలోని స్వచ్ఛంద సంస్థలు, దాతలు భాగస్వాములు కావాలని కోరారు. తొలుత ఆసుపత్రి సూపరింటెంట్ డి.వెంకటేష్‌ను సురేష్ బాబు మర్యాదపూర్వకం గా కలసి అభినందించారు.

ఇద్దరి అరెస్ట్

3 కేజీల గంజాయి స్వాధీనం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను కొత్తపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కొత్తపేట సీఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నైజాంగేటు ప్రాంతంలో గంజాయి అక్రమంగా రవాణా అవుతోందని కొత్తపేట పోలీసులకు సమాచారం అందింది. సీఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో నైజాంగేటు ప్రాంతంలో తనిఖీలు చేశారు. ఇద్దరు యువకులు సంచితో వెళ్తుండగా, వారిని అదుపులోకి తీసుకుని ఆరా తీశారు. ఇద్దరు యువకులు గొల్లపాలెంగట్టు బూస్టర్ ప్రాంతానికి చెందిన షేక్ సిద్ధిక్, ఎర్రకట్ట మెట్ల ప్రాంతానికి చెందిన బుసారి దుర్గాప్రసాద్‌గా గుర్తించారు. నిందితుల్లో ఒక్కొక్కరి వద్ద 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేయడంతో పాటు వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

- మేయర్ భాగ్యలక్ష్మి, అవినాష్
- నిర్వాసితులకు రూ.60కోట్ల విలువైన ఇళ్లు ఉచితంగా మంజూరు



నిర్వాసితులకు లక్కీ డిప్ ద్వారా ఫ్లాట్ కేటాయింపు స్లిప్‌లను అందజేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, దేశంలో ఏ రాష్ట్ర సీఎం చేయని విధంగా రాష్ట్రంలో జనరంజక పాలన జరుగుతోందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక 21వ డివిజన్‌లోని వాసవి కల్యాణ మండపంలో 18వ డివిజన్ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ అధ్యక్షతన శనివారం కృష్ణానది పరివాహక ప్రాంతంలో నిర్మిస్తున్న మూడో విడత రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు లాటరీ పద్ధతిలో న్యూరాజరాజేశ్వరిపేటలో ఇళ్ల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. 153 మంది లబ్ధిదారులకు వారితో కూపన్లను డ్రా తీయించి ఇళ్ల ఫ్లాట్లు కేటాయించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి, అవినాష్ మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ నిర్మాణం నేపథ్యంలో 20వ డివిజన్‌లోని నిర్వాసితులైన 153 మంది నిర్వాసితుల కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా నగరంలో రూ.60 కోట్ల విలువైన ఇళ్లను ఉచితంగా మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, అదనపు కమిషనర్(జనరల్) ఎం.శ్యామల, జాయింట్ డైరెక్టర్ డాక్టర్. కె.బి.ఎస్.ఎస్.లత, డీసీపీ జుబిన్ శిరస్ రాయ్, తూర్పు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.రవిచంద్, జోనల్ కమిషనర్ కృష్ణ పాల్గొన్నారు.

కొండపల్లి బొమ్మలు కేంద్ర అవార్డు సాధించేలా ప్రణాళికలు

కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కొండపల్లి బొమ్మలు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసే వన్ డిస్ట్రిక్ట్- వన్ ప్రొడక్ట్–2023 అవార్డు సాధించేలా అధికారులు కార్యచరణ రూపొందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. శనివారం విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు హస్త కళల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.విశ్వ, జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, పరిశ్రమలు, లేపాక్షి, హ్యాండ్లూమ్స్, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వన్ డిస్ట్రిక్ట్- వన్ ప్రొడక్ట్–2023 అవార్డులలో భాగంగా మన జిల్లా నుంచి కొండపల్లి బొమ్మలను ప్రతిపాదించామన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాస్ వ్యవసాయాధికారి ఎస్ నాగమణమ్మ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సుధాకర్, డిస్ట్రిక్ట్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఆఫీసర్ కె.అప్పారావు తదితరులు ఉన్నారు.

స్కానింగ్ సెంటర్లలో నిరంతరం తనిఖీలు చేయాలి

జిల్లా వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం నిబంధనలు అమలు తీరును పరిశీలించాలని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పీసీపీ ఎన్డీటీ చట్టం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ అధికారుల పరిశీలనలో నిబంధనలను అతిక్రమించినట్లు గుర్తిస్తే ఆయా సెంటర్ల లైసెన్సులు రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో 7 కొత్త సెంటర్ల రిజిస్ట్రేషన్, 6 సెంటర్ల రెన్యూవల్, మార్పులు, చేర్పులు వచ్చిన 8 దరఖాస్తులను ఆమోదించారు. మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎ. సత్యానంద్ మాట్లాడుతూ కొత్తగా స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు, రెన్యువల్, మార్పులు, చేర్పులకు సంబంధించి వచ్చే దరఖాస్తులను పరిశీలించి కమిటీకి నివేదించాలన్నారు. సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ సుహాసిని, ఏసీపీ వెంకటేశ్వరరావు, మెడికల్ ప్రాక్టీషనర్ వి.పద్మజ, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- నలంద ఇన్వెస్టిచర్ వేడుకల్లో సీఐడీ డీఎస్పీ ఎన్‌ఎంవీ మురళీకృష్ణ



వేడుకల్లో సీఐడీ డీఎస్పీ మురళీకృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ సుదర్శన్, ప్రిన్సిపాల్ పద్మజ



ఆకట్టుకున్న విద్యార్థినుల ప్రదర్శన

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, విద్యార్థి నాయకులుగా సమర్థంగా రాణించాలని సీఐడీ డీఎస్పీ ఎన్‌ఎంవీ మురళీకృష్ణ అన్నారు. నలంద విద్యానికేతన్ సెకండరీ విభాగం ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు శనివారం ఘనంగా నికేతన్‌లో నిర్వహించారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి కొత్తగా ఎన్నికైన ప్రైమరీ, సెకండరీ విద్యార్థినీ, విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం కనుల పండువగా జరిగింది. మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నాయకత్వం బాధ్యతతో కూడినదని, త్రికరణ శుద్ధిగా పనిచేస్తూ, క్రమశిక్షణను పాటిస్తూ అందరినీ ఒక తాటిపై నడిపించే ఉత్తమ నాయకులు అవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులపైనే దేశ భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. గౌరవ అతిథి అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ సుదర్శన్ మాట్లాడుతూ మీరు కష్టపడి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ, దీక్ష, మైత్రి, సహన, తేజస్ హౌస్ విద్యార్థినీ, విద్యార్థులు చేసిన మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. ఉత్తమ శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అతిథులు ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో బ్యాడ్జిలను ధరింపజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.

ఆరోగ్యశ్రీ అమలు అద్భుతం

మెహబూబ్ షేక్

పటమట(విజయవాడ తూర్పు): డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల ప్రాణాలను కాపాడేందుకు ఆరోగ్యశ్రీని ప్రవేశపెడితే.. ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పథకాన్ని అద్భుతంగా అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం కృష్ణా, గుంటూరు, ఎన్టీయార్ జిల్లాల జోనల్ ఇన్‌చార్జి మెహబూబ్ షేక్ అన్నారు. శనివారం సూర్యారావుపేటలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పేదల కోసం నాన్నగారు ఒక అడుగు ముందుకు వేస్తే.. ఆ తండ్రికి కొడుకుగా పేదల కోసం నేను రెండు అడుగులు ముందుకు వేస్తా.. అని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పిన మాటలను ఆచరణలో చేసి చూపించారని కొనియాడారు. కేవలం ఆరోగ్యశ్రీ పథకం కోసం నాలుగేళ్లలో ప్రభుత్వం రూ.9,025 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. వైద్య, ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

సీఎం జగన్‌కు అండగా ఉందాం

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్య, వైద్య, వ్యాపార రంగం అభివృద్ధికి చిత్తశుద్ధి, అంకిత భావంతో పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్సార్ సీపీని గెలిపించుకుని ఆయన్ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేస్తామని పలువురు నినదించారు. భవానీపురం గాంధీ బొమ్మ రోడ్డులోని విజేత హైస్కూల్ ఆవరణలో శనివారం విద్యా వేత్తలు, వ్యాపారస్తులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు పల్లపోతు మురళీకృష్ణ (కొండపల్లి బుజ్జి) మాట్లాడుతూ నాలుగేళ్ల సీఎం జగన్ జనరంజక పాలనలో వాణిజ్యంతోపాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. అటువంటి యువ ముఖ్యమంత్రికి అండగా ఉండి ఆయన నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందని చెప్పారు. విజేత హైస్కూల్ అధినేత, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చి విద్యార్థుల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధికి మోడల్‌గా ఏపీ అన్ని రంగాల్లో పరుగులు తీస్తోందని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ నాళం నాగేశ్వర రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ, వాణిజ్య ప్రముఖులు కాసుల రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి బుజ్జిని కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి సత్కరించారు.

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్‌బాబు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): వృత్తి విద్యను నేర్చుకున్నవారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎన్టీఆర్ జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్‌బాబు చెప్పారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా శనివారం రావి చెట్టు సెంటర్‌లోని జనశిక్షణ సంస్థాన్ ఆవరణలో సభ జరిగింది. విక్టర్‌బాబు మాట్లాడుతూ చాలా మంది యువత టెక్నికల్ ఆధారిత విద్యను చదవడంపై ఆసక్తి చూపుతున్నారన్నారు. యువతలో నైపుణ్యం పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయన్నారు. వృత్తి విద్య నేర్చుకోవాలనుకునే వారు సమీపంలోని స్కిల్ హబ్ కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. మోడల్ కెరియర్ సెంటర్ యంగ్ ప్రొఫెషనల్ కె.కిషోర్‌బాబు మాట్లాడుతూ వృత్తి విద్యను నేర్చుకున్న వారికి ప్రభుత్వం అనేక పథకాల ద్వారా యూనిట్‌లు ఏర్పాటుచేసుకోడానికి సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేస్తున్నారని చెప్పారు. జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఎంతో మంది యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దామన్నారు. జన శిక్షణ సంస్థాన్ సంస్థ సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

మరింత పనిచేస్తే మెరుగైన ఫలితాలు

డెప్యూటీ ట్రాఫిక్ చీఫ్ మేనేజర్ జాన్ సుధాకర్



రికార్డులను పరిశీలిస్తున్న జాన్ సుధాకర్, పక్కన డీఎం ప్రవీణ్‌కుమార్

ఆటోనగర్(విజయవాడతూర్పు): ఆదాయం బాగుంది.. సిబ్బంది మరింతగా పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ఎన్టీఆర్ జిల్లా డెప్యూటీ ట్రాఫిక్ చీఫ్ మేనేజర్ జాన్ సుధాకర్ అన్నారు. ఆటోనగర్ ఆర్టీసీ డిపోను శనివారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఇప్పటికి వరకు వచ్చిన ఆదాయం.. ఖర్చును పరిశీలించారు. ఇక్కడి వనరులపై డిపో మేనేజరు ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జాన్‌సుధాకర్ మాట్లాడుతూ ఈ ఏడాది డిపో ఆదాయం బాగా ఉందన్నారు. ఇక్కడ సిబ్బంది కూడా కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలన్నారు. రిజర్వేషన్ పొజిషన్‌ను పరిశీలించాలని, ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. బస్సులను పాయింట్‌లో సమయపాలన ప్రకారం ఉంచాలన్నారు. తనిఖీలో అసిస్టెంట్ మేనేజర్ వి.వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తున్నారు

దేవినేని అవినాష్



గడప గడపకు మన ప్రభుత్వంలో దేవినేని అవినాష్

పటమట(విజయవాడతూర్పు): ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శనివారం 12వ డివిజన్ 53వ సచివాలయం పరిధిలోని వెంకట గణేష్‌స్ట్రీట్ నుంచి మొదలై ఉమర్ ఫారూఖ్ స్ట్రీట్, నెహ్రూ రోడ్డు, ట్రెజరీ ఎంప్లాయీస్ కాలనీ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాల కరపత్రాలు అందించి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధిని తెలిపారు. అవినాష్ మాట్లాడుతూ 10 రోజుల నుంచి డివిజన్‌లో తిరుగుతుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, జనరంజక పాలనకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివసించే డివిజన్ అయినా సరే అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. దేవినేని నెహ్రూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన రోడ్లు, చేసిన అభివృద్ధి తర్వాత మళ్లీ ఇప్పుడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో మాత్రమే పనులు శరవేగంగా జరిగి ప్రారంభించామన్నారు. ఈ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పార్కు స్థలంలో రూ.6 కోట్ల వ్యయ అంచనాతో వెచ్చించి సబ్‌స్టేషన్ నిర్మించామని, పేర్కొన్నారు. కార్యక్రమంలో 12వ డివిజన్ ఇన్‌చార్జ్ మాగంటి నవీన్, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు శిఖకొల్లి సుబ్బారావు, ధనేకుల ఇందిరా ప్రియదర్శిని, అబ్దుల్ మహమ్మద్ రహీం, బర్కతుల్లా బేగ్, షేక్ షకీల్, అరిగెళ్ళ అరుణ, దేవి ప్రియదర్శిని, సూరపనేని సరోజిని తదితరులు పాల్గొన్నారు.

పాజిటివ్ దృక్పథంతో ఒత్తిడిని జయించవచ్చు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): వృత్తిపరంగా జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొనే ఒత్తిడిని పాజిటివ్ దృక్పథం అలవర్చుకుని జయించవచ్చని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (రిటైర్డ్) వైస్ చాన్సలర్, సైకాలజిస్ట్ డి.జమున చెప్పారు. సీ రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్లొమో కోర్సు ఇన్ జర్నలిజంలో భాగంగా శనివారం వర్చువల్ విధానంలో ప్రత్యేక ప్రసంగాల కార్యక్రమం జరిగింది. జమున మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న పోటీతత్వంతో జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. దీన్ని అదుపులో ఉంచుకోడానికి పాజిటివ్ దృక్పథంతో పాటుగా నిత్యం శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని చేయడం వల్ల ఒత్తిడిని కొంత వరకు జయించవచ్చునని చెప్పారు. జర్నలిస్టుల్లోనే కాకుండా ప్రతి ఒక్కరిలో ఒత్తిడి ఉంటుందని, గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండటంతో కుటుంబంలోని సభ్యులతో మాట్లాడి బాధను తగ్గించుకునే ప్రయత్నం చేసేవారన్నారు. ప్రస్తుతం మనస్సులోని బాధను ఎదుటి వ్యక్తితో పంచుకునే పరిస్థితులు లేవన్నారు. మనస్సులోని బాధను బయటకు చెప్పడంతో చాలా వరకు ఒత్తిడి తగ్గుతుందని జమున చెప్పారు. మీడియా అకాడమీచైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, మీడియా అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర తిలక్, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్‌బాబు ఆన్‌లైన్ ప్రసంగాలకు సమన్వయకర్తగా వ్యవహరించారు. డిప్లొమో కోర్సు చేస్తున్న వారితో పాటుగా వివిధ ప్రాంతాల్లోని వర్కింగ్ జర్నలిస్ట్‌లు ప్రసంగాన్ని విన్నారు.

దుర్గమ్మకు సారె సమర్పించిన శ్రీకాకుళం గురుభవానీలు



అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద భక్తులు సమర్పించిన సారె



సారె తీసుకొస్తున్న గురు భవానీలు, ఇతర భక్తులు



వెండి పళ్లెంలో అమ్మవారి పాదాలుగా చలిమిడి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో జరుగుతున్న ఆషాఢ మాసోత్సవాలలో భాగంగా శనివారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన గురు భవానీల బృందం అమ్మవారికి సారె సమర్పించారు. అమ్మవారికి సారె సమర్పించేందుకు విచ్చేసిన గురు భవానీలను ఆలయ ఈవో భ్రమరాంబ సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఆలయానికి చేరుకున్న గురు భవానీల బృందం అమ్మవారిని దర్శించుకుని పవిత్ర సారెను సమర్పించారు. అనంతరం మహా మండపం ఆరో అంతస్తుకు గురు భవానీలకు, భక్తులకు పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. గురు భవానీలు, శిష్య బృంద సభ్యులు పాల్గొన్నారు.

సారె సమర్పించిన భక్త బృందాలు..

విజయవాడ నగరానికి చెందిన పలు భక్త బృందాలు, భక్తులు శనివారం అమ్మవారికి సారెను సమర్పించాయి. విజయవాడ సురేష్ బృందానికి చెందిన 70 మంది, గింజుపల్లి శివానీ బృందానికి చెందిన 50 మంది భక్తులు, ఇతర బృందాలకు చెందిన వెయ్యి మందికి పైగా భక్తులు అమ్మవారికి సారెను సమర్పించారు. సారె సమర్పణకు విచ్చేసిన భక్తులను ప్రత్యేక క్యూలైన్‌లో దర్శనానికి అనుమతించారు. అనంతరం మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తి వద్ద సారె సమర్పించారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ..

శనివారం దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ కనిపించింది. వారాంతం కావడంతో హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మరో వైపున తెలంగాణ బోనాల నేపథ్యంలో అమ్మవారికి పలువురు హైదరాబాద్ వాసులు సారెను సమర్పించారు. దీంతో ఆలయ ప్రాంగణంలో రద్దీ కనిపించింది. సర్వ దర్శనం, రూ.100, రూ.300, రూ.500 టికెట్ క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించిన అనంతరం రద్దీ మరింత పెరిగింది. రెండు గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం అమ్మవారి పంచ హారతుల సేవ అనంతరం భక్తుల రద్దీ కనిపించింది.

శారద కళాసమితి సేవలు ఆదర్శం

విజయవాడ కల్చరల్: శారద కళాసమితి సాంస్కృతిక సామాజిక సేవలను ఆదర్శంగా తీసుకోవాలని విద్యావేత్త ఎంసీదాస్ అన్నారు. శారద కళాసమితి 45 వార్షికోత్సవం శనివారం గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించారు. ఎంసీదాస్ మాట్లాడుతూ సాంఘిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో కళాసమితి జాతీయ స్థాయిలో అనేక కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకుడు డోగిపర్తి శంకరరావు మాట్లాడుతూ సంత్సరాలుగా విశేషమైన సేవలను అందిస్తునట్లు తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు, రామారావు, కాంతారావు, సూర్యాకాంతం, సావిత్రి, శోభన్ బాబుతోపాటు పలువురు నటులతో నగరంలో అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యావేత్త డాక్టర్ గుమ్మా సాంబశివ రావు వివిధ సాహితీ సంస్థ ప్రతినిధులు వంశీరామరాజు, బొప్పన నరసింహారావు, పరచూరి విజయలక్ష్మి, పట్టస్వామి సుజాత ప్రసంగించారు. ఎంఆర్‌ఎస్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు. నాట్యాచారిణి పద్మశ్రీ హేమంత్‌ను సంప్రదాయ నృత్యానికి చేసిన సేవలను గుర్తించి ఆత్మీయంగా సత్కరించారు.

వ్యక్తిపై కత్తితో దాడి

పటమట(విజయవాడతూర్పు): గొలుసు కోసం జరిగిన ఘర్షణలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పటమట అయ్యప్పనగర్‌కు చెందిన బత్తిన శ్రీహరి, యనమలకుదురుకు చెందిన బొబ్బన సాయి స్నేహితులు, ఈ నెల 7వ తేదీన బత్తిన శ్రీహరికి చెందిన బంగారు గొలుసు పోయింది. దీనిపై అదేరోజు పటమట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం ఇద్దరు పటమటలోని ఓ బార్‌లో కూర్చుని తాగుతుండగా ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. తన గొలుసు సాయినే తీశాడని శ్రీహరి నిలదీయటంతో గొడవ పెద్దదైంది. దీంతో సాయి తనతో తెచ్చుకున్న కత్తితో శ్రీహరిని భుజం కింద పొడిచాడు. వెంటనే స్థానికులు బాధితుడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగ్గా రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేస్తున్నారు. పటమట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తొలి కాన్పులో ముగ్గురు ఆడ పిల్లలు

పుట్టిన రెండు గంటల తర్వాత ముగ్గురు మృతి


మృతిచెందిన పిల్లలను ఒడిలో పెట్టుకుని బాధపడుతున్న బంధువులు

మదనపల్లె : మొదటికాన్పులో సుఖప్రసవం.. ఒకరి తర్వాత ఒకరు... మొత్తం ముగ్గురు ఆడ పిల్లలు. అదీ కూడా ఆస్పత్రికి తీసుకువెళుతున్న 108 అంబులెన్స్‌లోనే ప్రసవం... అయితే ఆ ఆనందం క్షణాల్లో ఆవిరైపోయింది. పుట్టిన పిల్లలు కొద్దిసేపటికే కన్నుమూశారు. పుంగనూరు నియోజకవర్గం అనుప్పల్లెకు చెందిన శివశంకర్ భార్య టి.పవిత్ర ఏడో నెల గర్భిణి కాగా, ఆమెకు శనివారం పురిటి నొప్పులు వచ్చాయి. అప్పుడు ఇంటివద్ద ఎవరూ లేకపోవడంతో స్థానికులు 108కు సమాచారమిచ్చారు. వాహనం వచ్చిన వెంటనే పవిత్రను మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా గ్రామం నుంచి కొంత దూరం వెళ్లిన వెంటనే మార్గమధ్యంలో నొప్పులు అధికమై 108లోనే సుఖప్రసవం జరిగింది. గంట వ్యవధిలో ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. ప్రసవం అనంతరం అదే వాహనంలో తల్లి, పిల్లలను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. తల్లి పవిత్ర ఏడో నెలలోనే పిల్లలకు జన్మనివ్వడంతో వారు తక్కువ బరువుతో పుట్టారు. రెండు గంటల తర్వాత ముగ్గురు ఆడపిల్లలు అనారోగ్య కారణాలతో మృతిచెందారు.

రైల్వేస్టేషన్లలో లేడీ కిలాడీ గ్యాంగ్


- ఒక్కో స్టేషన్‌లో ఒక్కో పేరుతో ప్రత్యక్షం

తిరుపతి అర్బన్: రైల్వే స్టేషన్లను టార్గెట్ చేసుకుని.. ప్రయాణికుల జేబులను కొల్లగొట్టడమే వృత్తిగా జీవనం సాగిస్తున్న ముగ్గురు లేడీ కిలాడీలను తిరుపతి రైల్వే స్టేషన్‌లో శనివారం పోలీసులు అరెస్టు చేసి 3 సెల్‌ఫోన్లతోపాటు రూ.34,500 స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని తుతుకుడి జిల్లాకు చెందిన ఎం.మీనా (23), ఎస్.రాణి (29), ఏ అంజలి (25) రైల్వే స్టేషన్లను టార్గెట్ చేస్తూ ఒక్కో రైల్వే స్టేషన్‌లో తిష్ట వేసి చోరీలు చేస్తారు. తర్వాత మరో రైల్వే స్టేషన్‌కు వెళ్లి మారు పేర్లతో ఇదే తంతు కొనసాగిస్తారు. వారి భర్తలు వీరున్న సమీపంలోనే కూలి పనులు చేస్తుంటారు. ఇదే సమయంలో వీరు చోరీలకు పాల్పడుతుంటారు. ముగ్గురిపై రైల్వే పోలీసులు ఐదు కేసులు నమోదు చేశారు.

బాత్రూమ్‌లో బీకేర్‌ఫుల్

ఇళ్లల్లో రెండో అత్యంత ప్రమాదకర ప్రదేశం

- అనేక మంది ప్రముఖులు బాత్రూమ్ ప్రమాదాల్లోనే మరణం
- ప్రమాదాల బారిన పడుతున్న వారిలో 60 ఏళ్లు దాటిన వారే ఎక్కువ



సాక్షి, అమరావతి: ప్రపంచవ్యాప్తంగా ఏటా 15 ఏళ్లు పైబడిన వారిలో 2.35 లక్షల మంది బాత్రూమ్‌లో గాయపడుతున్నారని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నివేదిక చెబుతోంది. ఇంట్లో అతి చిన్న గదే అయినప్పటికీ.. వంటగది తరువాత బాత్రూమ్ అత్యంత ప్రమాదకరమైన ప్రదేశం. బాత్రూమ్‌లో సంభవించే ప్రమాదాల కారణంగా ఒక్క యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోనే నిత్యం 370 మంది మరణిస్తున్నారు. మన దేశంలో ఎముకల చికిత్స కోసం వెళుతున్న వారిలో దాదాపు 35నుంచి 45 శాతం మంది బాత్రూమ్‌లో జారిపడి గాయాల పాలైనవారే. ప్రముఖ సినీ నటి శ్రీదేవి దగ్గర్నుంచి తాజాగా చైతన్య విద్యాసంస్థల అధినేత బీఎస్ రావు వరకూ అనేక మంది ప్రముఖుల మరణాలు బాత్రూమ్‌లోనే సంభవించాయి.

ఈ జాగ్రత్తలు పాటించాలి

వదులుగా ఉన్న టాయిలెట్ బౌల్ రిమ్‌పై కూర్చోవడం వల్ల అది అటూ ఇటూ కదిలి శరీరానికి గాయం చేయవచ్చు. ప్లాస్టిక్ సీట్లు పగిలిపోవడం, వ్యక్తి బరువు వల్ల కూలిపోవడం కూడా గాయాలు కలిగించవచ్చు. టాయిలెట్లలో సిగరెట్లు వంటివి పడేయడం వల్ల అవి పేలిపోయే ప్రమాదం కూడా ఉంది. కోసుకుపోవటం, ఎముకలు విరగటం, వెన్నెముకకి గాయాలు, ఫ్రాక్చర్లు, వంటివి మామూలే. సాధారణంగా బాత్రూమ్ ప్రమాదాలు మనం టబ్‌లోంచి బయటకు వస్తున్నప్పుడో, టాయిలెట్ సీటుపై కూర్చున్నప్పుడో, తువ్వాలు తీసుకుంటున్నప్పుడో లేదా జారుడు నేలపై నడిచినప్పుడో జరుగుతాయి. ఇలాంటివి ఆపాలంటే బాత్రూమ్ వాడుతున్నప్పుడు లైట్లు, డోర్ మ్యాట్లు వేయాలి. బాత్రూమ్ నేలను పొడిగా ఉండేలా చూసుకోవడంతో పాటు, పట్టుకోడానికి హ్యాండిల్స్ పెట్టించాలి. పాశ్చాత్య టాయిలెట్‌లో కూర్చుని లేచే సమయంలో హ్యాండిల్ పట్టుకుని లేవాలి. బాత్రూమ్‌కి వెళ్లినప్పుడు లోపల గట్టిగా గడియపెట్టుకోవకపోవడం వృద్ధులకు మంచిది. షవర్ కింద స్నానం చేసే సమయంలో స్టూల్ వాడాలి. చల్లని నీటితో స్నానం చేసినప్పుడు ముందుగా తలపై కాకుండా పాదాలపై నీటిని పోసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

చరిత్రలో కొన్ని దుర్ఘటనలు

- చైనాలోని జిన్ రాష్ట్ర పాలకుడు క్రీస్తు పూర్వం 581లో టాయిలెట్ పిట్‌లో పడి మరణించాడు.
- చరిత్రలో మర్చిపోలేని దుర్ఘటన ఒకటి 1184 జూలై 26న సంభవించింది. 'ఎర్ఫర్ట్ లెట్రిన్ విపత్తు'గా పిలిచే ఈ ప్రమాదం రోమన్ చక్రవర్తి హెన్రీ అనధికార సమావేశం నిర్వహిస్తుండగా.. దానికి హాజరైన వారి బరువు కారణంగా చెక్క భవనం రెండవ అంతస్తు నేల కూలిపోయింది. కొంతమంది గ్రౌండ్ ఫ్లోర్ కింద ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో పడి మునిగిపోవడంతో 60 మంది మరణించారు.
- 1760లో గ్రేట్ బ్రిటన్‌కు చెందిన కింగ్ జార్జ్ అక్టోబర్ 25న టాయిలెట్‌లో మరణించాడు.
- 1945లో జర్మన్ జలాంతర్గామి ఒక టాయిలెట్ ప్రమాదంలో మునిగిపోయింది.
- 1983 జూన్ 2న ఎయిర్ కెనడా విమానం -797 వెనుక లావెటరీలో మంటలు చెలరేగి విమానం మొత్తం కాలిపోయింది. ప్రమాదంలో 23 మంది మరణించారు.
- బ్రిటిష్ వ్యాపారవేత్త, కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు క్రిస్టోఫర్ షేల్ జూన్ 26, 2011న గ్లాస్టన్‌బరీ ఫెస్టివల్‌లో పోర్టబుల్ టాయిలెట్‌లో గుండెపోటుతో చనిపోయాడు.
- టాయ్‌లెట్ల ఫిట్టింగ్‌లు సరిగ్గా లేకపోవడం వల్ల ఏటా దాదాపు 10 వేల ఓడలు ప్రపంచవ్యాప్తంగా మునిగిపోతున్నాయి.

వృద్ధుల ప్రాణాలు తీస్తున్నాయ్



ఇంట్లో 65 ఏళ్లు పైబడిన పెద్దవారు ఉంటే.. బాత్రూమ్ ప్రమాదాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. ప్రతి నలుగురిలో ముగ్గురు వృద్ధులు ఏడాదికి ఒకసారైనా బాత్రూమ్‌లో జారిపడే అవకాశం ఉంది. ఈ ప్రమాదాల్లో 65 శాతం చిన్న గాయాలతో సరిపెట్టినా.. మిగతా 35 శాతం మాత్రం ప్రాణాలు తీస్తున్నాయి. మన దేశంలో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం.. దేశంలో 42 శాతం మంది టాయిలెట్లలో 7 నుంచి 10 సార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. 58 శాతం మంది 11 నుంచి 15 సార్లు పడిపోతున్నారు. సరైన తలుపులు లేకపోవడం ప్రమాదానికి వంద శాతం కారణమవుతుండగా, జారే ఫ్లోర్ 91.9 శాతం, బాత్రూమ్ పరిమాణం 80.3 శాతం, ఎత్తైన తలుపు థ్రెషోల్డ్ 53.5 శాతం, నాన్-స్కిడ్ మ్యాట్ లేకపోవడం 99.5 శాతం, గ్రాబ్ బార్‌లు లేకపోవడం 97 శాతం, ఎగ్జాస్ట్ ఫ్యాన్ లేకపోవడం 96.6 శాతం, బాత్రూమ్‌లో వెలుతురు సరిపోకపోవడం వల్ల 94.4 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. వేడి నీటి వినియోగం 89.9 శాతం, సీట్ ఉపరితలం 55.6 శాతం, ప్రవేశ ద్వారం వద్ద లైట్ స్విచ్ లేకపోవడం 53 శాతం, చిందరవందరగా ఉన్న మార్గం వంటివి 39.4 శాతం కారణమవుతున్నాయి. ఎన్‌సీబీఐ మార్కెటింగ్ ఏజెన్సీ నివేదిక ప్రకారం.. 11 శాతం హార్ట్ అటాక్‌లు బాత్రూమ్‌లోనే వస్తున్నాయి. మలవిసర్జనకు వెళ్లినప్పుడు లేదా స్నానం చేస్తున్న సమయంలో ఇవి సంభవిస్తున్నాయి.

అప్రమత్తంగా ఉండండి



బాత్రూమ్‌లో మరణించే వారిలో ఎక్కువ శాతం హార్ట్ అటాక్ వల్లే సంభవిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం చల్లని నీటితో తలస్నానం చేసినప్పుడు.. ఆ నీటిని తలపై పోసుకుంటే శరీరంలో ఆ భాగం చల్లగా మారుతుంది. దీంతో రక్తనాళాలు వెంటనే అలర్ట్ అయ్యి రక్తాన్ని ఒక్కసారిగా పైకి పంపిస్తాయి. దీనివల్ల తల భాగం వైపు రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా ఒక్కసారిగా బ్లడ్ ప్రెషర్ పెరిగి హార్ట్ అటాక్ వస్తుంది. కొన్నిసార్లు పక్షవాతం కూడా రావచ్చు. జారి పడిపోయినప్పుడు తల నరాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. వెన్నుపూస కూడా విరగవచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలి.

– డాక్టర్ సుధాకర్ కనపర్తి, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణుడు, విజయవాడ

ఈ-క్రాప్ నమోదుకు ప్రత్యేక యాప్

▶ మొదటి పేజీ తరువాయి

జాయింట్ అజమాయిషీ కింద ఈ-పంట నమోదు చేస్తున్నారు. ఇందుకోసం నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ)సౌజన్యంతో ప్రత్యేకంగా యాప్‌ను డిజైన్ చేశారు. వెబ్‌ల్యాండ్, సీసీఆర్సీ (పంటసాగు హక్కు పత్రం) డేటాతో అనుసంధానించిన యాప్‌లో రైతు ఆధార్ నెంబర్ కొట్టగానే అతని పేరిట ఏ ఏ సర్వే నెంబర్లలో ఎంత విస్తీర్ణంలో వ్యవసాయ, కౌలు భూములున్నాయో తెలిసిపోతుంది. తొలుత ఆధార్, వన్ బీ, జాతీయ చెల్లింపుల సహకార సంస్థ (ఎన్పీసీఐ), ఆధార్‌తో లింక్ అయిన బ్యాంకు ఖాతా వివరాలు, ఫోన్‌నెంబర్, సీసీఆర్సీ కార్డుల వివరాలను ఈ యాప్‌లో నమోదు చేస్తారు. ఆ తర్వాత వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, సర్వే సహాయకులతో కలిసి ప్రతిరోజు కనీసం 50 ఎకరాలకు తక్కువ కాకుండా క్షేత్రస్థాయి పరిశీలనకు చేస్తారు. యాప్‌లో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో సరిపోల్చుకుని అంతా ఒకే అనుకుంటే జియో కోఆర్డినేట్స్‌తో సహా పంట ఫొటోను తీసి అప్‌లోడ్ చేస్తారు.

జియో ఫెన్సింగ్ ద్వారా సరిహద్దుల గుర్తింపు..

ఈసారి కొత్తగా జియో ఫెన్సింగ్ ఫీచర్‌ను తీసుకొచ్చారు. మొన్నటి వరకు సాగుచేసే పొలానికి కాస్త దూరంగా నిలబెట్టి ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తే సరిపోయేది. కానీ, ఇక నుంచి ఖచ్చితంగా సాగుచేసే పొలంలో నిలబెట్టి జియో ఫెన్సింగ్ ద్వారా సరిహద్దులు నిర్ధారించిన తర్వాతే ఫొటోలు తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అంతేకాదు.. గిరిజన రైతులు సాగుచేసే అటవీ భూముల (ఆర్ఓఎఫ్ఆర్) డేటా ఉన్న గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గిరి భూమి వెబ్‌సైట్‌తో అనుసంధానం చేస్తున్నారు. తద్వారా ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో గిరిజనులు సాగుచేసే పంటల వివరాలు కూడా పక్కాగా ఈ-క్రాప్‌లో నమోదు చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. పంటసాగు హక్కు పత్రం (సీసీఆర్సీ) కలిగిన రైతులతో పాటు సీసీఆర్సీ కార్డుల్లేని రైతుల వివరాలను నమోదు చేసేలా యాప్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు.

ఈ-ఫిష్ డేటాతో అనుసంధానం

ఖాళీగా ఉంటే నో క్రాప్ అని, ఆక్వా సాగవుతుంటే ఆక్వాకల్చర్ అని, వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తుంటే నాన్ అగ్రి ల్యాండ్ యూజ్ అని నమోదు చేస్తున్నారు. డూప్లికేషన్‌కు తావులేకుండా ఉండేందుకు ఈ-ఫిష్ డేటాతో ఇంటిగ్రేట్ చేశారు. ఈ-క్రాప్ నమోదు పూర్తికాగానే రైతుల ఫోన్ నెంబర్లకు డిజిటల్ రశీదు, వీఏఏ/వీహెచ్ఏ, వీఆర్ఏల వేలిముద్రలతో పాటు చివరగా రైతుల వేలిముద్రలు (ఈకేవైసీ) తీసుకోవడం పూర్తికాగానే రైతు చేతికి భౌతికంగా రశీదు అందజేస్తారు. ప్రతీ సీజన్‌లోనూ నూరు శాతం ఈ-పంట నమోదు చేయగా, ఖరీఫ్-22లో 92.4 శాతం ఈకేవైసీ నమోదు చేశారు. గడిచిన రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 97.47 శాతం ఈకేవైసీ నమోదు చేశారు. ఇక ఈసారి ఈ-పంటతో పాటు నూరు శాతం ఈకేవైసీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సెప్టెంబర్ 20 కల్లా ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తిచేసి సామాజిక తనిఖీ కోసం ఆర్బీకేల్లో ఈ-పంట జాబితాలను ప్రదర్శిస్తారు. అభ్యంతరాల పరిశీలన తర్వాత సెప్టెంబర్ 30న తుది జాబితాలను ప్రదర్శిస్తారు.

బోరుబావి నుంచి గ్యాస్.. ఎగసిపడిన అగ్నికీలలు

▶ మొదటి పేజీ తరువాయి

నాలుగేళ్ల కిందట బోరుబావి తవ్వారు. ప్రస్తుతం రాజోలుకు చెందిన శ్రీనివాస్ అనే రైతు ఈ బోరుబావి నుంచి తన చెరువులోకి నీటిని తోడుతున్నాడు. ఈ బోరుబావి నుంచి శనివారం తెల్లవారుజామున ఒక్కసారిగా గ్యాస్ పైకి రావడంతోపాటు మంటలు ఉధృతంగా ఎగసిపడ్డాయి. సుమారు 20 అడుగుల ఎత్తులో ఎగసిపడుతున్న మంటలను గమనించిన ఆక్వా రైతులు వెంటనే ఓఎన్జీసీ, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఓఎన్జీసీ, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని బోరు బావి నుంచి గ్యాస్ వస్తుందని, బావి అడుగున ఉన్న విద్యుత్ మోటారులో సాంకేతిక లోపం కారణంగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు ఎగసిపడుతున్నాయని నిర్ధారించారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తుండగా, మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్యాస్ పైకి రావడం ఆగిపోయింది. దీంతో మంటలు కూడా ఆగిపోయాయి. వెంటనే ఓఎన్జీసీ, రాజోలు అగ్నిమాపక సిబ్బంది కలసి ఇసుక, నీటితో బోరుబావిని పూర్తిగా పూడ్చివేశారు. ఓఎన్జీసీ, గెయిల్ సంస్థలకు చెందిన పైప్‌లైన్లు ఆ ప్రాంతంలో లేవని, అయినప్పటికీ ఈ బోరుబావి నుంచి గ్యాస్ ఎలా వచ్చిందనే విషయాన్ని పరిశీలిస్తామని ఓఎన్జీసీ అధికారులు తెలిపారు. బోరుబావి నుంచి గ్యాస్, మంటలపై ఎటువంటి భయాందోళనలు చెందవద్దని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజలకు సూచించారు. దగ్గరలో ఇళ్లు లేకపోయినా ఆ బోరుబావి వద్దకు ఎవరూ వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని రాజోలు సీఐ శేఖర్‌బాబు తెలిపారు.

జిల్లా వార్తలు

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

- రేంజ్ పరిధిలో 3,340 మంది..
- కేటగిరీల వారీగా విభజన
- 3,340 షీట్ల సమగ్ర పరిశీలన
- ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్


ఏలూరు వన్‌టౌన్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఐజీ అశోక్‌కుమార్, చిత్రంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

సాక్షి ప్రతినిధి, ఏలూరు: రౌడీషీటర్లపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నేరాల తీవ్రత, రౌడీషీట్ ఉన్న వ్యక్తి నేరం చేస్తున్న తీరు, కేసుల సంఖ్య ఇలా కీలక అంశాలను ప్రామాణికంగా తీసుకుని రౌడీషీటర్లను కేటగిరీవారీగా విభజించనున్నారు. ఏఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్సైలు స్వయంగా ప్రతి షీటర్ పరిస్థితిని పరిశీలించి సమాచారం తెప్పించుకుని ఎస్పీలకు నివేదించేలా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు రేంజ్ పరిధిలోని ఆరు పోలీస్ జిల్లాల్లో 3,340 మంది రౌడీషీటర్లు ఉన్నారు. వీరిలో 80 శాతం మందిపై 15 ఏళ్లుగా రౌడీషీట్ కొనసాగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముందస్తుగా రౌడీషీటర్లపై తీవ్ర నిఘా పెట్టేలా ఏలూరు రేంజ్ డీఐజీ జీవీవీ అశోక్‌కుమార్ ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.

సమగ్ర దర్యాప్తు

రౌడీషీటర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు పిలిచి సత్ప్రవర్తనతో మెలగడం, గొడవల్లో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించి పంపిస్తున్నారు. డీఎస్పీలు, ఎస్పీలు కూడా కౌన్సెలింగ్‌లు ఇస్తున్నారు. అలాగే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. ఇదంతా 15 ఏళ్లుగా పోలీస్ శాఖలో రొటీన్‌గా జరుగుతున్న తంతు. రౌడీషీటర్ల నేరాల సంఖ్య, పెండింగ్ కేసులు, ప్రాసిక్యూషన్, రౌడీషీటర్‌కు ఎవరి అండ ఉందనే అంశాలపై సమగ్ర దర్యాప్తు లేదు. ఈ పరిణామాల క్రమంలో నేరాల తీవ్రత కేసుల సంఖ్యకు అనుగుణంగా ఏ, బీ, సీ కేటగిరీలుగా రౌడీషీటర్లను విభజించి చర్యలు తీసుకోనున్నారు. ఇది ఏలూరు రేంజ్‌లో జరుగుతున్న కార్యాచరణ. ఎస్పీలే స్వయంగా ప్రతి షీట్‌ను పరిశీలించి స్థానిక పరిస్థితులు, అధికారుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని, అలాగే అవసరమైతే మరి కొందరిపై కొత్తగా రౌడీషీట్‌ను తెరవాలని డీఐజీ ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.

ఆరు జిల్లాల్లో విభజన ప్రక్రియ

రేంజ్ పరిధిలోని కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల పరిధిలో 3,340 మంది రౌడీషీటర్లు ఉన్నారు. వీరిలో వైట్‌కాలర్ నేరస్తులు మొదలు కిరాతక హత్యలు చేసిన వారు అందరిపై రౌడీషీట్లు ఉన్నాయి. ప్రమాదకరమైన రౌడీల ప్రమేయం ఉన్న కేసులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పెండింగ్ కేసుల్లో ట్రయిల్ వేగంగా పూర్తిచేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి జిల్లాలో ఎస్పీ నేతృత్వంలో ఏఎస్పీ, డీఎస్పీలు క్రైమ్ రికార్డులను పరిశీలించడంతో పాటు గత పదేళ్లుగా రౌడీషీటర్ స్థితిగతులు, నేరప్రవృతి, తెరచాటు వ్యవహారాలు ఇలా అన్నికోణాల్లో పరిశీలించి నివేదికలు ఇస్తే ఎస్పీ తుది నిర్ణయం తీసుకుంటారు. రౌడీషీటర్ సత్ప్రవర్తనతో ఉంటే దానికి అనుగుణంగా చర్యలు ఉంటాయి. అలాగే పోక్సో కేసులు, హింసాత్మక ఘటనలకు పాల్పడేవారు, హత్యలు, తరచూ వివాదాలు, దొమ్మీలు చేస్తున్నవారిని గుర్తించి కొత్తగా రౌడీషీట్ తెరవాలని నిర్ణయించారు. ఏ కేటగిరీలో ఏ ప్లస్ రౌడీషీటర్లు, కీలక కేసుల్లో ఉన్న వ్యక్తులు, బీ కేటగిరీలో కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్న వ్యక్తులు, సీ కేటగిరీలో వివాదాలు, గొడవలు, పంచాయితీలు చేస్తున్న రౌడీషీటర్లు ఉండేలా జాబితాలు సిద్ధం చేస్తున్నారు.

జిల్లా	రౌడీషీటర్లు
కృష్ణా	741
పశ్చిమగోదావరి	340
ఏలూరు	592
తూర్పుగోదావరి	729
బీఆర్ అంబేడ్కర్ కోనసీమ	385
కాకినాడ	553

నెలలో వివరాలందించేలా..

ఆరు పోలీస్ జిల్లాల్లో రౌడీషీటర్ల కేటగిరీ విభజనకు సమగ్ర పరిశీలన క్షుణ్ణంగా జరుగుతుంది. నెల రోజుల వ్యవధిలో ప్రక్రియను పూర్తిచేసి అన్ని జిల్లాల నుంచి వివరాలు తీసుకుంటాం. రౌడీషీటర్లపై ఉన్న పెండింగ్ కేసులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు.

– జీవీవీ అశోక్‌కుమార్, డీఐజీ

గంజాయి రవాణాపై నిఘా

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ పరిధిలోని జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటుచేశామని డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు. ఏలూరు వన్‌టౌన్ స్టేషన్‌ను ఎస్పీ డీ.మేరీ ప్రశాంతితో కలిసి ఆయన శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రేంజ్‌లో గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కఠిన వైఖరి అవలంబిస్తామన్నారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రవాణాను అరికట్టేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. రేంజ్‌లో నాలుగేళ్లలో 910 గంజాయి కేసులు నమోదు చేసి, రెండు వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేశామన్నారు. 85 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 15 మందిపై పీడీ యాక్ట్‌లు నమోదు చేయగా, మరో 605 మందిపై సస్పెక్ట్ షీట్ తెరిచామని చెప్పారు. గంజాయి, మత్తుపదార్థాల రవాణా, విక్రయాల సమాచారం అందించేలా ప్రభుత్వం 14500 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిర్ణయం మేరకు నేరాలు చేసేందుకు భయపడేలా చర్యలు ఉంటాయని డీఐజీ అశోక్‌కుమార్ తెలిపారు.

సాహితీ సేవకుడిని వరించిన పురస్కారం

నేడు కుసుమ ధర్మన్న సాహితీ సేవా పురస్కారం అందుకోనున్న కలిమిశ్రీ


కలిమిశ్రీ

కృష్ణాడెస్క్: సాహితీ సేవకుడు నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీని కుసుమ ధర్మన్న సాహితీ సేవా పురస్కారం వరించింది. పత్రిక, సేవా కార్యక్రమాల ద్వారా వందలాది మంది కవులను, సాహితీవేత్తలను ప్రోత్సహిస్తూ సాహితీ సేవలో తరిస్తున్న నవ మల్లెతీగ మాస పత్రిక ఎడిటర్ కలిమిశ్రీ ఆదివారం విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందుకోనున్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో జన్మించిన కలిమిశ్రీ అసలు పేరు కలిమికొండ సాంబశివరావు. తన కవితలు, కార్టూన్లను పత్రికలకు పంపే క్రమంలో కలం పేరుగా కలిమిశ్రీ అని పెట్టుకున్నాడు. ఆంధ్రపత్రిక ద్వారా జర్నలిస్టుగా అరంగేట్రం చేసిన ఆయన ఆ తర్వాత పలు దిన, వార పత్రికల్లో పనిచేశారు. మల్లెతీగ మాస పత్రికను ప్రారంభించి తర్వాత దానిని నవ మల్లెతీగగా పేరు మార్చారు. తన పత్రిక ద్వారా 100 మంది కొత్త కవుల్ని తయారు చేశారు. 250 మంది కవుల రచనల్ని ప్రచురిస్తూ ప్రోత్సహిస్తున్నారు. దాదాపు 200 పుస్తకావిష్కరణ సభలు, దాదాపు వెయ్యి సాహిత్య సభలు నిర్వహించి సాహితీ సేవలో పునీతులయ్యారు. కవులకు, రచయితలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. యూ ట్యూబ్ చానల్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో లబ్ధ ప్రతిష్టులైన కవులు, రచయితలతో పాటు వర్ధమాన రచనలను విజువలైజ్ చేసి ప్రసారం చేస్తున్నారు. మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ ద్వారా గత ఏడాది రెండు రోజుల పాటు విజయవాడలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు' పేరుతో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, కళాకారుల సమ్మేళనం నిర్వహించారు. మంచి సాహిత్యాన్ని రికార్డు చేయాలనే సత్సంకల్పంతో పదేళ్లుగా మల్లెతీగ పురస్కారాన్ని నెలకొల్పి కవులకు అందజేస్తున్నారు. తాజాగా 16వ తేదీ ఆదివారం విజయవాడలో కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం అందుకోతున్న సందర్భంగా కలిమిశ్రీని పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.

క్లీన్ అండ్ పింక్




పింక్ టాయిలెట్‌ను పరిశీలించిన వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

స్వచ్ఛత, శుభ్రతే లక్ష్యంగా విజయవాడ నగర పాలక సంస్థ మరో అడుగు ముందుకేసింది. మహిళ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విజయవాడ బెంజి సర్కిల్ ప్రాంతంలో పింక్ టాయిలెట్‌ను నిర్మించారు. రూ. 20 లక్షల వ్యయంతో మహిళలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు దీనిలో కల్పించారు. తల్లులు తమ బిడ్డలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గది, శానిటరీ న్యాప్కిన్స్ కోసం వెండింగ్ మిషన్, ప్రయాణాలు చేసే వారు ఫ్రెష్ అవడానికి ప్రత్యేక సదుపాయాలు, బాత్ రూమ్స్ ఏర్పాటు చేశారు. శనివారం ఈ టాయిలెట్‌ను వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. నిర్మాణం పూర్తయ్యిందని త్వరలో దీనిని ప్రారంభిస్తామని చెప్పారు.

- పటమట(విజయవాడతూర్పు)

మ్యాన్‌హోల్‌లో పడి పారిశుద్ధ్య కార్మికుడి మృతి

గుణదల(విజయవాడతూర్పు): వీఎంసీ పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న దాబా మాణిక్యాలరావు(45) ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్ పడి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. నున్న ప్రాంతానికి చెందిన మాణిక్యాలరావు విధి నిర్వహణలో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో బాడవపేటలోని జక్రయ వీధిలో డ్రెయిన్ క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి పోయాడు. తోటి ఉద్యోగులు బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. ఘటనపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాధునిక సర్జరీలతో అద్భుతాలు

- జీజీహెచ్‌లో వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డే వేడుకలు
- పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు అత్యాధునిక శస్త్రచికిత్సలతో రోడ్డు ప్రమాద బాధితులు, రోగులకు అత్యాధునిక ఆపరేషన్లు చేసి నూతన జీవితాలు ప్రసాదిస్తూ అత్యద్భుతాలు సృష్టిస్తున్నారని ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ అన్నారు. వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా శనివారం ప్లాస్టిక్ సర్జరీ వైద్య విభాగం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో చెయ్యి, కాలు, ఇతర అవయవాలు దెబ్బతిన్న వాటిని సరిచేయడంలో ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఎంతో కీలకమైందన్నారు. ప్రమాదం జరిగిన ఆరు గంటల్లో ఆసుపత్రికి తీసుకొస్తే అవయవాలు సరిచేయడం కుదురుతోందన్నారు. క్యాజువాల్టీలో ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. శుక్రవారం 11 ఆపరేషన్లు చేసి ఏపీలోనే అరుదైన రికార్డు సృష్టించిన ప్లాస్టిక్ సర్జరీ వైద్య విభాగాధిపతి డాక్టర్ సుమితా శంకర్, ఇతర వైద్యులను డాక్టర్ కిరణ్‌కుమార్ అభినందించారు. ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా వార్డులో కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గంగా భవానీ, డాక్టర్ నజ్మ, డాక్టర్ చంద్రలేఖ, డాక్టర్ నిశాంత్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి నగరానికి చెందిన భక్తులు వాసిరెడ్డి పార్థసారథి, అనురాధ దంపతులు శనివారం రూ.లక్ష విరాళాన్ని అందచేశారు. అమ్మవారి భక్తులు జరిగే నిత్యాన్నదాన సేవలో ఈ విరాళాన్ని వనియోగించాలని దుర్గగుడి అధికారులను కోరారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందచేశారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 16-7-2023





బార్బీ రేఖ

అమెరికా బొమ్మల కంపెనీ 'మ్యాటల్' 1959లో ఫ్యాషన్ డాల్ 'బార్బీ'ని లాంచ్ చేసింది. జర్మన్ అందాల బొమ్మ 'బిల్డ్'ను స్ఫూర్తిగా తీసుకొని సృష్టించిన 'బార్బీ' తరాలకు అతీతంగా చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరినీ ఆకట్టుకుంటూనే ఉంది. ఈ నెల 21న హాలీవుడ్ లైవ్-యాక్షన్ మూవీ 'బార్బీ' విడుదల కానుంది. దీనికి సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ ప్రచారంతో సంబంధం లేకపోయినా 'మింత్ర' సృష్టించిన చిత్రాలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.

68 సంవత్సరాల రేఖను ఏఐ పవర్‌తో అందాల బార్బీ బొమ్మగా మార్చి నెటిజనులను అబ్బుర పరిచింది ఇండియన్ ఫ్యాషన్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ మింత్ర.

వైరల్

ఖలునికి నిలువెల్లా విషము గదరా సుమతీ!

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ భార్య అమృత సోషల్ మీడియాలో పాపులర్. ఆమెకు ఎంతో మంది ఫాలోవర్స్ ఉన్నారు. జంతుప్రేమికురాలైన అమృత పాము, ఒకరకం బల్లితో దిగిన ఫొటోలు ట్విట్టర్‌లో వైరల్ అయ్యాయి. ఈ ఫొటోలకు...

'అత్యంత ప్రమాదకరమైన, విషతుల్యమైన జంతువు మనిషి మాత్రమే' అనే కాప్షన్ ఇచ్చింది అమృత.

'ఫొటోల కంటే మీ కాప్షన్ అద్భుతంగా ఉంది'

'సాటిజీవుల పట్ల మనకు ఉండాల్సిన ప్రేమను అందంగా అద్దం పట్టిన ఫొటోలు ఇవి'... అంటూ నెటిజనులు స్పందించారు.

తన ట్విట్టర్ ప్రొఫైల్ బయోలో బ్యాంకర్, ప్లేబ్యాక్ సింగర్, సోషల్ వర్కర్ అని రాసుకుంది అమృత.



ఏడ్చిన పిల్లాడు ఎంచక్కా నవ్వాడు



ఇంట్లో చూసుకునేవారు ఎవరూ లేకపోవడంతో ఒక మహిళ తన ఆరునెలల పిల్లాడిని ఎత్తుకొని అహ్మదాబాద్(గుజరాత్)లోని పరీక్షాకేంద్రానికి వచ్చింది. ఇంకొద్దిసేపట్లో పరీక్ష ప్రారంభం అవుతుందనగా పిల్లాడు ఏడుపు లంకించుకున్నాడు.

ఎంతకీ ఏడుపు ఆపడం లేదు.

'వెనక్కి తిరిగి పోవాలా? పరీక్ష రాయాలా?' అనే డైలామాలో ఉన్నప్పుడు 'నేనున్నాను' అంటూ సీన్‌లోకి వచ్చింది కానిస్టేబుల్ దయాబెన్.

'అక్కా, నేను పిల్లాడిని చూసుకుంటాను. నువ్వెళ్లి హాయిగా పరీక్ష రాయ్' అని చెప్పింది.

ఆ పిల్లాడి తల్లి దయాబెన్‌కు థ్యాంక్స్ చెప్పి ఎగ్జామ్‌హాల్‌లోకి వెళ్లింది.

దయాబెన్ తన హావభావాలతో పిల్లాడిని ఏడుపు నుంచి నవ్వుల్లోకి జంప్ చేయించింది.

'నన్ను నవ్వించినందుకు థ్యాంక్స్' అని పిల్లాడు దయాబెన్ కళ్లలోకి చూస్తూ చెబుతున్నట్లుగా ఉన్న ఫొటోలు ట్విట్టర్‌లో వైరల్ అయ్యాయి. కానిస్టేబుల్ దయాబెన్ దయాగుణాన్ని నెటిజనులు వేనోళ్ల పొగిడారు.

పూల బామ్మ పులకించిన వేళ

సంచలనాలు, అద్భుతాలు మాత్రమే 'వైరల్'కి అర్థం కాదని నిరూపించిన వీడియో ఇది...

పుణెలో ఒక బామ్మ తన పూలదుకాణంలో కూర్చొని పూలు అల్లుతుంది. నిజానికి ఇదొక సాధారణ దృశ్యం. అయితే ఈ దృశ్యంలో ఆర్టిస్ట్ చైతన్యకు శ్రమజీవన సౌందర్యం కనిపించింది. తన స్కెచ్‌బుక్ తీసి బామ్మను స్కెచ్ వేయడం ప్రారంభించాడు. స్కెచ్ పూర్తయిన తరువాత బామ్మకు చూపిస్తే...

ఆమె కళ్లలో ఎంత సంతోషమో!

బామ్మకు ఆ స్కెచ్ ఎంతగానో నచ్చేసింది. 'ఆ దృశ్యం ఎంత అద్భుతంగా ఉందంటే... చుట్టుపక్కల ఎన్ని శబ్దాలు వినిపిస్తున్నా బామ్మ దృష్టి పూలమీద మాత్రమే ఉంది. పూల అల్లికలో అపారమైన ఆనందాన్ని పొందుతుంది' అని రాశాడు చైతన్య.

ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియో 2.4 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'ఇష్టమైన పనిలోనే అంతులేని సంతోషం దొరుకుతుంది అని చెప్పే వీడియో ఇది' అని కామెంట్ సెక్షన్‌లో స్పందించిన వారు ఎందరో.



D కంపెనీలో ఒక రోజు



వీధి రౌడీ నుంచి మాఫియా డాన్ వరకు దావూద్ ఇబ్రహీం నేర పరిణామ క్రమాన్ని దగ్గరి నుంచి చూసింది జర్నలిస్ట్ షీలాభట్. ఆమె దావూద్‌ను ఎన్నోసార్లు ఇంటర్వ్యూ చేసింది.

1970లో...'చిత్రలేఖ' మ్యాగజైన్‌లో మాఫియా డాన్ కరీమ్‌లాలాతో షీలాభట్ ఉన్న ఫోటోను చూసి ఆమెకు కాల్ చేశాడు దావూద్.

అప్పుడు దావూద్ 'జస్ట్ ఏ క్రిమినల్' మాత్రమే.

'మీరు నాకు ఒక సహాయం చేయాలి. ముంబైలోని గవర్నమెంట్ రిమాండ్ హోమ్‌లో ఉన్న అమ్మాయిలను కరీమ్‌లాలా మనుషులు వేధిస్తున్నారు. మీరు వాళ్ల దుర్మార్గాల గురించి పత్రికల్లో రాయాలి' అని షీలాను అడిగాడు దావూద్.

'దావూద్ అంటే భయం కంటే ప్రయాణ ఖర్చుల గురించి బాధే నాలో ఎక్కువగా ఉండేది' అని దుబాయ్ ప్రయాణాన్ని గుర్తు చేసుకొని నవ్వుతూ చెప్పింది షీలా.

ఒకసారి దావూద్‌ను ఇంటర్వ్యూ చేయడం కోసం దుబాయ్‌కు వెళ్లింది. 'లెట్స్ ఈట్' అంటున్నాడే తప్ప ఇంటర్వ్యూకు మాత్రం 'నో' అంటున్నాడు దావూద్. మూడురోజుల తరువాత మాత్రం ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఒక మర్డర్ గురించి మాట్లాడుతూ 'వాడిని నేను చంపి ఉండకపోతే, వాడు నన్ను కచ్చితంగా చంపేవాడు. షీలాజీ... మీరే చెప్పండీ. నేను చేసింది ఏమైనా తప్పంటారా?' అని అమాయకంగా ముఖం పెట్టాడు దావూద్!

తాజాగా ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలాంటి విషయాలెన్నో చెప్పింది షీలాభట్.

క్లాసిక్+వెస్ట్రన్ =ఫైర్



మన కథాకళికి పాప్ పాట జత చేస్తే ఎలా ఉంటుంది?

రెండు కళ్ల చాలనంత అద్భుతంగా ఉంటుందని చెప్పడానికి ఈ వైరల్ వీడియోనే సాక్ష్యం.

అమెరికన్ సింగర్, సాంగ్ రైటర్ గోమెజ్, నైజీరియన్ సింగర్, ర్యాపర్ రెమోల 'బేబీ కామ్‌డౌన్' పాట సెన్సేషనల్ గ్లోబల్ హిట్ అయింది. ప్రపంచవ్యాప్తంగా ఈ పాటకు తమదైన క్రియేటివ్ ట్విస్ట్ ఇస్తున్నారు కళాకారులు


మనదేశం విషయానికి వస్తే...

ముగ్గురు మహిళా డ్యాన్సర్లు 'బేబి కామ్‌డౌన్' పాటకు వేసిన కథాకళీ స్టెప్పులు 'వారెవా' అనిపించాయి.

ముఖ్యంగా వారి ఎక్స్‌ప్రెషన్స్ 'అదరహో' అన్నట్లుగా ఉన్నాయి. డ్యాన్సర్ శెయాలి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో 10 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. క్లాసిక్+వెస్ట్రన్ =ఫైర్ అని నెటిజనులు స్పందించారు.

ఈ సీజన్‌లో...

టైఫాయిడ్ ముప్పు తప్పించుకోండి!



ఇది చినుకుల కాలం. వర్షాకాలంలో డ్రైనేజీలు పొంగుతూ... మానవ విసర్జకాలు మంచినీళ్లతో కలవడం మామూలే. ఆ నీళ్లు తాగడం, అలా కలుషితమైన నీళ్లతో వండిన ఆహారాలతో టైఫాయిడ్ రావడం సాధారణం. మురికివాడలూ, పారిశుధ్యవసతి అంతగా లేని ప్రాంతాల్లో ఇది ఇంకా ఎక్కువ. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియమ్ టైఫాయిడ్ జ్వరానికి కారణం. ఇదే జాతికి చెందిన సాల్మొనెల్లా పారాటైఫీ అనే మరో రకం బ్యాక్టీరియా కూడా ఉంది. కాకపోతే దీంతో తీవ్రత కాస్తంత తక్కువ. ఈ సీజన్‌లో టైఫాయిడ్ వచ్చేందుకు అవకాశాలు ఉండటంతో ఈ జ్వరంపై అవగాహన కోసం ఈ కథనం.

టైఫాయిడ్ బ్యాక్టీరియా మనుగడ సాగించేది కేవలం మానవ శరీరంలోనే. కొంతమందిలో దీని లక్షణాలేమీ బయటకు కనిపించవు. కానీ వారి నుంచి ఇతరులకు బ్యాక్టీరియా వ్యాపించినప్పుడు ఇతరుల్లో టైఫాయిడ్ బయటపడవచ్చు. ఇలా లక్షణాలు లేకుండా వ్యాప్తి చేసేవారిని క్యారియర్స్ అంటారు. మురికిగా ఉండే మెస్‌లూ, క్యాంటీన్లు, అపరిశుభ్రమైన హోటళ్లలో పనిచేసేవారిలో ఇది నిద్రాణంగా ఏళ్లతరబడి ఉండే అవకాశం ఉంది. వీళ్ల విసర్జకాలతో ఆహారం కలుషితమై... ఇతరులకు వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశాలు ఎక్కువ. వీళ్లను క్రానిక్ క్యారియర్స్‌గా చెబుతారు. దేహంలోకి బ్యాక్టీరియా ప్రవేశించిన వారం లేదా రెండు వారాలలో లక్షణాలు బయటపడతాయి. టైఫాయిడ్ జ్వరమొచ్చాక అది దాదాపు 3 - 4 వారాల పాటు బాధిస్తుంది.

లక్షణాలు: ● తీవ్రమైన జ్వరం (ఒక్కోసారి 104 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు మించి) ● ఆకలి మందగించడం ● తలనొప్పి ● గుండె స్పందనలు తగ్గడం (బ్రాడీకార్డియా) ● రక్తంలో తెల్లరక్తకణాల సంఖ్య తగ్గడం (ల్యూకోపీనియా) ● కొందరిలో నీళ్ల విరేచనాలు, పొట్టనొప్పి ● ఒంటి నొప్పులు ● తీవ్రమైన అలసట, నిస్సత్తువ, నీరసం ● కొందరిలో ఛాతీ పట్టేసినట్లుగా ఉండటం ● చాలా అరుదుగా కొందరిలో ర్యాష్‌తో పాటు మెడ, పొట్ట మీద గులాబీ రంగు మచ్చలు కనిపించవచ్చు. జ్వరం కారణంగా దుష్ప్రభావాలు కనిపించకపోతే మూడు నుంచి నాలుగు వారాల్లో జ్వరం దానంతట అదే తగ్గుతుంది.

నిర్ధారణ : ➡ మొదటివారంలో రక్తపరీక్షతో (బ్లడ్ కల్చర్) కచ్చితంగా కనుగొనవచ్చు. అందుకే మొదటివారంలో చేసే రక్తపరీక్షను గోల్డ్‌స్టాండర్డ్ పరీక్షగా పేర్కొనవచ్చు. ➡ రెండోవారంలో వైడాల్ టెస్ట్ అనే రక్తపరీక్షతో నిర్ధారణ చేస్తారు. ➡ మూడో వారంలో ఎముక మజ్జ (బోన్‌మ్యారో) కల్చర్ పరీక్షతో నిర్ధారణ చేస్తారు.

ఈ పరీక్షలతో పాటు బయటకు కనిపించే టైఫాయిడ్ సాధారణ లక్షణాలను బట్టి దీన్ని నిర్ధారణ చేయవచ్చు గానీ... ఇలాంటి లక్షణాలే చాలా జ్వరాల్లో కనిపిస్తాయి కాబట్టి కేవలం లక్షణాలను బట్టే నిర్ధారణ అంత తేలిక కాదు. వైద్యపరీక్షలతో దీన్ని కచ్చితంగా నిర్ధారణ చేయవచ్చు.

డ్రగ్ రెసిస్టెంట్ టైఫాయిడ్...

ఇటీవల మందులకు లొంగని టైఫాయిడ్ ఎక్కువగా కనిపిస్తోంది. చిన్న చిన్న సమస్యలకూ విచక్షణరహితంగా యాంటీబయాటిక్స్ వాడటం, అది కూడా సరైన మోతాదులో కాకుండా ఇష్టం వచ్చిన మోతాదుల్లో వాడుతూ తుండటంతో డ్రగ్ రెసిస్టెంట్ టైఫాయిడ్ ఎక్కువగా కనిపిస్తోంది. పైగా దీని లక్షణాలు కూడా టైఫాయిడ్‌లా కనిపించవు. ఇలాంటి కేసుల్లో రోగికి చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా వైద్యం అందించాలి. గతంలో చాలా సాధారణ మందులతోనే అంటే క్లోరో క్వినలోన్స్ వంటి చాలా ప్రాథమికమైన మందులతోనే టైఫాయిడ్ త్వరగా తగ్గిపోయేది. కానీ డ్రగ్ రెసిస్టెంట్ టైఫాయిడ్ వచ్చిందంటే అది ఒక పట్టాన తగ్గక చాలా రకాల ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. మందులు కూడా పనిచేయకపోవడంతో వైద్యులు మరింత శక్తిమంతమైన మందులు వాడాల్సిన పరిస్థితి. అందుకే ఓవర్ ద కౌంటర్ మందులు వద్దని డాక్టర్లు సూచిస్తుంటారు.

నివారణ : ➡ ఈగలతో దీని వ్యాప్తి చాలా ఎక్కువ. మలం మీద వాలి, అవే మళ్లీ ఆహారపదార్థాల మీద వాలే అవకాశం ఉన్నందున ఈగలను ముసరనివ్వకూడదు. ➡ ఈ సీజన్‌లో కుండల్లో చాలాకాలం నిల్వ ఉన్న నీటిని ఏమాత్రం తాగకూడదు. ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా పట్టిన నీళ్లే తాగాలి. వీలైనంతవరకు నీటిని కాచి, వడపోసి చల్లార్చి తాగడం మంచిది. ➡ చేతులు కడుక్కునే అలవాటు లేనివారిలో ఇది ఎక్కువగా రావడం కనిపిస్తుంది. అందుకే తినేముందు లేదా తాగే ముందర చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఇక మల విసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడుక్కోవాలి. ➡ అన్నం, కూరలు వేడివేడిగా ఉండగానే తినెయ్యాలి. ➡ వేడి చేయకుండా... నేరుగా నీళ్లను ఉపయోగించే చేసే తినుబండారాలతో టైఫాయిడ్ వ్యాప్తికి అవకాశాలు చాలా ఎక్కువ. అందుకే ఈ సీజన్‌లో వేడిచేయకుండా నేరుగా నీళ్లను వాడే పానీపూరీ వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి. వీలైనంతవరకు ఈ సీజన్ అంతా బయటి ఆహారాలకు దూరంగా ఉండటమే మంచిది. ఒకవేళ బయటి పదార్థాలు తినాల్సి వస్తే చల్లారిపోయాక అస్సలు తినకూడదు. ➡ కలుషిత జలాలతో తయారు చేసే ఐస్‌తో కూడా ఇది వ్యాపించే అవకాశం ఉన్నందున, అలాంటి ఐస్ వాడే చెరుకు రసం వంటి పానీయాలకు దూరంగా ఉండటం చాలా అవసరం.

టీకా అందుబాటులో...

టైఫాయిడ్ నివారణకు టీకా అందుబాటులో ఉన్నందున... వచ్చాక మందుల వాడకం కంటే ముందుగా టీకాతోనే నివారించుకునే అవకాశం ఇప్పుడు ఉంది. ఈ సీజన్‌లో దూర ప్రయాణాలు చేసేవారికి ఇదెంతో మంచిది.

నివారణ చర్యలతో, టీకాతో నివారణ తేలికే కాబట్టి దీన్ని నివారించుకోవడమే మేలు.

చికిత్స : ➡ టైఫాయిడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే... దీని కారణంగా ఇది సోకిన ప్రతి ఐదుగురిలో ఒకరు మరణించే అవకాశముంటుంది. అలా చూసినప్పుడు ఇది కొంచెం ప్రమాదకరమైన వ్యాధి. అందుకే చికిత్స తప్పనిసరి. పైగా 104 డిగ్రీలకు పైగా జ్వరం కారణంగా మరికొన్ని దుష్ప్రభావాలు కనిపించవచ్చు. చికిత్స అందకపోయినా లేదా తీవ్రత ఎక్కువగా ఉన్నా మెదడును దెబ్బతీసేలా మెనింజైటిస్, గుండెకు నష్టం చేకూరేలా మయోకార్డైటిస్, ప్యాంక్రియాస్‌ను దెబ్బతీస్తూ ప్యాంక్రియాటైటిస్, కొందరిలో పేగుల్లో రంధ్రం పడటం (పెర్‌ఫొరేషన్), పేగుల్లో రక్తస్రావం కావడం, కిడ్నీలు దెబ్బతినడం వంటి అనర్థాలు రావచ్చు. కొన్నిసార్లు చాలా అవయవాలు విఫలం కావడం (మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్) జరగవచ్చు. అందుకే టైఫాయిడ్ రోగులు సరైన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. ➡ ఫ్లూరోక్వినలోన్స్ / సెఫాలోస్పోరిన్స్ వంటి యాంటీబయాటిక్స్‌తో సాల్మొనెల్లా బ్యాక్టీరియా పూర్తిగా చనిపోతుంది. అయితే ఈ యాంటీబయాటిక్స్ పూర్తికోర్స్ వాడటం చాలా అవసరం. లేదంటే జబ్బు తిరగబెట్టవచ్చు. అది మరింత తీవ్రరూపం దాల్చవచ్చు.



డాక్టర్
లింగయ్య మిర్యాల
సీనియర్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్

పిల్లల్లో మెడనొప్పి!

పిల్లల్లో మెడనొప్పి అంతగా కనిపించకపోయినా అరుదేమీ కాదు. వాళ్ల రోజువారీ అలవాట్లవల్ల కొద్దిమందిలో అప్పుడప్పుడూ కనిపిస్తూనే ఉంటుంది. ఉదాహరణకు వీపు వెనక పుస్తకాల బ్యాగ్ తాలూకు బరువు మోస్తూ... మెడను ముందుకు చాపి నడుస్తూ ఉండటం, స్కూళ్లలో బెంచీల మీద కూర్చుని... చాలాసేపు మెడ నిటారుగా ఉంచడం, కంప్యూటర్ మీద ఆటలాడుతూ చాలాసేపు మెడను కదిలించకుండా ఉంచడం వంటి అనేక అంశాలతో మెడనొప్పి రావచ్చు. ఇలాంటి పిల్లల చేత తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించేలా చేయడం వల్ల మెడనొప్పిని నివారించవచ్చు.

● స్కూల్లో తమ బెంచీ నుంచి డెస్క్‌కూ / ఇంట్లో తమ రీడింగ్ టేబుల్ నుంచి తమ కుర్చీకీ తగినంత దూరంలో ఉందా, పిల్లల ఎత్తుకు తగినట్లుగా ఉందా అన్నది చూసుకోవాలి. లేదంటే తల్లిదండ్రులు ఆ రీడింగ్ టేబుల్ ఎత్తును అడ్జెస్ట్ చేయాలి. వాటికి తగినట్లుగా తమ కూర్చునే భంగిమ (పోష్చర్) సరిగా ఉందా అన్నది కూడా తల్లిదండ్రులు పరిశీలించాలి. ● స్కూల్లో లేదా ఇంట్లో... చదివే సమయాల్లో వెన్నును కంఫర్టబుల్‌గా ఉంచుకోవాలి. వెన్ను ఏదో ఒక వైపునకు ఒంగిపోయేలా కూర్చోకూడదు. అదే పనిగా చదవకుండా మధ్య మధ్య గ్యాప్ ఇస్తుండాలి. ● పిల్లలు వీడియో గేమ్స్ ఆడుతూ... మెడను చాలాసేపు నిటారుగా ఉంచడం సరికాదు. మధ్యమధ్యన మెడకు విశ్రాంతినిస్తూ ఉండాలి. ● పిల్లలు వీడియోగేమ్స్ మాత్రమే కాదు... గ్రౌండ్‌లోనూ ఆటలాడేలా పేరెంట్స్ ప్రోత్సహించాలి. ● ఊబకాయం ఉన్న పిల్లల్లో మెడనొప్పి వచ్చే అవకాశాలెక్కువ. అందుకే వారు తినే తినుబండారాలు ఆరోగ్యకరంగా ఉండాలి. వీలైనంతవరకు జంక్‌ఫుడ్ /బేకరీ ఐటమ్స్‌కు దూరంగా ఉంచాలి.


ఈ జాగ్రత్తలు మెడనొప్పిని నివారిస్తాయి. అప్పటికే మెడనొప్పి ఉంటే తగ్గిస్తాయి. ఇవి పాటించాక కూడా తగ్గకపోతే ఒకసారి డాక్టర్‌ను సంప్రదించాలి.



హెల్త్

అండాశయాల్లో నీటితిత్తులు కనిపించే పాలీసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్) ఉన్న కొందరు మహిళల్లో రాత్రివేళల్లో నిద్ర సంబంధిత సమస్యలు కనిపించే అవకాశాలుంటాయి. అంటే... కొందరిలో రాత్రి నిద్రపట్టకపోవడం (ఇన్‌సామ్నియా), గురకవస్తూ... దాంతో మెదడుకు ఆక్సిజన్ సరిగా అందకపోవడం (స్లీప్ ఆప్నియా)తో నిద్రాభంగం అవుతుండటం, కాళ్లు విపరీతంగా కదిలించే 'రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్'తో నిద్రనుంచి లేచి, ఆపై ఎంతకూ నిద్రపట్టకపోవడం వంటి సమస్యలు వస్తుంటాయి. పీసీఓఎస్ ఉండి, ఇలాంటి నిద్ర సంబంధిత సమస్యలు కనిపించే మహిళలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపే కథనమిది.

పీసీఓఎస్‌తో నిద్రాభంగం అవుతోందా?



పీసీఓఎస్‌తో నిద్రాభంగాలు ఎందుకంటే...

అండాశయాల్లో నీటితిత్తులకు హార్మోన్ల అసమతౌల్యతే ప్రధాన కారణం. అంటే కొన్ని హార్మోన్ల స్రావాల్లో హెచ్చుతగ్గులు, ప్రధానంగా పురుషుల్లో ఎక్కువగా ఉండే యాండ్రోజెన్ వంటి హార్మోన్ల మోతాదులు పెరగడం వంటి అంశాలు అసమతౌల్యతకు దారితీస్తాయి. ఈ అసమతౌల్యతే నిద్రా సమస్యలకూ కారణమవుతుంది.

ఆహార అలవాట్లతో అధిగమించడం ఇలా...

కొన్ని రకాల ఆహారాలను దూరంగా ఉంచడం వల్ల స్లీప్ సమస్యలను దూరంగా ఉంచవచ్చు. అవి... ▸ ఎక్కువగా చక్కెరలను వెలువరించే ఆహారాలను చాలా పరిమితంగా తీసుకుంటూ... అదే సమయంలో అతి తక్కువగా చక్కెరను వెలువరించే (లో-గ్లైసీమిక్ ఇండెక్స్) ఆహారాలను తీసుకోవడం. (అంటే ఉదాహరణకు వరిలాంటి ఎక్కువ చక్కెరలను వెలువరించే ఆహారాలు కాకుండా కొర్రలు, రాగుల వంటి చిరుధాన్యాలను తీసుకోవడం, అతిగా పాలిష్ చేయనివీ, పొట్టుతో ఉండే ధాన్యాలనే తీసుకోవడం. ▸ పీచు ఎక్కువగా ఉండే ఆకుకూరలు, కూరగాయలతో పాటు కొవ్వులు తక్కువగా ఉండి, ప్రొటీన్ మోతాదులు ఎక్కువగా ఉండే చిక్కుళ్ల వంటి ఆహారాలను తీసుకోవడం. ▸ అతిగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర ఎక్కువగా ఉండే పానియాలకు దూరంగా ఉండటం. ▸ కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే బాదం వంటి నట్స్, ఎండుఫలాలను ఎక్కువగా తీసుకోవడం. ▸ వేట మాంసాన్ని చాలా పరిమితంగా తీసుకుంటూ, వైట్ మీట్ (చేపలను) ఎక్కువగా తీసుకోవడంతో పీసీఓఎస్‌ను చాలావరకు నివారించవచ్చు.

ఆరోగ్యకరమైన జీవనశైలితో...

క్రమం తప్పని వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే (ధ్యానం, యోగా వంటి)టెక్నిక్స్‌తో, బరువును నియంత్రిస్తూ స్థూలకాయం రాకుండా చూసుకోవడం, రోజుకు కనీసం 8 గంటల పాటు కంటినిండా నిద్రపోవడం వంటి చర్యలతో పీసీఓఎస్‌ను చాలావరకు నివారించవచ్చు. దాంతో నిద్రసమస్యలతో పాటు, ఇతరత్రా అనేక సమస్యలూ నివారితమై, మహిళల ఆరోగ్యం అన్ని విధాలా మెరుగుపడుతుంది.



డాక్టర్ ఎమ్. రజని
సీనియర్ గైనకాలజిస్ట్

జొకోవిచ్ X అల్‌కరాజ్

నేడు వింబుల్డన్ పురుషుల సింగిల్స్ ఫైనల్
సాయంత్రం గం. 6:30 నుంచి
స్టార్ స్పోర్ట్స్-2లో ప్రత్యక్ష ప్రసారం

శ్రీవల్లి జోడికి టైటిల్



అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మరో టోర్నీలో తెలంగాణ ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక విజేతగా నిలిచింది. థాయిలాండ్‌లో జరిగిన డబ్ల్యూ15 టోర్నీ డబుల్స్‌లో రష్మిక జోడి విజయం సాధించింది. ఫైనల్లో టాప్ సీడ్ రష్మిక – మోనిక్ బ్యారీ (న్యూజిలాండ్) ద్వయం 6-2, 7-6 (7/3)తో థాయిలాండ్‌కు చెందిన పునిక్ కొవాపిటుక్టెడ్ – సుపాపిచ్ క్యూరమ్ జంటను ఓడించింది. ఈ ఏడాది రష్మికకు ఇది మూడో ఐటీఎఫ్ టైటిల్ కావడం విశేషం.

వండర్ వొంద్రుసోవా



అన్‌సీడెడ్...మణికట్టుకు రెండు శస్త్రచికిత్సలు...మెగా టోర్నీకి ముందు తప్పుకున్న స్పాన్సర్...వింబుల్డన్‌లో అడుగు పెట్టే సమయానికి మర్కెటా వొంద్రుసోవా పరిస్థితి ఇది. గ్రాస్ కోర్టు గ్రాండ్‌స్లామ్ ఈవెంట్‌లో గతంలో నాలుగు ప్రయత్నాల్లో రెండో రౌండ్ కూడా దాటలేకపోయింది... గత ఏడాది గాయంతో దూరమైన ఆమె ఈ సారీ మొదటి రౌండ్ దాటితే చాలనే ఆలోచనతోనే ఆమె బరిలోకి దిగింది.. అయితే ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో ఆమె అద్భుతం చేసింది. ఏకపక్షంగా సాగిన తుది పోరులో సంచలన విజయంతో చాంపియన్‌గా నిలిచింది. మహిళల విభాగం ఓపెన్ ఎరాలో వింబుల్డన్ గెలుచుకున్న తొలి అన్‌సీడెడ్‌గా వొంద్రుసోవా నిలిచింది. మరో వైపు వింబుల్డన్‌లో వరుసగా రెండో ఏడాది రన్నరప్‌గానే పరిమితమై అన్స్ జబర్ కన్నీళ్లపర్యంతమైంది.

వింబుల్డన్ విజేతగా చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి

- తొలి గ్రాండ్‌స్లామ్ సాధించిన మర్కెటా వొంద్రుసోవా
- ఫైనల్లో 6–4, 6–4తో అన్స్ జబర్‌పై గెలుపు
- వరుసగా రెండో ఏడాది రన్నరప్‌గా జబర్

లండన్: వింబుల్డన్ మహిళల సింగిల్స్‌లో కొత్త విజేత అవతరించింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన 24 ఏళ్ల మర్కెటా వొంద్రుసోవా చాంపియన్‌గా 'వీనస్ రోజ్‌వాటర్ డిష్'ను సగర్వంగా అందుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో వొంద్రుసోవా 6–4, 6–4 స్కోరుతో ఆరో సీడ్ అన్స్ జబర్ (ట్యునీషియా)పై విజయం సాధించింది. 80 నిమిషాల్లో ముగిసిన ఈ పోరులో ప్రపంచ 42వ ర్యాంకర్ వొంద్రుసోవా జోరు ముందు 6వ ర్యాంకర్ జబర్ నిలవలేకపోయింది. 2019 ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఓడి రన్నరప్‌గా నిలిచిన వొంద్రుసోవాకు ఇది మొదటి గ్రాండ్‌స్లామ్ టైటిల్ కాగా... గత ఏడాది వింబుల్డన్, యూఎస్ ఓపెన్ ఫైనల్‌లలో ఓడిన జబర్ మూడో ప్రయత్నంలోనూ గ్రాండ్‌స్లామ్ విజేతగా నిలవలేకపోయింది. టైటిల్ సాధించిన వొంద్రుసోవాకు 23 లక్షల 50 వేల పౌండ్లు (రూ. 25 కోట్ల 29 లక్షలు), రన్నరప్ జబర్‌కు 11 లక్షల 75 వేల పౌండ్లు (రూ. 12 కోట్ల 64 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. నలుగురు గ్రాండ్‌స్లామ్ విజేతలు, వారిలో ముగ్గురు ప్రస్తుత టాప్–10 ప్లేయర్లను ఓడించి ఫైనల్ చేరిన జబర్‌పైనే అందరి అంచనాలు ఉన్నాయి. దానికి తగినట్లుగా శుభారంభం చేస్తూ తొలి సెట్‌లో ఆమె 2–0తో ముందంజ వేసింది. అయితే కోలుకున్న వొంద్రుసోవా 2–2తో స్కోరు సమం చేసింది. చక్కటి ఫోర్‌హ్యాండ్‌లలో మళ్లీ చెలరేగిన జబర్ ముందంజ వేస్తూ 4–2తో మళ్లీ ఆధిక్యం కనబర్చింది. అయితే ఇక్కడే ఆట మలుపు తిరిగింది. వరుస తప్పులతో జబర్ ఒత్తిడిలో పడిపోగా, దూకుడుగా ఆడిన చెక్ రిపబ్లిక్ ప్లేయర్ వరుసగా నాలుగు గేమ్‌లు గెలిచి 6–4తో తొలి సెట్‌ను తన ఖాతాలో వేసుకుంది. రెండో సెట్‌లో దాదాపు ఇదే ప్రదర్శన పునరావృతమైంది. అభిమానులు తనకు మద్దతు పలుకుతుండగా జబర్ 3–1తో దూసుకుపోయింది. అయితే బేస్‌లైన్ గేమ్‌తో ప్రశాంతంగా ఆడిన వొంద్రుసోవా 3–3కు, ఆపై 4–4కు స్కోరును చేర్చింది. తొమ్మిదో గేమ్‌లో పదే పదే నెట్‌పై ఆడి పాయింట్లు కోల్పోయిన జబర్ 4–5తో వెనుకబడింది. చివరి గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకోవడంలో వొంద్రుసోవా సఫలమై ఆనందంలో కోర్టుపై కుప్పకూలిపోయింది. ఏకంగా 31 అనవసర తప్పిదాలు చేసిన జబర్ చేజేతులా తన ఓటమిని ఆహ్వానించింది.



జబర్



రోహిత్
అశ్విన్

అశ్విన్ అదరగొట్టగా...

- తొలి టెస్టులో భారత్ ఘన విజయం
- ఇన్నింగ్స్, 141 పరుగులతో వెస్టిండీస్ చిత్తు
- 7 వికెట్లు పడగొట్టిన భారత స్పిన్నర్

రోసియు (డొమినికా): భారత సీనియర్ స్పిన్నర్ అశ్విన్ (7/71) స్పిన్ వలలో విండీస్ బ్యాటర్లు విలవిలలాడారు. దీంతో తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్, 141 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ టెస్టు మొదలైనప్పటి నుంచి ప్రతి రోజు, ప్రతి సెషన్‌లో కూడా భారత్ హవానే కొనసాగింది. దీంతో మూడే రోజుల్లో రోహిత్ సేన మ్యాచ్‌ను ముగించి కొత్త ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)కు ఘనంగా శ్రీకారం చుట్టింది. శుక్రవారం 27/2 స్కోరు వద్ద టీ విరామానికి వెళ్లిన వెస్టిండీస్ ఆఖరి సెషన్‌లో మిగతా 8 వికెట్లను కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు 50.3 ఓవర్లలో 130 పరుగులకే కుప్పకూలింది. కరీబియన్ గడ్డపై శుభారంభం చేసిన భారత్ రెండు టెస్టుల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో టెస్టు ఈ నెల 20 నుంచి పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో జరుగుతుంది.

8 ఒక టెస్టులో అశ్విన్ పది వికెట్ల ఘనత నమోదు చేయడం ఇది ఎనిమిదో సారి. భారత బౌలర్లలో అనిల్ కుంబ్లే (8)ను అతను సమం చేశాడు.

8 తొలి టెస్టులోనే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచిన ఎనిమిదో భారత క్రికెటర్ యశస్వి. అతనికంటే ముందు ప్రవీణ్ ఆమ్రే, ఆర్పీ సింగ్, అశ్విన్, ధావన్, రోహిత్, పృథ్వీ షా, శ్రేయస్ ఈ ఫీట్ సాధించారు.

ఆఖరి సెషన్ కాదు...అశ్విన్ సెషన్!

వన్నె తగ్గని వెటరన్ స్పిన్నర్ మాయాజాలానికి ఆఖరి సెషన్ కాస్తా అశ్విన్ సెషన్‌గా మారింది. టీ బ్రేక్ తర్వాత అతని స్పిన్ ఉచ్చులో విండీస్ చిక్కుకుంది. ఈ సెషన్లో పడిన 8 వికెట్లలో 6 వికెట్లు అశ్విన్‌వే కావడం విశేషం. అలిక్ అతనజ్ (28; 5 ఫోర్లు), హోల్డర్ (20 నాటౌట్; 1 సిక్స్) కొద్ది సేపు నిలవగలిగారు. లోయర్ ఆర్డర్‌లో అల్జారి జోసెఫ్ (13) నుంచి... కార్న్‌వాల్ (4), కీమర్ రోచ్ (0), ఆఖరి వికెట్ వారికన్ (18) వరకు వరుస నాలుగు వికెట్లు అశ్విన్ బౌలింగ్‌లోనే పడ్డాయి. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన అశ్విన్ ఈ టెస్టులో మొత్తం 12 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

పారిస్ ఒలింపిక్స్‌కు శ్రీశంకర్ అర్హత

- లాంగ్‌జంప్‌లో రజతం నెగ్గిన అథ్లెట్
- 4×400 మీ. మిక్స్‌డ్ రిలేలో స్వర్ణం



బ్యాంకాక్: భారత స్టార్ లాంగ్‌జంపర్ మురళీ శ్రీశంకర్ వచ్చే ఏడాది పారిస్‌లో జరిగే ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ (2024)కు అర్హత సాధించాడు. తద్వారా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఈ ఘనత సాధించిన తొలి భారత ఆటగాడిగా అతను ఘనత వహించాడు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో శనివారం జరిగిన పురుషుల లాంగ్‌జంప్ ఈవెంట్‌లో అతను రజత పతకం సాధించాడు. 24 ఏళ్ల భారత అథ్లెట్ 8.37 మీటర్ల దూరం దుమికి రెండో స్థానంలో నిలిచాడు. ఈ ప్రదర్శన అతని కెరీర్‌లోనే రెండో ఉత్తమ ప్రదర్శన కాగా... పారిస్ ఈవెంట్ క్వాలిఫికేషన్ మార్క్ (8.27 మీటర్లు)ను అధిగమించాడు. శ్రీశంకర్‌కు ఇది రెండో ఒలింపిక్స్ కాగా... గత టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన అతను క్వాలిఫికేషన్ రౌండ్లోనే వెనుదిరిగాడు. ఈ లాంగ్‌జంప్‌లో యు తంగ్ లిన్ (8.40 మీ.; చైనీస్ తైపీ) స్వర్ణం గెలుపొందాడు. 4×400 మీటర్ల మిక్స్‌డ్ రిలే ఈవెంట్‌లో రాజేశ్ రమేశ్, అమోజ్ జాకబ్, ఐశ్వర్య మిశ్రా, శుభ వెంకటేశన్‌లతో కూడిన భారత బృందం పసిడి పతకంతో మెరిసింది. ఈ రిలే జట్టు పోటీని 3 నిమిషాల 14.70 సెకన్లలో పూర్తిచేసి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. గతంలో 2019 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో నమోదు చేసిన 3ని.15.77 సె. రికార్డును తిరగరాసింది. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో మూడో స్థానంలో నిలిచిన సంతోష్ కుమార్ (49.09 సె.) కాంస్యంతో తృప్తిపడ్డాడు. పురుషుల హైజంప్‌లో సర్వేశ్ కుశారే 2.26 మీ. ఎత్తు వరకు జంప్ చేసి రజతం గెలిచాడు. మహిళల హెప్టాథ్లాన్‌లో స్వప్న బర్మన్ 5840 పాయింట్లతో రజతం గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి యెర్రాజీ 200 మీటర్ల స్ప్రింట్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో ఆమె 23.29 సె. టైమింగ్‌తో ఫైనల్స్‌కు అర్హత పొందింది. శనివారం నాటి పోటీల్లో భారత్ ఒక పసిడి, మూడు రజతాలు, ఒక కాంస్యం గెలుచుకుంది. ఓవరాల్‌గా ఈ చాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో 14 (6 స్వర్ణాలు, 4 రజతాలు, 4 కాంస్యాలు) పతకాలున్నాయి.




116 పరుగులు... 5 వికెట్లు

బెంగళూరు: దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఆదివారం ఆఖరి రోజు సౌత్‌జోన్ గెలుపునకు 5 వికెట్ల దూరంలో ఉంటే... వెస్ట్‌జోన్ విజయానికి మరో 116 పరుగులు కావాలి. 298 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్ట్ ఆట నిలిచే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. కెప్టెన్ ప్రియాంక్ పాంచల్ (92 బ్యాటింగ్; 11 ఫోర్లు) పోరాడుతున్నాడు. అంతకుముందు సౌత్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌటైంది.

సింధు పరాజయం

కౌన్సిల్ బ్లఫ్స్ (అమెరికా): యూఎస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ సింధు 20-22, 13–21తో గావో ఫాంగ్ జి (చైనా) చేతిలో కంగుతింది. అనుభవజ్ఞురాలైన ప్రపంచ 12వ ర్యాంకర్‌ను వరుస సెట్లలో 24 ఏళ్ల చైనా ప్రత్యర్థి సులువుగా ఓడించింది. పురుషుల క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21–10, 21–17తో శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్‌పై విజయం సాధించి సెమీస్ చేరాడు.

సినిమా



ధనుష్
కెప్టెన్ మిల్లర్

వెండితెరపై తమ అభిమాన హీరో ఒక్క పాత్రలో కనిపిస్తేనే కేకలు, విజిల్స్ వేస్తూ ఎంజాయ్ చేస్తారు అభిమానులు. అదే హీరో ద్విపాత్రాభినయం చేస్తే ఫ్యాన్స్ ఆనందం డబుల్ అవుతుంది. ట్రిపుల్ గెటప్స్‌లో కనిపిస్తే.. ఫ్యాన్స్ ఆనందం మూడింతలు అవుతుంది. తాజాగా దక్షిణాదిలో ధనుష్, సుధీర్ బాబు, శ్రీవిష్ణు, టొవినో థామస్ వంటి హీరోలు తొలిసారి ట్రిపుల్ ట్రీట్ ఇవ్వనున్నారు. ఆ సినిమాలపై ఓ లుక్కేద్దాం.

ట్రిపుల్ ట్రీట్

వైవిధ్యమైన చిత్రాలతో దూసుకెళుతున్నారు హీరో ధనుష్. ప్రస్తుతం అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో ఆయన పాన్ ఇండియా సినిమా 'కెప్టెన్ మిల్లర్' చేస్తున్నారు. 1930–1940 నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ధనుష్ మూడు గెటప్స్‌లో కనిపిస్తారు. ఇప్పటికి రెండు గెటప్స్ రిలీజ్ అయ్యాయి. ఫస్ట్ లుక్‌లో పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, పెద్ద సైజు గన్ను పట్టుకుని చుట్టూ మరణించిన సైనికుల మధ్య యుద్ధ భూమిలో నిల్చుని ఉన్న ధనుష్ లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇక ధనుష్ చేస్తున్న పాత్రల్లో కెప్టెన్ మిల్లర్ పాత్ర ఒకటి. మిగతా రెండు పాత్రల వివరాలు తెలియాల్సి ఉంది.



సుధీర్‌బాబు
మామా మశ్చీంద్ర

కెరీర్ ప్రారంభం నుంచి వినూత్నమైన, కథా బలమున్న సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సొంతం చేసుకున్నారు హీరో సుధీర్ బాబు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మామా మశ్చీంద్ర'. నటుడు, డైరెక్టర్ హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మృణాలినీ రవి, ఈషా రెబ్బా హీరోయిన్లు. ఈ సినిమాలో తొలిసారి మూడు పాత్రల్లో (డీజే, డాన్, దుర్గ) సందడి చేయనున్నారు సుధీర్ బాబు. ఈ మూడు లుక్స్‌కి సంబంధించిన పోస్టర్లు విడుదలయ్యాయి. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌ని ఇటీవల విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది. కామెడీ, రొమాన్స్, యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా రూపొందుతోంది.



శ్రీ విష్ణు
ప్రీక్వెల్‌లో మూడు పాత్రలు..

డిఫరెంట్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు హీరో శ్రీ విష్ణు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'సామజ వరగమన' జూన్ 29న విడుదలై సూపర్ హిట్‌గా దూసుకెళుతోంది. శ్రీ విష్ణు కెరీర్‌లో అత్యధిక వసూళ్లు (ఇప్పటికే 40 కోట్లు దాటాయి) సాధించిన చిత్రంగా 'సామజ వరగమన' నిలిచింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీ విష్ణు తాను ఓ చిత్రంలో త్రిపాత్రాభినయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'రాజ రాజ చోర' (2021)తో హిట్ కాంబో అనిపించుకున్న శ్రీ విష్ణు– డైరెక్టర్ హసిత్ గోలి కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతోంది. ఈ మూవీలోనే శ్రీ విష్ణు త్రిపాత్రాభినయం చేస్తున్నారు. 'రాజ రాజ చోర'కి ప్రీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందుతోందని సమాచారం.



అజయంటే రండం మోషణం
టొవినో థామస్

'2018' సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చేరారు మలయాళ హీరో టొవినో థామస్. ఈ ఏడాది మే 5న విడుదలైన ఈ మూవీ మలయాళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రం ఇటీవల తెలుగులో విడుదలై, ఘనవిజయం సాధించింది. ఇక తన కెరీర్‌లో తొలిసారి టొవినో థామస్ త్రిపాత్రాభినయం చేస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అజయంటే రండం మోషణం'. ఈ చిత్రంతో జితిన్ లాల్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. కృతీ శెట్టి, ఐశ్వర్యా రాజేష్, సురభి లక్ష్మి కథానాయికలుగా నటిస్తున్నారు. హీరోయిన్‌గా తెలుగులో దూసుకెళుతున్న కృతీ శెట్టికి మలయాళంలో ఇది తొలి చిత్రం. మూడు యుగాల కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో టొవినో మూడు పాత్రల్లో (మణియన్, అజయన్, కుంజికె) కనిపించనున్నారు. కేరళ కలరి మార్షల్ ఆర్ట్‌కు ఈ మూవీలో ప్రాధాన్యత ఉండటంతో టొవినో ఈ విద్యలో శిక్షణ తీసుకున్నారు.

సంక్రాంతి బరిలో...



విజయ్

హిట్ ఫిల్మ్ 'గీత గోవిందం' (2018) తర్వాత హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు పరశురామ్ కాంబినేషన్‌లో మరో సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. 'దిల్' రాజు, శిరీష్‌లు నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొదలైందని వెల్లడించి, ఈ చిత్రాన్ని 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నట్లుగా శనివారం చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ చిత్రానికి సంగీతం: గోపీ సుందర్, కెమెరా: కేయూ మోహనన్.

యాక్షన్ స్టార్ట్

కీర్తి సురేష్ లీడ్ రోల్‌లో తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రం పూజా కార్యక్రమాలు చెన్నైలో జరిగాయి. నూతన దర్శకుడు గణేష్‌రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ''ఈ ఫీమేల్ ఓరియంటెడ్ మూవీలో కీర్తి సురేష్ సరికొత్త పాత్రలో కనిపిస్తారు. కథ, స్క్రీన్‌ప్లే, కథలో ఉన్న మలుపులన్నీ ఆసక్తికరంగా ఉంటాయి. ప్రేక్షకులను థ్రిల్‌కి గురి చేసేలా ఈ యాక్షన్ మూవీ ఉంటుంది'' అని ఎస్ ఆర్ ప్రభు అన్నారు.



కీర్తి సురేష్

కొత్త ఊపిరి వచ్చినట్లుంది

– నిర్మాత 'దిల్' రాజు



ప్రియదర్శి, కావ్య, హన్షిత, 'దిల్' రాజు, హర్షిత్, వేణు, శిరీష్

''వంద కోట్ల రూపాయల పోస్టర్స్, వంద రోజుల ఫంక్షన్స్ చూశాను. కానీ తొలిసారి వంద అవార్డుల ఫంక్షన్‌ను 'బలగం'తో చూస్తున్నాం'' అన్నారు 'దిల్' రాజు. ప్రియదర్శి, కావ్యా కల్యాణ్ రామ్, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బలగం'. 'దిల్' రాజు ప్రొడక్షన్స్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మించిన ఈ చిత్రం మార్చి 3న విడులైంది. 'బలగం'కు ప్రపంచవ్యాప్తంగా వంద అంతర్జాతీయ అవార్డులు వచ్చినట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సందర్భంగా జరిగిన ఈ సినిమా విశ్వ విజయ శతకం ఈవెంట్‌లో 'దిల్' రాజు మాట్లాడుతూ– ''మా పిల్లలు హన్షిత, హర్షిత్ నిర్మించిన తొలి సినిమానే వంద అంతర్జాతీయ అవార్డులు సాధించడం గొప్ప విషయం. పెద్ద బడ్జెట్‌తో రాజమౌళి తీసిన 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్'లకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. కానీ 'బలగం' చిన్న ఊర్లో నేటివిటీతో తీశాం. అంతర్జాతీయంగా వంద అవార్డులు వచ్చాయి. ఇటీవల హిట్టయిన 'సామజ వరగమన', 'బేబీ' వంటి చిత్రాలతో చిన్న, ఫ్యామిలీ చిత్రాలు ఆడతాయనే నమ్మకం మళ్లీ వచ్చింది. కొత్త ఊపిరి వచ్చినట్లయింది'' అన్నారు. ''బలగం' తెలంగాణ సినిమాగా ప్రచారమైంది. కానీ తెలుగు సినిమా'' అన్నారు వేణు. ''నేను, అన్న నిర్మించిన తొలి చిత్రానికి వంద అంతర్జాతీయ అవార్డులు రావడం హ్యాపీ'' అన్నారు హన్షిత.

భావి తరాలకు చరిత్ర తెలియాలి

– మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు



విశ్వేశ్వర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, విద్యాసాగర్‌రావు, బండి సంజయ్

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, ప్రధాన పాత్రల్లో యాటా సత్యానారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'రజాకర్'. ఈ సినిమా పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ– ''హైదరాబాద్‌లో 8, మహారాష్ట్రలో 5, కర్ణాటకలో 3 జిల్లాలు హైదరాబాద్ సంస్థానంగా ఉండేవి. ఇవన్నీ ఓ దేశంగా ఉండాలంటూ బ్రిటిష్ ప్రభుత్వం చట్టాన్ని విడుదల చేసిన కారణంగా నిజాం ప్రభువు స్వతంత్ర్య రాజ్యంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అతనికి బలంగా దాదాపు 2 లక్షల మంది రజాకార్స్ సైన్యంగా ఏర్పడి, అకృత్యాలు చేశారు. ఈ చరిత్ర భావి తరాలకు తెలియాలి. ఇలాంటి చరిత్రతో రూపొందిన 'రజాకర్' చిత్రాన్ని ప్రోత్సహించాలి'' అన్నారు. ''ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాద్‌కు వచ్చింది సెప్టెంబరు 17న. ఈ చరిత్ర తెలియజేసే ప్రయత్నమే ఈ సినిమా'' అన్నారు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్. ''రజాకార్' సినిమా చూడకపోతే మన బతుక్కే అర్థం లేదు'' అన్నారు యాటా సత్యనారాయణ. ''తెలంగాణవాదిగా నా హక్కుగా, భారతీయుడిగా భావించి ఈ సినిమా చేశాను'' అన్నారు నారాయణ రెడ్డి.

కలియుగం పట్టణంలో...



'కలియుగం పట్టణంలో..' పోస్టర్ లాంచ్‌లో ఓ దృశ్యం

విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ జంటగా రమాకాంత్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'కలియుగం పట్టణంలో..'. డా. కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, గడ్డం మహేశ్వర రెడ్డి, కాటం రమేష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పోస్టర్‌ను ఏపీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

హిట్ కాంబో రిపీట్



విశాల్
హరి

'తామిర భరణి (భరణి)', 'పూజై' (పూజ) వంటి హిట్ చిత్రాల తర్వాత హీరో విశాల్– దర్శకుడు హరి కాంబినేషన్‌లో మరో సినిమా షూటింగ్ ఆరంభమైంది. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ – జీ స్టూడియోస్ సౌత్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి అలంకార్ పాండియన్ సహనిర్మాత. ''రేసీ స్క్రీన్‌ప్లేతో సినిమాలు తీయడంలో హరి, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలు చేయడంలో విశాల్ పేరు పొందారు. ఈ హిట్ కాంబోలో సినిమా చేయడం ఎగ్జయిటింగ్‌గా ఉంది'' అన్నారు నిర్మాత కార్తికేయన్ సంతానం.

ఈ సినిమాతో స్టార్‌డమ్ ఖాయం

– నందితా శ్వేత



''స్టార్‌డమ్ అనేది నా చేతుల్లో లేదు. నాకు వచ్చిన పాత్రలకు న్యాయం చేయడంపైనే దృష్టి పెట్టాను. వైవిధ్యమైన పాత్రలు చేశాను. 'హిడింబ'తో నాకు స్టార్‌డమ్ ఖాయం అనే నమ్మకం ఉంది'' అన్నారు నందితా శ్వేత. అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో అనిల్ సుంకర సమర్పణలో గంగపట్నం శ్రీధర్ నిర్మించిన చిత్రం 'హిడింబ'. ఈ సినిమా ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నందితా శ్వేత మాట్లాడుతూ– ''హిడింబ'లో ఆద్యా అనే పోలీసాఫీసర్ పాత్రలో కనిపిస్తాను. నా పాత్ర హీరో పాత్రకు సమానంగా ఉంటుంది. ఇక దాదాపు నాలుగేళ్లుగా కండరాలకు సంబంధించిన ఫైబ్రోమాల్జియాతో ఇబ్బందిపడుతున్నాను. దీని వల్ల భారీగా కసరత్తులు, డైట్ చేయకూడదు. నిద్రలేమి ఉండకూడదు. కానీ 'హిడింబ' కోసం ఇవన్నీ జరిగాయి. ఆ విధంగా కొంత స్ట్రగుల్ అయ్యాను. నేను చేసిన 'మంగళవారం', ఓ మంచి ఘోస్ట్' చిత్రాలు రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. తెలుగులో ఒకటి, తమిళంలో మూడు సినిమాలు చేస్తున్నాను'' అని అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



శెట్టిబలిజ/58yrs/ 50yrs/ కాంట్రాక్టర్స్ 25 వేలు (PM) గల వరులకు కుల ప్రసక్తిలేని వధువులు కావలెను. (డైరెక్ట్, నో బ్రోకర్స్) సంప్రదించండి: 9951615809 [H-780729]

కుల పట్టింపులేదు/32yr/5'10"/ ఫెయిర్/ CA 90K (PM), Good Looking వరుడికి అందమైన తగిన వధువు కావలెను సంప్రదించండి: 8688671906 [H-780729]

రెడ్డి/2nd మ్యారేజ్ / 33y / 5'10"/ M.Tech /14.8 L PM కోట్ల ప్రాపర్టీ కలిగిన పిల్లలులేని వరునికి తగిన వధువు కావలెను. Ph: 8985419399 [H-781250]

రజక/కట్న ప్రసక్తి లేదు/B.Tech/C. Govt. బ్యాంక్ మేనేజర్/80,000/-PM/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13945]

SC మాల/MCA/Govt. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్/90,000/-PM/5'10" ఎత్తు/32 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13945]

SC మాదిగ & క్రిస్టియన్/M.Tech(IIT)/ C.Govt.A.E.E/ONGC/14 Lakhs. P.A/ 5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-13945]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/58yrs/ Govt.VRS/90,000/-PM/Own House/ 8Cr. ఆస్తి వరునికి వధువు కావలెను. Ph: 8179207047 [HA-13945]

బ్రాహ్మణ/2వ పెళ్లి / 35yrs / పిల్లలు లేరు/కట్న ప్రసక్తి లేదు/పురోహిత్ well settled వరుడికి వధువు కావలెను. Ph: 8688860224 [WB-14113]

36 సం॥ల బిజినెస్ చేస్తూ ఉన్న 50 to 1 Cr ప్రాపర్టీ ఉన్న వరునికి రెండవ/విడో పిల్ల లు ఉన్న వారైనా సం॥రి॥ ఔరీ, కుల ప్రసక్తి లేదు. Ph: 8885582668, 7396730091 [HA-29865]

వీరశైవ, జంగం/40yrs/5'6"Pvt. Job/ 22K p/m వరుడికి తగిన రెండవ/ విడో/ పేదరికం అయిన వధువు కా. కుల/కట్న పట్టింపులేదు, Hyd. డైరెక్ట్ సంప్ర: 7207456568 [H-780729]

కులపట్టింపు లేదు. ముస్లీమ్-దూదేకుల, Divorce applied, పిల్లలు లేరు, 29, 5'5", Sal : 25,000/- వరునకు మంచి సంపన్న, వెల్‌సెటిల్డ్ వధువు కావలెను. డైరెక్ట్‌గా వరుడితో సంప్రదించగలరు. © 93910 14127 [B-525]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/BE(BITS) / 1992 / 5'9" / V.Hand some Boy / 85L/yr/Rich. *IIT/ IIM/ 5'10"/ 1994/ 35L/yr/ *(BITS)/1996/5'7"/46L/yr/ * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Business/B.Tech/MBA/1997/5'9" /60Cr *1997/5'11"/100Cr *1995/5'9"/ 500 Cr *1994/5'11"/250Cr. * Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/MBBS /PG *1995 / 5'10"/400Cr *1989/5'9"/30Cr *1994/5'10"75Cr*1993/ 5'10"/50Cr. *1993/5'10"/20Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/USA Doctor*1995/5'8" * 1989/ 5'9" *1992/5'11" *1998/5'8" *1990/6' * 1991/5'10". * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1991/ 5'11"/ 200Cr *1991/5'7"/60Cr *1995/ 5'7"/300K *1995/ 5'10"/260K/70Cr *1992/5'11/495K. *Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/Divorcee *B.Tech / MBA / Business/1981/5'8"/250Cr *IIT/B.Tech/ 1992/ 6'/ 200K/ 20Cr *IIT/ 1988/ 5'7"/42 L/yr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee /MBBS/ PG /1985 /5'8"/ 50Cr *1994/5'9"/50Cr *MBA/ 1986/ 5'5"/ 1000Cr *1994/5'9"/300Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Divorcee /USA / H1/*MS/1992/6'/ 30Cr *1981/5'5"/300K *1986/ 6'/220K/20 Cr *USA/ Doctor/ 1982/ 5'8" *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309

Reddy/Business /B.Tech / MBA / 1993 / 5'7"/50Cr *1993/6'/50Cr *1988/5'8"/ 200 Cr *1995 / 5'10" / 80Cr *1995 /6'/ 100 Cr. * Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/1994/5'11/150 Cr * 1995/6"/130K/400Cr *1997 / 6" / 400Cr * 1993/5'9"/150K/20Cr *1994/5'7"/ 230K/ 60Cr * Cont: K.C. Reddy-Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/B.Tech/Rich Family *1993/5'3"/ 500Cr *1997/5'4"/150Cr *1994/5'3"/200Cr *1994/5'7"/1500Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Divorcee *B.Tech/SWE/1993/5'4"/ 10Cr *1991/5'4"/10Cr *MBBS/MD/1986/ 5'4"/ 50Cr *1994/5'5"/50Cr *B.Tech/ 1985/5'5"/400Cr. * Cont : K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/Divorcee *MBBS/MD/1986/5'4"/Rich *1991/5'4"/10Cr *1986/5'6"/50Cr *BDS/1995/ 5'5"/8Cr*B.Tech/1987/5'5"/20Cr * 1993/ 5'6"/ 50Cr *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/Divorcee / B.Tech / MS / H1 / USA *1992/5'6"/110K/10Cr *1986/5'5"/90K *1987/ 5'8"/3Cr *1989/5'4"/15Cr * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1992/5'5"/200K/ *1994/5'4"/140K/10Cr *1990/5'8"/ 160K / 30Cr *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1998/5'4"/ 30Cr *1996/5'5"/10Cr *1992/5'7"/10Cr *1993/5'2"/1500K/10Cr *1999/5'6"/100Cr *Cont: K.C. Reddy -Hyd Ph: 9849321309

Reddy/B.Tech / Rich / 1995/5'5" / 100Cr *1994/5'6"/100Cr *1995/5'8"/100Cr *1996/5'5"/ 100Cr *1998/ 5'5"/ 100Cr * 1993/5'7"/100Cr * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/MBBS/PG *1994/5'6"/100Cr *1995 /5'5"/100Cr *1993/5'3"/40Cr *1990/ 5'6"/ 100Cr *1996/5'6"/60Cr. *Cont: K.C.Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/ MBBS /1998 / 5'9" / 50Cr * 1995/ 5'7"/10Cr *1998/5'7"/50Cr *1996/ 5'8"/ 40Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor* 1992 / 5'7" / 50Cr *1992/5'4"/ 50Cr *1991/5'1"/*1987/5'4"/10 Cr *1992/5'4"/15Cr *1985/5'4"/ 50Cr*Cont: K.C. Reddy–Hyd. Ph: 9849321309 [D-521]

రెడ్డి Male, 33 సం॥ Fair 5'-10", M.Tech, M.S (USA) 2.5 Cr ప్రోపర్టీ Rs. 3.L / PM గల వరుడుకి వధువు కావలెను. Cont: 94932 42896 [G-787556]

మాల : B.Tech., MS (USA), 5'10 / 29 Y / Very Fair/20K/10Cr./అమెరికాలో జాబ్ చేస్తున్న వరుని కొరకు (అర్జంట్‌గా) సంప్ర.సెల్ :92484 94810, 81065 01199. [M-265]

క్రిస్టియన్ మాల 39 6 ft. ప్రైవేట్ జాబ్ వరుడుకి వధువు కావలెను. కులం, కట్నం పట్టింపు లేదు. విడోయర్స్, డైవర్సీస్ నో బ్రోకర్స్. ఓన్లీ జెన్యూన్ కాల్ 9550913919 [Y-784371]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189228]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటిరెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BS (USA), MBA (ISB), 28, 5'7", Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'11", Engineer, 170 K, 200 Crores, H1 USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 30, 5'11", SWE, 180 K, 14 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 30, 5'11", Engineer, 130 K, 4 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 26, 5'8", SWE, 120 K, 7 Crores, H1 USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5'7", SWE, 17 L P/A, 5 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5'4", SWE, 20 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'3", Team Leader, 80 K, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి CA, 26, 5'10", 1 L PM, 7 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 30, 5'8", Analyst, 90 K, 5 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5'7", Manager, 120 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5'10", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5'3", PG Doctor, 10 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, MBA, 27, 5'3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 24, 5'4", SWE, Manager, 8 L P/A, 1.5 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'5", Analyst, 95 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

Reddy, 25/5'4"/M.Com. *22/5'4"/B.Com. *26/5'4"/B.Tech SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189228]

Reddy, 2nd Marriage-42/5'9"/B.Tech-MS-USA Citizen. *32/5'10"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189228]

★★

నో ప్రోబ్లమ్స్: 43 సం॥ [illegible] 999969. [A-776735]

[illegible] M.Sc, కుల [illegible] 60 లక్షల [illegible] కావలెను. [H-1215882]

డైరెక్ట్: 48/5.6/ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి కుల, మత, వయస్సు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్: 83417 12438 [L-795149]

చౌదరి 2nd మ్యారేజ్ వయస్సు 49. H-5'8" బిజినెస్. ఆస్తివరకు ఏ బాధ్యత లేకుండా, వయస్సు 40 నుండి 46 సం॥లోపు వధువు కావలెను. రెడ్డి, బలిజ, చౌదరి, కాపు ఏ కేస్ట్ అయిన పరవాలేదు. నో బ్రోకర్స్: © 96769 82230 [R-1868]

డైరెక్ట్: కాపు 45Y, 5'.6" పేరెంట్స్ లేరు. Qly: PG, Job చేస్తున్న వరుడికి, వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. కోరితే ఇల్లరికం. © 94905 86125 [R-1199397]

Christian [Mala-but no Caste feelings] parents from Hyderabad seeking a Protestant Telugu Christian Bride for their elder son, 32 years, MBBS, PG Diploma in Family Medicine,now doing MD Community Medicine. Bride must be minimum MBBS [PG desirable], baptised by immersion & sincerely interested in full-time Christian ministry. Send your details on What's App: 9849137344 ONLY if you are baptised by immersion & interested in full-time ministry. No brokers/bureau. [H- 788779]

వరుడు కావలెను



No Caste bar/1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చేసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-781350]

రెడ్డి/ 28 / 5'4"/ B.Tech / 10.5L P/A/ 2nd మ్యారేజ్. కోట్ల ప్రాపర్టీ గల పిల్లలు లేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8985419399 [H-781250]

వైశ్య/విడో/48y /5'4"/ PG/GovtEmp/VRS/60K PM/Own సూపర్ మార్కెట్, House/Business/4L PM/ Lands. కోట్ల ప్రాపర్టీ గల ఏకైక వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. (పిల్లలున్నా OK) Ph : 7386919413 [H-781250]

పద్మశాలి/విడో/48y/5'4"/PG/Govt. Emp/ VRS/ 80K PM/గార్మెంట్ బిజినెస్/3L PM/Own House Rents. కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 9160725801 [H-781250]

వైశ్య/విడో/49y/5'3"/V.Fair /MBA/సొంత బిజినెస్/ఆంధ్రాలో తోటలు/ సొంత ఇల్లు గల వధువుకి సాంప్రదాయకమైన మధ్య తరగతి వరుడు కావలెను. Ph: 6301342958 [H-788927]

రెడ్డి/విడో/58y/Govt.రిటైర్డ్ /2 ఇళ్ళు గల/వెల్ సెటిల్డ్ వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 8886138795 [H-788927]

నాయుడు/55y /విడో/ 5'3"/ మార్బుల్, గ్రానైట్ బిజినెస్/1L/PM/సొంత ఇల్లు/ రెంట్స్/50,000PM/ఎవరూలేని వధువు కొరకు వరుడు కావలెను. Ph: 8885239030 [H-788927]

వైశ్య/విడో/51y/VRS/సొంత ఇల్లు/ సొంత బిజినెస్/80K/PM/3 ఎకరాల ల్యాండ్ గల వధువుకు కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-788927]

కుల పట్టింపు లేదు/55y/Widow/ Guntur /College లెక్చరర్/Own House & Rents/వెల్ సెటిల్డ్ పిల్లలు పుట్టే అవకాశం లేని ఏకైక ఒంటరి వధువుకు FC/BC వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 8519803423 [H-788927]

SC మాల/M.Tech/C.Govt.డిప్యూటీ మేనేజర్ / SBI / 65000/-PM /5'4" ఎత్తు /26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093. [HA-13945]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు / A:30, Qly: డిగ్రీ/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకు 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 8143011223 [HA-13945]

SC మాల/B.Tech/C.Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/55000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13945]

కాపు/ 34Y / 5'5" / 70,000PM / విడో స్థిరాస్తులు గల ఒంటరి విడో, డైవర్సీ, ఒంటరిగా ఉన్న 70Y లోపు మంచి మనస్సు గల వరుడు కావలెను. Ph: 8374672391 [HA-13945]

యాదవ/B.Tech (సివిల్)/C.Govt. Asst మేనేజర్/కెనరా బ్యాంక్/55000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529. [HA-13945]

కమ్మ/కుల పట్టింపులేదు/ 55yrs/ 5'4"/ ఫెయిర్/ Govt. జాబ్ 95K (pm)/ No Children/ ఒంటరి/ ఇల్లరికం కావలెను. స్వంత ఇల్లు గల వధువుకి వరుడు కావలెను. Ph: 9581120134 [H-780729]

SC మాల హిందూ/B.Tech /25y/5'4"/ సాఫ్ట్‌వేర్ కాంగ్నిజెంట్ (hyd) 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-780729]

బ్రాహ్మణ: 26/5'4"B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-13945]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189228]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-189228]

★★

ఇన్స్పైర్డ్ కాపు/ తెలగ B.Sc, Age: 24, 5 Feet, Fair అమ్మాయికి Any Cast Beliver కావలెను. Ph: 98484 89367 [G-710287]

వేదికలు



శ్రీ రిజిస్ట్రేషన్: 1st, 2nd, లేట్ మ్యారేజిస్, విడోస్, విడోయర్స్, డైవర్సీ. అన్ని కులముల వధూవరుల వివాహ సంబంధాలు వెంటనే కుదుర్చబడును. Ph: 8096592212 [H-781250]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13950]

Kamma-Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13950]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13950]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13950]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13950]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780919]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066/6302543297 [HA-10941]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd లేట్/విడోస్ సంబంధాలకై సం॥ S.నాగులు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-788922]

"పెళ్లి" ఫాస్ట్ సెటిల్‌మెంట్ మా ప్రత్యేకత. Software, Doctors, Abroad, Rich, Group 1,2 వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1481]

శ్రీ: అన్ని కులములు/ 1st/2nd/లేటు వధూ/ వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్మెంట్‌కై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర: "మాసేవ" మ్యారేజ్ బ్యూరో: PH/WA: 9291508949. [H-780723]

★★

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్, Govt జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు Kalyanamala.org. © 9440545049. [B-1193455]

కళ్యాణం మ్యారేజ్ బ్యూరో గచ్చిబౌలి, Hyd, AP, రెడ్డీస్, కమ్మ, కాపులకు, సాఫ్ట్‌వేర్, US, UK, AS, CANADA సంబంధములు కుదర్చబడును. © 93922 34044, 98495 17613 [B-1193878]

డాక్టర్స్, ఇంజినీర్స్ గవర్నమెంట్ ఎంప్లాయ్స్ ప్రైవేట్ ఎంప్లాయ్ వధూవరులకు క్రిస్టియన్ సంబంధాలు 1st, 2nd చూడబడును. మరియు మాల హిందూ కూడా చూడబడును. © 77949 11019 [R-1869]

ఐపీఎల్‌లో 'ఆంధ్రప్రదేశ్'

త్వరలోనే కల సాకారమవుతుంది | ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి



గోపీనాథ్‌రెడ్డి

విశాఖ స్పోర్ట్స్: ఇండియన్ ప్రీమియర్ లీగ్.. ఐపీఎల్.. క్రికెట్ లీగ్ ప్రపంచంతో దానికున్న క్రేజ్ ప్రత్యేకం. ఇందులో ఆడే జట్ల యాజమాన్యాలకు చాలా శక్తి సామర్థ్యాలు ఉండాలి. వనరులూ ఉండాలి. విశాఖలో వైఎస్సార్ ఏసీఏ - వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియం, ప్రతిభ కలిగిన యువత, మంచి పారిశ్రామికవేత్తలు, అన్ని వనరులు ఉన్న ఏపీకి ఐపీఎల్‌లో ప్రాతినిధ్యం వహించే జట్టును తయారుచేయాలని సీఎం జగన్ కృత నిశ్చయంతో ఉన్నారు. విశాఖ పీఎం పాలెంలోని వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం ఆవరణలో మహానేత విగ్రహావిష్కరణ సందర్భంగా ఐపీఎల్ ఏపీ జట్టు ఏర్పాటుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)కు దిశానిర్దేశం చేస్తూ రోడ్ మ్యాప్‌కు సూచనలు చేశారు. దీంతో ఐపీఎల్‌లో ఏపీ జట్టు కోసం ఏసీఏ కార్యాచరణకు దిగింది. బీసీసీఐ మరోసారి కొత్త ఫ్రాంచైజీలకు అవకాశం ఇచ్చే సూచనలు కనిపిస్తుండటంతో బిడ్డింగ్ దక్కించుకునేలా ప్రణాళిక రూపొందిస్తోంది. ఏసీఏ అధ్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి పర్యవేక్షణలో కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి స్థానిక పారిశ్రామికవేత్తలతో కలిసి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి 'సాక్షి'తో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

సీఎం ఆదేశాలతో ప్రణాళిక

భారత్‌లో ఐపీఎల్‌కు క్రేజ్ పెరిగిపోయింది. ప్రీమియర్ క్రికెట్ లీగ్‌లు ఆడేందుకు యువత ఉత్సాహం చూపిస్తున్నారు. ఐపీఎల్‌లో ఏపీకి ఓ ఫ్రాంచైజీ జట్టు ఉంటే ఏపీలోని ఆటగాళ్లకు మంచి అవకాశాలు వస్తాయి. మరింత మంది యువ ఆటగాళ్లకు ప్రోత్సాహం అందుతుంది. ఇదే ఆలోచనను సీఎం జగన్ ఏసీఏ ముందుంచారు. దీనిపై రోడ్ మ్యాప్ తయారు చేయాలని ఆదేశించారు. ఆ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.



కార్పొరేట్ల జట్లు

ఐపీఎల్‌లో ఫ్రాంచైజీ పొందటం అంటే కోట్లతో వ్యవహారం. బీసీసీఐ నిబంధనల మేరకు ఇందులో ఏ గుర్తింపు సంఘం గానీ, ప్రభుత్వ ప్రమేయం గానీ ఉండకూడదు. బీసీసీఐ అనుమతితో జరిగే ప్రైవేట్ సంస్థల టోర్నీనే ఐపీఎల్. ఆయా రాష్ట్రాల్లోని పెద్ద సంస్థలు, కార్పొరేట్లు ఫ్రాంచైజీకి పోటీపడతాయి. మరో రెండు ఐపీఎల్ ఫ్రాంచైజీ జట్లను ప్రకటించాలంటూ రాష్ట్రాల క్రికెట్ సంఘాలు బీసీసీఐని కోరుతున్నాయి. బీసీసీఐ మరిన్ని జట్లకు అనుమతిస్తే వాటిలో మన రాష్ట్ర జట్టూ ఉండేలా అన్నీ సిద్ధం చేస్తున్నాం.

ఏపీకి ఎలా సాధ్యమంటే..

ఏపీ ఫ్రాంచైజీ బిడ్డింగ్ దక్కించుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఐపీఎల్ ఫ్రాంచైజీ కావాలంటే మనకి ఉండాల్సిన వసతులు, అందుకు ఎవరిని సమాయత్తం చేయాలనే విషయాలపై సీఎం జగన్‌కు స్పష్టమైన అవగాహన ఉంది. అందుకు తగ్గట్టుగానే ఇటీవల వైఎస్సార్ విగ్రహావిష్కరణలో సూచనలు ఇస్తూనే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహకారాన్ని అందిస్తామని చెప్పారు. బిడ్డింగ్ వేసేలా స్థానిక ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ప్రోత్సహిస్తామన్నారు. వారికి కావాల్సిన మెకానిజం, ఆటగాళ్ల సాధనకు కావాల్సిన గ్రౌండ్స్, హోమ్ గ్రౌండ్, అకాడమీ, శిక్షణావకాశాలు వంటివి ఏసీఏ సమకూర్చనుంది. ఇందుకోసం సీఎం జగన్ సూచనల మేరకు రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నాం. ఇందులో భాగంగానే మెన్, వుమెన్‌లో 20 మంది చొప్పున ఎంపిక జరిగింది. వారిని మూడు కేటగిరీలుగా విభజన చేసి, తదుపరి కార్యాచరణ చేపడుతున్నాం.

వైఎస్సార్ స్టేడియం హోమ్ పిచ్

విశాఖలోని వైఎస్సార్ ఏసీఏ - వీడీసీఏ స్టేడియం ఇప్పటికే అంతర్జాతీయ టెస్ట్, వన్డే, టీ-20లాంటి అన్ని ఫార్మాట్ క్రికెట్ పోటీలకు వేదికైంది. ప్రపంచ క్రీడా పటంలో పేరు లిఖించుకుంది. క్రికెట్ ఆడే అన్ని దేశాల జట్లు ఈ స్టేడియంలో ఆడాయి. రెండు రాష్ట్రాల ఫ్రాంచైజీ జట్లు గతంలో వైఎస్సార్ స్టేడియంను హోమ్ పిచ్‌గా ప్రకటించి ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాయి. ఇప్పుడు ఏపీ జట్టుకు కూడా ఇదే హోమ్ పిచ్ అవుతుంది. అందువల్ల రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ స్థానిక కార్పొరేట్లు బిడ్డింగ్ వేస్తే ఏపీకి ఐపీఎల్ ఫ్రాంచైజీ జట్టు రావడం పెద్ద కష్టం కాదు.

ఆగస్టులో ఏపీఎల్ రెండో సీజన్‌కు అవకాశం

ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) మెన్ ప్రారంభ సీజన్‌కు ఇక్కడ వివిధ ఏజ్ గ్రూపులతో పాటు రంజీలు ఆడిన వారు ఏకంగా 900 మంది ఉన్నారు. వీరితోనే ఆరు జట్లుగా ఏపీఎల్ తొలి సీజన్ జరిగింది. రెండో సీజన్ ఆగస్టులో నిర్వహించేందుకు త్వరలోనే ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన విశాఖలో సమావేశం కానుంది.

అమ్మవారి సేవలో ఇన్ఫోసిస్ అధినేత దంపతులు



ఆలయం వెలుపల నారాయణమూర్తి దంపతులు

తిరుచానూరు(తిరుపతి జిల్లా): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి, ఆయన సతీమణి సుధా నారాయణమూర్తి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి,వేర్వేరుగా శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వీరికి అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మ వారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా, మణిపూర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ మురళీధరన్ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు.

లైన్‌లాస్ తగ్గించడంలో ఏపీసీపీడీసీఎల్ ఫస్ట్

- ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మజనార్ధన్‌రెడ్డి



గుంటూరు ఈస్ట్: విద్యుత్ లైన్‌లాస్‌ను తగ్గించడంలో ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మ జనార్ధన్‌రెడ్డి చెప్పారు. గుంటూరులోని విద్యుత్ భవన్‌లో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ వేసవిలో వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందించామని తెలిపారు. వర్షాకాలంలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని చెప్పారు. పాత కండక్టర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామన్నారు. లైన్‌లలో సమస్యలు ఏర్పడినప్పుడు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు బ్రేక్‌డౌన్ గ్యాంగ్ పేరుతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు డీబీటీ మీటర్లు ఏర్పాటు చేస్తున్నామని, దీనివల్ల వారికి అన్ని విధాలా మేలు కలుగుతుందన్నారు. ఈ మీటర్ల ఖర్చు ప్రభుత్వమే భరిస్తోందని, రైతులపై భారం పడబోదన్నారు. వ్యవసాయానికి తొమ్మిది గంటలు విద్యుత్‌ను పగటిపూట ఇవ్వడం వల్ల ప్రమాదాలు నివారించడంతోపాటు విద్యుత్ వాడకం కూడా తగ్గిందన్నారు.

క్రీడాకారులకు నిరంతర సాధన అవసరం

ఏసీఏ వ్యవస్థాపక దినోత్సవంలో బీసీసీఐ మాజీ ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు



జెండాలను ఆవిష్కరిస్తున్న గంగరాజు

విజయవాడ స్పోర్ట్స్: నిరంతర శ్రమ, కఠోర దీక్షతో సాధన చేస్తేనే క్రీడల్లో రాణించగలరని బీసీసీఐ మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) 70వ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోకరాజు గంగరాజు మాట్లాడుతూ దేశంలో క్రికెట్ క్రీడ అభివృద్ధికి బీసీసీఐ అన్ని ప్రాంతాల్లోనూ సమాన అవకాశాలను కల్పిస్తుందన్నారు. గతంలో ఇన్ని వనరులు ఉండేవి కాదన్నారు. ఆ రోజుల్లోనే రాష్ట్రానికి చెందిన సీకే నాయుడు అంతర్జాతీయ క్రీడా వేదికపై రాణించి ఆంధ్రా ఖ్యాతిని చాటారని గుర్తుచేశారు. ఆంధ్రాకు క్రికెట్ అసోసియేషన్ ఉండాలనే సంకల్పంతోనే సీకే నాయుడు గుంటూరులో ఏసీఏను స్థాపించినట్లు చెప్పారు. ఆ తర్వాతే రాష్ట్రంలో క్రికెట్ క్రీడాకారులకు వసతులు మెరుగుపడ్డాయన్నారు. ఏసీఏ సహాయ కార్యదర్శి ఎ.రాకేష్, మాజీ కార్యదర్శులు సీహెచ్ అరుణ్‌కుమార్, వి.దుర్గాప్రసాద్, కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ చైర్మన్ టి.త్రినాథరాజు, కన్వీనర్ రవిశంకర్, సభ్యులు పెంచలయ్య, మాజీ కార్యదర్శి ఎల్లారావు, కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరులో ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు

- ఒకరు ఏపీ వాసి
- రూ. 12 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

సాక్షి బెంగళూరు: ఆంధ్రప్రదేశ్–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో స్థానికుల నుంచి గంజాయి కొనుగోలు చేసి దక్షిణ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను బెంగళూరు సీసీబీ అరెస్టు చేసింది. వారి వద్ద నుంచి సుమారు రూ. 12 కోట్ల విలువైన రూ.1,500 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. బెంగళూరు నగర పోలీసు కమిషనర్ బి.దయానంద్ శనివారం వివరాలు వెల్లడించారు. బెంగళూరులో గంజాయి విక్రయిస్తున్న సల్మాన్, అతనికి గంజాయి సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన చంద్రభాన్ బిష్ణోయి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లక్ష్మి మోహన్‌దాస్ అనే ముగ్గురు నిందితులను బెంగళూరు సీసీబీ అరెస్టు చేసింది. ప్రధాన నిందితుడు చంద్రభాన్ బిష్ణోయి ఎంబీఏ చదువుకోగా, లక్ష్మి మోహన్‌దాస్ బీఏ ఉత్తీర్ణుడయ్యాడు. ఈ ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి విక్రయంలో నిష్ణాతులుగా ఉన్నారు. ఇటీవల బెంగళూరులోని చామరాజపేట పోలీసు స్టేషన్ పరిధిలో సల్మాన్ అనే గంజాయి విక్రేతను పోలీసులు అరెస్టు చేశారు. సల్మాన్‌ను సీసీబీ పోలీసులు విచారించగా ఈ అంతర్రాష్ట్ర గంజాయి దందా బయటపడింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణానికి వెళ్లి మూడు వారాల పాటు అక్కడే మకాం వేసి చంద్రభాన్, మోహన్‌దాస్ అనే నిందితులిద్దరిని అరెస్టు చేశారు. రాజస్థాన్‌లో రిజిస్టర్ అయిన గూడ్స్ వాహనం ద్వారా వీరు గంజాయిని తరలించేవారు. ఈ వాహనానికి వివిధ నకిలీ నంబర్ ప్లేట్లను వినియోగించేవారు. అంతేకాకుండా సినిమా తరహాలో వాహనం గూడ్స్ కంపార్టుమెంట్ లోపల రహస్యంగా ఒక కంపార్టుమెంట్‌ను తయారు చేసుకుని దాని ద్వారా గంజాయిని తరలించేవారు. పోలీసులకు అనుమానం రాకుండా గంజాయి బాక్సులపై ఫ్లిప్‌కార్ట్ పార్సిల్ కవర్ స్టిక్కర్లను అంటించి తరలించేవారు.

శామీర్‌పేటలో కాల్పుల కలకలం

• తెలంగాణ

వివాహేతర సంబంధం కారణంగా వివాదం



నిందితుడు మనోజ్

శామీర్‌పేట్: వివాహేతర సంబంధం నేపథ్యంలో కాల్పులు జరిపిన ఘటన కలకలం రేపింది. ఓ వ్యక్తి భార్యతో కలసి ఉంటున్న వ్యక్తి.. పిల్లలకోసం వచ్చిన ఆమె భర్తపై ఎయిర్‌గన్‌తో కాల్పులు జరిపాడు. శనివారం హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేటలో ఉన్న సెలబ్రిటీ రిసార్ట్స్‌లో ఈ ఘటన జరిగింది. బాలానగర్ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖలోని హిందూజా థర్మల్ పవర్ సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న సిద్ధార్థ్ దాస్‌కు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసే గ్రంథి స్మితతో కొన్నేళ్ల కింద వివాహం జరిగింది. వారికి కుమారుడు(17),కుమార్తె(13) ఉన్నారు. మనస్పర్థల కారణంగా సిద్ధార్థ్, స్మిత విడిగా ఉంటున్నారు. విడాకుల కేసు కోర్టులో నడుస్తోంది. స్మిత కొన్నేళ్ల కింద పరిచయమైన సీరియల్ నటుడు మనోజ్‌తో కలసి శామీర్‌పేట సెలబ్రిటీ రిసార్ట్స్‌లో సహజీవనం చేస్తున్నారు. ఇద్ద రు పిల్లలు స్మిత దగ్గరే ఉన్నారు. ఇటీవల కోర్టుని ఆశ్రయించిన సిద్ధార్థ్ దాస్.. కోర్టు ఆదేశాలతో తన కుమారుడిని ఈ నెల 12న విశాఖకి తీసుకెళ్లాడు. తల్లి స్మిత, ఆమె ప్రియుడు మనోజ్ కలసి తనను, చెల్లిని తీవ్రంగా హింసించిన విషయాన్ని తండ్రి సిద్ధార్థ్‌కు కుమారుడు చెప్పాడు. దీనితో బాధపడిన సిద్ధార్థ్.. శనివారం సెలబ్రిటీ రిసార్ట్స్‌లోని విల్లా వద్దకు వెళ్లి కుమార్తెను తనతో పంపించాలని కోరాడు. దీనిపై వారి మధ్య వాగ్వాదం జరగ్గా మనోజ్ రెచ్చిపోయి.. ఎయిర్‌గన్‌తో సిద్ధార్థ్‌దాస్‌పై కాల్పులు జరిపాడు. వాటి నుంచి తప్పించుకున్న సిద్ధార్థ్ పోలీసులకు సమాచార మిచ్చాడు. విల్లా వద్దకు చేరుకున్న పోలీసులు ఎయిర్‌గన్ స్వాధీనం చేసుకున్నారు. మనోజ్‌పై ఆయుధాల చట్టం కింద కేసు నమోదు చేశారు. కాల్పుల ఘటనపై మనోజ్, స్మితలను విచారిస్తున్న సమయంలో.. వారు పలు మోసాలకు పాల్పడిన విషయాన్ని పోలీసులు గుర్తించారు.

సెప్టెంబర్ 30న విశాఖలో టిడ్కో ఇళ్ల పంపిణీ

టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): టిడ్కో ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విధంగా కృషి చేయాలని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టు ఏజెన్సీలను ఆదేశించారు. విశాఖ జిల్లాలో జరుగుతున్న టిడ్కో గృహాల నిర్మాణ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ నిర్దేశించిన లక్ష్యం మేరకు వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించాలని సూచించారు. జీవీఎంసీ పరిధిలో సెప్టెంబర్ 30న టిడ్కో ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. దబ్బందలో 1,920, కొమ్మాదిలో336, దువ్వాడలో1056, నడుపూరులో960, ములగాడలో336, బర్మా కాలనీలో48, సిరసపల్లిలో 384 ఇళ్ల చొప్పున మొత్తం 5,048 గృహాల పనులపై ఆరా తీశారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాల్లో 72 వేల గృహాలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు విషయంలో యూసీడీ, మెప్మా శాఖాధికారులు, టిడ్కో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. టిడ్కో ఎస్ఈ నరసింహమూర్తి, ఈఈ సుధాకర్, డీఈఈలు ఉమామహేశ్వరి, సంధ్య, రాజేష్ చంద్ర, ఉమెన్ ఎంపవర్‌మెంట్ స్పెషలిస్ట్ అశ్విని పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ప్రత్యేక కౌంటర్లలో బియ్యం, కందిపప్పు విక్రయాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ రేటుకు ఫైన్ రకం బియ్యం, కందిపప్పు విక్రయాలను ప్రారంభించినట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ పిలుపు మేరకు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు మార్కెట్ ధర కంటే 15-20శాతం తక్కువ రేటుకు నిత్యావసరాలు విక్రయించేందుకు ముందుకొచ్చారని పేర్కొన్నారు. తొలుత 111 కౌంటర్లు మాత్రమే గుర్తించినప్పటికీ వ్యాపారులు ఆసక్తి చూపడంతో 149 కౌంటర్లలో ఫైన్ రకం బియ్యం విక్రయాలు జరిగాయని పేర్కొన్నారు. 85 కౌంటర్లలో కందిపప్పు విక్రయాలు చేపట్టగా ఒక్క తిరుపతి జిల్లాలోనే 45 కౌంటర్లు ఉన్నట్లు తెలిపారు.

ప్రభుత్వ తక్షణ స్పందనతో బాధితులకు ఊరట

- దర్శి వద్ద బస్సు ప్రమాద బాధితులకు చెక్కులు అందించిన మంత్రి సురేశ్



పొదిలి: ఆపదలో ఉన్న వారిపట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించడం ద్వారా వారికి ఊరట కలుగుతుందని మంత్రి ఆదిమూలపు సురేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా దర్శి వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెక్కులను శనివారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డితో కలిసి మంత్రి సురేశ్ అందించారు. ఏడుగురు మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షలు చొప్పున రూ.70 లక్షలు, తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ.2 లక్షలు చొప్పున రూ.4 లక్షలు, గాయపడిన 15 మందికి ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున రూ.7.5 లక్షలు కలిపి 24 మంది బాధిత కుటుంబాలకు రూ.81.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

పాఠశాలలకు చేరిన సెమిస్టర్ పుస్తకాలు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన రెండో సెమిస్టర్ పుస్తకాలను పంపిణీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రాల్లోని వేర్‌హౌస్‌ల నుంచి అమెజాన్ ద్వారా వెయ్యి మారుమూల పాఠశాలలకు రవాణా చేసినట్టు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల డైరెక్టర్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి వెల్లడించారు. ఇవి సోమవారం ఆయా పాఠశాలలకు చేరుతాయన్నారు. మిగిలిన పాఠశాలలకు ఎండీయూ వాహనాల ద్వారా 18 నుంచి 20 వరకు అందిస్తామన్నారు. ఈనెల 22న 45,409 పాఠశాలల్లోని 36 లక్షల మందికి అవసరమైన పుస్తకాల చేరవేతకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

వైద్యవిద్య స్థానికేతర సీట్లు రాష్ట్ర విద్యార్థులకే..

సాక్షి, అమరావతి : రాష్ట్ర విభజన జరిగిన (2014 జూన్ 2) తర్వాత ప్రైవేట్, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మంజూరైన పీజీ సీట్లకు అన్‌రిజర్వుడు (స్థానికేతర) కోటాను రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్య కోటా సబ్ కేటగిరీ–1లోని 85 శాతం సీట్లలోనూ ఏపీ స్థానికులకు అవకాశం కల్పించేలా అడ్మిషన్ నిబంధనలను సవరించారు.ఈ మేరకు రాష్ట్ర వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఏర్పడ్డ కళాశాలల్లో అన్‌రిజర్వుడు కోటాను అక్కడి ప్రభుత్వం రద్దుచేసింది. దీంతో మన దగ్గర అన్‌రిజర్వుడు కోటా రద్దుచేయాలని విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి డిమాండ్లు వచ్చాయి. మరోవైపు.. రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో పీజీ సీట్లు గణనీయంగా పెరిగాయి. ఈ క్రమంలో రాష్ట్ర విభజన అనంతరం మంజూరు అయిన పీజీ సీట్లు కాంపిటెంట్ అథారిటీ కోటాలో 100 శాతం ఏపీ విద్యార్థులకే దక్కనున్నాయి.

తెలంగాణ

విద్యార్థులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్



సాక్షి హైదరాబాద్/సంగారెడ్డి: హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 12వ స్నాతకోత్సవాలు శనివారం ఘనంగా మొదలయ్యాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ం 966 మంది విద్యార్థులు పట్టా లు పొందారు. సోమనాథ్ మాట్లాడుతూ ఐఐటీ విద్యార్థులు తమ విద్యను దేశ, సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఐఐటీ పట్టాలు పొందిన వారందరూ ఇప్పుడు వైజ్ఞా నిక సమాజంలో ఉన్నత స్థాయికి చేరినట్లేనని, విద్యాభ్యాసం సందర్భంగా పొందిన జ్ఞానం, తెలివిని ఈ దేశం శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు ఉపయోగించాలని కోరారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు డిజిటల్ శిక్షణ

ఐఎఫ్‌పీల వినియోగం, బోధనపై 1.34 లక్షల మందికి తర్ఫీదు

- 26 జిల్లాల నుంచి 11,455 పాఠశాలల ఎంపిక
- 144 ఇంజనీరింగ్ కాలేజీల్లో డిజిటల్ పాఠాలు



ఉపాధ్యాయులకు ఐఎఫ్‌పీ వినియోగంపై శిక్షణనిస్తున్న మాస్టర్ ట్రైనర్

సాక్షి, అమరావతి: విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలకు శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 40 లక్షల మంది పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ విద్యా సంవత్సరం (2023–24) నుంచి డిజిటల్ బోధనను ప్రవేశపెట్టింది. ఇప్పటికే నాడు–నేడు: మనబడి కింద పాఠశాల భవనాలు, తరగతి గదులు, డబుల్ డెస్క్ బెంచీలు, విద్యార్థులకు ద్విభాషా పాఠ్యపుస్తకాలతో పాటు బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లను ఉచితంగా అందించింది. నాడు–నేడు పనులు పూర్తయిన 15,713 పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ప్లస్ 2 వరకు బోధించే 6,731 స్కూళ్లలో అత్యాధునిక టెక్నాలజీ గల 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లను ఏర్పాటు చేసింది. ఇలాంటి ప్యానెళ్లు దేశవ్యాప్తంగా సుమారు 25 వేలు మాత్రమే ఉండగా.. మనరాష్ట్రంలో 30 వేలకు పైగా అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంపై 1,34,281 మంది ఉపాధ్యాయులకు శిక్షణనిస్తున్నారు. ఈ నెల 4 నుంచి ప్రారంభమైన డిజిటల్ శిక్షణ ఇప్పటికే లక్ష మందికిపైగా పూర్తయింది. మిగిలిన వారికి ఒకటి రెండు రోజుల్లో పూర్తవుతుంది.

11,455 పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు శిక్షణ

రెండో దశ నాడు–నేడు పనులు 22 వేల పాఠశాలల్లో జరుగుతున్నాయి. వీటిలో దాదాపు పనులు పూర్తయినవి మొత్తం 11,455 పాఠశాలలు ఉన్నాయి. వీటి నుంచి 1,34,281 మంది ఉపాధ్యాయులను శిక్షణకు ఎంపిక చేశారు. వీరికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల వినియోగంపై ఇంజనీరింగ్ కాలేజీల్లో నిపుణులతో తర్ఫీదునిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 144 ఇంజనీరింగ్ కాలేజీల్లో 40 మంది చొప్పున ఒక బ్యాచ్‌గా చేసి శిక్షణ క్యాంపులు నిర్వహిస్తున్నారు. గతంలో శిక్షణ పొందిన దాదాపు 600 మంది మాస్టర్ ట్రైనర్లతో రెండు లేదా మూడు మండలాలకు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు రెండు రోజుల చొప్పున శిక్షణ అందిస్తున్నారు. కాగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గణితం, భౌతిక, జీవ, రసాయన శాస్త్రాలతో పాటు ఇంగ్లిష్ బోధించే 35 వేల మంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు అక్టోబర్ నుంచి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) ప్రొఫెసర్లతో శిక్షణ ఇవ్వనున్నారు.

నిధులు చెల్లించిన ప్రభుత్వం

ఉపాధ్యాయుల శిక్షణకు, ప్యానెళ్లు బిగించేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం గత నెలలోనే విడుదల చేసింది. 1,34,281 మంది టీచర్లకు రూ.5,79,12,000.. ఐఎఫ్‌పీ స్క్రీన్లు తరలింపు, శిక్షణ కేంద్రాల్లో బిగించేందుకు రూ.7.20 లక్షల నిధులను ప్రభుత్వం గత నెలలోనే చెల్లించింది. దీంతో పాటు ఐఎఫ్‌పీ స్క్రీన్లు మంజూరైన పాఠశాలల్లో వాటిని బిగించేందుకు, వైరింగ్, రంగులు వేసేందుకు కూడా నిధులను ఇచ్చింది.

పద్యాలను బాగా నేర్పించొచ్చు



గతంలో విద్యార్థులకు తెలుగు పద్యాలను నేర్పించేందుకు ఫోన్‌ను ఉపయోగించేవాళ్లం. అయితే ఇలా ఎక్కువమంది పిల్లలకు చేరేది కాదు. ఇప్పుడు ఐఎఫ్‌పీల ద్వారా తెరపై అందరికీ వినిపించేలా చెప్పొచ్చు. చెప్పిన ప్రతి అంశాన్ని మరోసారి పునశ్చరణ చేసేందుకు వీలుంది. ఇంత మంచి శిక్షణ ప్రతి టీచర్‌కు అవసరం.

– పి.రాణి, తెలుగు టీచర్, కొండపల్లి బాలికల హైస్కూల్, ఎన్టీఆర్ జిల్లా

శిక్షణ గొప్ప అవకాశం



ఏ రంగంలోనైనా కాలానుగుణంగా మారకుంటే వెనుకబడిపోతాం, బోధనలో కూడా అంతే. ఉపాధ్యాయుడిగా నాకు 27 ఏళ్ల అనుభవం ఉంది. ఇన్నేళ్ల బోధన ఒక ఎత్తయితే.. డిజిటల్ బోధన మరో ఎత్తు. బ్లాక్ బోర్డుపై చెప్పే దానికన్నా ఐఎఫ్‌పీలపై 3డీలో విద్యార్థికి మరింత సమర్థవంతంగా చదువు చెప్పొచ్చు. బోధనా సామర్థ్యాలు పెంచుకోవడానికి ఇదో గొప్ప అవకాశం.

– కె.హరిశరణ్, జెడ్పీ స్కూల్ హెచ్‌ఎం, సూరంపల్లి, కృష్ణా జిల్లా

ప్రభుత్వ బడిలో ఇదో విప్లవం



వేగంగా మారుతున్న ప్రపంచంలో కార్పొరేట్ స్కూళ్లు కూడా అందుకోలేని డిజిటల్ బోధనను ప్రభుత్వ స్కూళ్లలో అందుబాటులోకి తేవడం ఓ ఎత్తయితే.. ఉపాధ్యాయులకు వేగంగా శిక్షణనివ్వడం మరో ఎత్తు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు కొత్త టెక్నాలజీని నేర్చుకునేందుకు నూరుశాతం ఆసక్తి చూపించారు. పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు ఇదో గొప్ప అవకాశం. ప్యానెళ్లను ఎలా వినియోగించాలి?, నోట్స్ సేవింగ్, 3డీ పాఠాలు ఎలా చెప్పాలి? వంటి సాంకేతిక అంశాలపై శిక్షణనిచ్చాం.

– డాక్టర్ కె.శ్రీనివాసరావు (మాస్టర్ ట్రైనర్), బి.శ్రీనివాస్ (పెదపారుపూడి ఎంఈవో)

బోధనా సమయం ఆదా



బయాలజీ టీచర్‌గా బ్లాక్ బోర్డుపై విద్యార్థికి పాఠాలు అర్థమయ్యేలా చెప్పడం ఒక సవాల్. ఇప్పుడు ఐఎఫ్‌పీలపై తక్కువ సమయంలోనే ఎక్కువ ఉదాహరణలతో అర్థమయ్యేలా బోధించవచ్చు. స్క్రీన్‌పై 3డీ చిత్రాలతో ప్రతి అంశాన్ని విశదీకరించి చెప్పొచ్చు. దీనివల్ల సమయం ఆదా అవుతుంది. అంతేకాకుండా స్క్రీన్‌పైనే నోట్స్ రాసి సేవ్ చేయడంతో పాటు ఎక్కువ అంశాలను నేర్పించవచ్చు.

– వి.అరుణశ్రీ, బయాలజీ టీచర్, పెనమలూరు జెడ్పీ స్కూల్, కృష్ణా జిల్లా

చంద్రబాబు వల్లే 'పోలవరం' జాప్యం

- ఈనాడు రామోజీరావు సహా ఎల్లో మీడియాకు జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సవాల్

సాక్షి, అమరావతి : టీడీపీ సర్కార్ హయాంలో నాటి సీఎం చంద్రబాబు చేసిన చారిత్రక తప్పిదాలే పోలవరం ప్రాజెక్టుకు శాపంగా మారాయని.. వాటివల్లే పనుల్లో జాప్యం చోటుచేసుకుంటోందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పునరుద్ఘాటించారు. చంద్రబాబు చేసిన తప్పిదాలను ఆధారాలతో సహా నిరూపిస్తానని.. వాటిని ప్రచురించే ధైర్యం మీకుందా? అంటూ 'ఈనాడు' రామోజీరావు సహా ఎల్లో మీడియాకు ఆయన సవాల్ విసిరారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం అంబటి మీడియాతో మాట్లాడుతూ.. వరదను మళ్లించేలా ప్రాజెక్టు ప్రోటోకాల్ ప్రకారం స్పిల్ వే, స్పిల్ ఛానల్, అప్రోచ్ ఛానల్, పైలట్ ఛానల్‌ను పూర్తిచేసి, అలాగే.. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తిచేసి.. వరదను మళ్లించాకే కాఫర్ డ్యామ్‌ల మధ్య ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పునాది డయాఫ్రమ్ వాల్ వేయాలని గుర్తుచేశారు. కానీ.. వరదను మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్‌ను పూర్తిచేయకుండానే డయాఫ్రమ్ వాల్‌ను చంద్రబాబు నిర్మించారని.. ఆ తర్వాత కాఫర్ డ్యామ్‌ల పనులు ప్రారంభించి.. మధ్యలోనే వదిలేశారని గుర్తుచేశారు. ఫలితంగా.. కాఫర్ డ్యామ్‌ల ఖాళీ ప్రదేశాల గూండా అధిక ఉధృతితో వరద ప్రవహించడంవల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని ఎన్‌హెచ్‌పీసీ (నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్) తేల్చిందని.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌కు మరమ్మతులు చేయాలా? కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించాలా? అనే అంశంపై కేంద్ర జల్‌శక్తి శాఖ, పీపీఏ, డీడీఆర్పీ, సీడబ్ల్యూసీ అధికారులు చర్చిస్తున్నారన్నారు. చంద్రబాబు ఆ చారిత్రక తప్పిదానికి పాల్పడకపోయి ఉంటే.. ఈపాటికి సీఎం వైఎస్ జగన్ ఎప్పుడో ప్రాజెక్టును పూర్తిచేసేవారన్న వాస్తవాన్ని టీడీపీ నేతలు గ్రహించాలని అంబటి రాంబాబు చురకలంటించారు. అంబటి ఇంకా ఏమన్నారంటే..

జాతికి అంకితం చేసేది సీఎం జగనే..

రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టు పనులకు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.4,730.71 కోట్లను ఖర్చుచేశారు. దీనిని జాతికి అంకితం చేసేది ఆయన తనయుడు సీఎం వైఎస్ జగనే. కరోనా వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ స్పిల్ వేను పూర్తిచేసి.. 48 గేట్లు బిగించాం. స్పిల్ ఛానల్, అప్రోచ్ ఛానల్, పైలట్ ఛానల్, ఎగువ కాఫర్ డ్యామ్‌ను పూర్తిచేసి.. 2021, జూన్ 11న 6.1 కిమీల పొడవున గోదావరి ప్రవాహాన్ని మళ్లించి చరిత్ర సృష్టించాం. దిగువ కాఫర్ డ్యామ్‌నూ పూర్తిచేశాం. ప్రొటోకాల్ పాటించకుండా చంద్రబాబు చేసిన చారిత్రక తప్పిదంవల్లే రూ.400 కోట్ల వ్యయంతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ఇప్పుడది నిర్మించాలంటే ఎన్ని వందల కోట్లు అవుతాయో? ఇవన్నీ రాసే ధైర్యం రామోజీకి ఉందా?

పయ్యావులవి పిచ్చి ఆరోపణలు

రాయలసీమ ఎత్తిపోతలలో పనులు చేయకుండానే కాంట్రాక్టర్‌కు రూ.900 కోట్లు దోచిపెట్టారని.. ఆర్ఈసీ నుంచి తీసుకున్న రుణం కన్సాలిడేట్ ఫండ్‌లో జమచేయకుండా నేరుగా కాంట్రాక్టర్‌కే చెల్లించారని.. ఇదో పెద్ద కుంభకోణమని పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ చేసిన పిచ్చి ఆరోపణలకు, ఈనాడు రాతలకు సమాధానం చెప్పాల్సిన అవసరంలేదని ముందు అనుకున్నా. కానీ, పయ్యావుల మళ్లీ స్పందిస్తూ.. నేను స్పందించలేదు కాబట్టి, నేరం అంగీకరించినట్లే అని ఆరోపిస్తే.. దానిని ఈనాడులో అచ్చేశారు. నిజానికి.. ఆర్ఈసీ నుంచి రాయలసీమ ఎత్తిపోతలకు రూ.900 కోట్ల రుణం తీసుకున్నది వాస్తవం. కాంట్రాక్టర్‌కు ఆర్ఈసీ నేరుగా చెల్లించిన మొత్తం రూ.900 కోట్లు కాదు.. రూ.739.5 కోట్లు మాత్రమే. జరిగిన పనులన్నింటినీ పూర్తిస్థాయిలో తనిఖీచేశాకే సీఎంఎఫ్ఎస్‌లో బిల్లులు లోడ్ చేశారు. అనేక రాష్ట్రాల్లో ఆర్ఈసీ ఇలాగే బిల్లులు చెల్లిస్తోంది.

రెండు విడతలు కాదు.. రెండు ప్యాకేజీల యాత్ర..

ఇక.. సీఎం వైఎస్ జగన్‌ను తాను ఏమైనా అంటే వైఎస్సార్‌సీపీ నేతలకు కోపం వస్తుందని పవన్ అన్నారు. అలాగే, ఆయన పెళ్లిళ్ల గురించి మేం మాట్లాడినా పవన్‌కు కోపం వస్తుంది అట.. అందుకే ఇక నుంచి పవన్ పెళ్లిళ్ల గురించి మేం ఎత్తం. అందుకు బదులుగా, ఒక్కోసారి ఒక్కో పెళ్లి చేసుకున్న 'ఏకపత్నీవ్రతుడు' పవన్‌కళ్యాణ్ అని మాత్రమే అంటాం. ఇక.. శుక్రవారం తణుకు సభలో పవన్ కొద్దిసేపు శాంతంగా మాట్లాడి.. క్షణాల్లోనే ఆవేశంతో ఊగిపోయాడు. మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ (ఎంపీడీ) అనేది ఎలా ఉంటుందో నిన్న పవన్

- చంద్రబాబు చేసిన తప్పిదంవల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని ఐఐటీ (హైదరాబాద్), సీడబ్ల్యూసీ (కేంద్రం జలసంఘం), పీపీఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ), డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్‌పీ) తేల్చిన సంగతి మర్చిపోయారా లేక తెలిసీ తెలీనట్లు నటిస్తున్నారా రామోజీ?
- అసలు.. విభజన చట్టం ప్రకారం కేంద్రమే కట్టాల్సిన పోలవరం నిర్మాణ బాధ్యతలను కమీషన్ల కక్కుర్తితో ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టి మరీ దక్కించుకున్న చంద్రబాబు.. కాంట్రాక్టు పనుల్లో రూ.3వేల కోట్ల విలువైన పనులను మీ కుమారుడు వియ్యంకుడికి నామినేషన్‌పై కట్టబెట్టిన మాట వాస్తవం కాదా!?

చూపాడు.. పవన్ సమస్య మానసిక వైద్యులకు ఒక కేస్ స్టడీగా ఉపయోగపడుతుంది.

373 సార్లు ఏకవచనంతో..

సీఎం జగన్‌ను ఇకపై ఏకవచనంతోనే పిలుస్తానని పవన్ శపథం చేసినప్పటి నుంచి.. ముఖ్యమంత్రిని 373 సార్లు అలా సంబోధించాడు. పవన్.. అలా వెయ్యిసార్లు జగన్ నామస్మరణ చేస్తే నీ పాపాలన్నీ పరిహారమవుతాయి. అలాగే హిందూ ధర్మం ప్రకారం ఎన్ని పెళ్లిళ్లు చేసుకోవచ్చు? వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు, పవన్, ఎల్లో మీడియాకు ఎందుకంత కడుపుమంట? వలంటీర్లపై పవన్, చంద్రబాబు విషం చిమ్మడం హేయం.

రూ.119.57 కోట్లతో కొత్త పాలిటెక్నిక్ కళాశాలల అభివృద్ధి

- నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మూడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను రూ.119.57 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో రూ.95.55 కోట్లతో శాశ్వత భవనాలు, హాస్టళ్లు, పూర్తి స్థాయిలో ల్యాబ్ సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఏటా వీటి నిర్వహణ, ఉద్యోగుల జీతభత్యాల కోసం రూ.24.02 కోట్లు ఖర్చవుతుందన్నారు. బేతంచర్ల, గుంతకల్లు, మైదుకూరులో పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన కోసం 128 టీచింగ్, 68 నాన్ టీచింగ్ పోస్టుల మంజూరుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంలో భాగంగా జిల్లాకు ఒకటి చొప్పున 26 స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 పాలిటెక్నిక్(స్కిల్ హబ్)లను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకే ప్రాంతంలోని పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను ఐక్యం (ఇంటిగ్రేట్) చేయనున్నట్టు వివరించారు. పూర్తిస్థాయి బోధన సిబ్బంది నియామకంతోపాటు, సాంకేతిక విద్యావిధానంలో మార్పులకు అనుగుణంగా కోర్సులను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

- రాష్ట్రంలో ఉపాధి సృష్టి, మార్కెట్ ఆధారిత కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా మానవ వనరుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తున్నామని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ చదలవాడ నాగరాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి యువతకు నైపుణ్య కోర్సులు అందిస్తామన్నారు. తాజా గా నంద్యాల జిల్లా బేతంచర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో, గుంతకల్లు, మైదుకూరు కళాశాలల్లో వందల సీట్లు అందుబాటులోకి తెచ్చామన్నారు.

రోజూ గాలి కబుర్లేనా రామోజీ!?

ఒక్కో తప్పుడు కథనంతో ఒక్కరినైనా నమ్మిద్దామని కంకణం కట్టుకున్న ఈనాడు రామోజీరావు రోజుకోరీతిన గాలి వార్తలు అచ్చేస్తున్నారు. రాష్ట్రంలో సరిగ్గా ఎన్ని విమానాశ్రయాలు ఉన్నాయనే విషయాన్ని నిర్ధారించుకోకుండానే తాజాగా విషం కక్కుతూ ఓ కథనాన్ని వండివార్చారు. అవునులే.. బయటకు వస్తే దొరికిపోతాననుకునే మీకు ఎన్ని విమానాశ్రయాలు ఉన్నాయనేది కరెక్ట్‌గా ఎలా తెలుస్తుంది? మీ ఆత్మీయుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కుర్చీలో లేరన్న నిజం జీర్ణించుకోలేక గాలి రాతలతో చెలరేగిపోవడమే దిన చర్యగా మారిందన్నది నిజం కాదా రామోజీ?

రాష్ట్రంలో ఎన్ని విమానాశ్రయాలున్నాయో మీకు తెలుసా?

- ఆరు నిర్వహణలో ఉంటే ఐదే అని ఎలా రాస్తావు?
- ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి రాకపోకలు లేవా?
- పుట్టపర్తి విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభించేలా చర్యలు
- విజయవాడ, రాజమండ్రి, తిరుపతిలో విస్తరణ పనులు
- గతంలో ఎదురు డబ్బులిచ్చి సింగపూర్‌కు విమాన సర్వీసులు
- ఇప్పుడు ఎయిర్ ఇండియా తనకు తానుగా కువైట్, షార్జాకు సర్వీసులు

ఫ్యాక్ట్ చెక్

సాక్షి, అమరావతి : రామోజీరావు ఎంత దిగజారి పోయారనేది చెప్పడానికి శుక్రవారం ఈనాడులో 'జిల్లాకో విమానాశ్రయం ఏమైంది సారు!?' శీర్షికన అచ్చేసిన కథనమే నిదర్శనం. రాష్ట్రంలో ఐదుచోట్ల మాత్రమే విమానాశ్ర యాలు ఉన్నాయని, వాటిని కూడా నడపలేని స్థితిలో ప్రభుత్వం ఉందంటూ అబద్ధాలు చెప్పారు. వాస్తవంగా రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, గన్నవరం, తిరుపతి, కడప, కర్నూలు.. మొత్తం ఆరు విమానాశ్రయాల్లో సర్వీసులు నడుపుతుంటే ఐదు చోట్ల నుంచి మాత్రమే విమానాలు తిరుగుతు న్నాయని రాయడం వెనుక ఉన్న మీ దుర్బుద్ధి తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో విమాన ప్రయాణికుల వృద్ధిలో రాష్ట్రం దేశంలోనే గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. 2021–22లో ఏపీలోని ఎయిర్‌పోర్టుల నుంచి 31,78,946 మంది విమానాల్లో ప్రయాణిస్తే 2022–23లో ఆ సంఖ్య 55 శాతం పెరిగి 49,27,856కు చేరింది. విమానాల సర్వీసు సంఖ్యలో కూడా 45.20 శాతం వృద్ధి నమోదైంది. 2021–22లో రాష్ట్రం నుంచి 41,179 విమాన సర్వీసులు నడపగా.. 2022–23లో ఆ సంఖ్య 59,793కి చేరింది. 2022–23లో ఏపీ మొత్తం మీద 49,27,856 మంది రాకపోకలు సాగిస్తే.. అందులో ఒక్క విశాఖ ఎయిర్‌పోర్టు నుంచే 25,00,654 మంది ప్రయాణించారు. ఆ తర్వాత విజయవాడ నుంచి 9.66 లక్షల మంది, తిరుపతి నుంచి 9.19 లక్షలు, రాజమండ్రి నుంచి 4.32 లక్షలు, కడప నుంచి 70,126, కొత్తగా ప్రారంభించిన కర్నూలు ఎయిర్‌పోర్టు నుంచి 38,622 మంది ప్రయాణించారు. విమాన సర్వీసుల వృద్ధి పరంగా విజయవాడ ముందుంది. విజయవాడ నుంచి 2021–22లో 9,258 విమాన సర్వీసులు నడపగా.. 2022–23లో 57 శాతం వృద్ధితో 14,593 సర్వీసులు తిరిగాయి. విశాఖ నుంచి 2021–22లో 14,878 విమాన సర్వీసులు నడపగా.. 2022–23లో 40 శాతం వృద్ధితో 20,961 సర్వీసులు తిరిగాయి. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) విడుదల చేసిన గణాంకాలే.

గతంలో ఎదురు డబ్బులిచ్చి..

గత చంద్రబాబు ప్రభుత్వం విజయవాడ నుంచి సింగపూర్‌కు ఎదురు డబ్బులిచ్చి మరీ విమాన సర్వీసులు నడిపించింది. కోస్తా ప్రాంతాల నుంచి అత్యధిక మంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్తుండటంతో ప్రస్తుత ప్రభుత్వం ఎయిర్ ఇండియాతో మాట్లాడి ఎటువంటి ఎదురు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా అంతర్జాతీయ సర్వీసులను ప్రవేశపెట్టింది. ఎయిర్ ఇండియా ప్రారంభంలో కువైట్‌కు సర్వీసులు ప్రారంభించగా, డిమాండ్ బాగుండటంతో షార్జాకు సర్వీసులు ప్రారంభించింది. రాయలసీమ ప్రజల కోసం తిరుమల నుంచి కువైట్‌కు సర్వీసు ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. విజయవాడ నుంచి కొత్తగా షిర్డీకి సర్వీసులు ప్రారంభమైతే సర్వీసులు తగ్గిపోయాయి అని ఎలా రాస్తావు?

కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా కొత్త ఎయిర్‌పోర్టులను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. గత ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండా ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించిన కర్నూలు విమానాశ్రయాన్ని సుమారు రూ.155 కోట్ల వ్యయంతో అందుబాటులోకి తీసుకొచ్చింది. భోగాపురం విమానాశ్రయానికి అన్ని అనుమతులు తీసుకొచ్చిన తర్వాత ఇటీవల పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. 2025 నాటికి ఈ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులు, దానికి అనుబంధంగా ఉండే పరిశ్రమలకు అనుకూలంగా ఉండటానికి రామాయపట్నం తెట్టు వద్ద మరో విమానాశ్రయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. దీనికి సంబంధించి భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలో ఇక్కడ పనులు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో పుట్టపర్తి శ్రీ సత్యసాయి ట్రస్ట్‌కు సంబంధించిన ప్రైవేటు విమానాశ్రయాన్ని పౌర సేవలకు వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ట్రస్ట్ సభ్యులతో మాట్లాడుతోంది. త్వరలో ఇక్కడి నుంచి కూడా సర్వీసులు ప్రారంభం కానున్నాయి. విజయవాడ విమానాశ్రయంలో 36,705 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నూతన టెర్మినల్, రన్‌వేను 8,000 అడుగుల నుంచి 11,000 అడుగులకు విస్తరించడమే కాకుండా, కొత్తగా ఆరు విమాన పార్కింగ్ బే లను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఉన్న ఆరు ఎయిర్‌పోర్టులకు అదనంగా మరో మూడు ఎయిర్‌పోర్టుల రాకతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విమాన సేవలు అందుబాటులోకి రానున్నాయి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.